అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మంగళవారం 20-6-2023

సంపుటి : 9 సంచిక : 119 | Published from Khammam, Rangareddy, Hyderabad, Karimnagar | www.navatelangana.com 10 పేజీలు వెల : 6.50

మణిపూర్ హింసపై ప్రధాని మౌనం వీడాలి

- తక్షణమే శాంతి పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలి : సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ఏచూరి
- సీపీఐ(ఎం) నేతలతో మణిపూర్ ప్రతిపక్షాల బృందం భేటీ



వివరాలు 9లో..

నో డౌట్...

మళ్లీ మన ప్రభుత్వమే.. సాగునీరు ఇచ్చే బాధ్యత నాదే..

- కొన్ని దుష్టశక్తులతో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల జాప్యం
- పిల్లలను పెంచినట్టు చెట్లను పెంచాలి
- మహేశ్వరానికి మెడికల్ కాలేజీ మంజూరు
- కందుకూరు వరకు మెట్రోరైలు : హరిత దినోత్సవం బహిరంగ సభలో సీఎం కేసీఆర్
- రంగారెడ్డి జిల్లా తుమ్మలూరు ఫారెస్టులో మొక్కలు నాటిన సీఎం



నవతెలంగాణ - రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

రైతులు అధైర్యపడొద్దు.. మళ్లీ మన ప్రభుత్వమే వస్తుంది.. అందేలో డౌటే లేదు.. ఈ ప్రాంతానికి సాగు నీరు తెచ్చే బాధ్యత నాదే.. కాళేశ్వరం ప్రాజెక్టుతో పూర్తి కావాల్సిన పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుపై కొన్ని దష్టశక్తులు సుప్రీం కోర్టుకు వెళ్లి అడ్డుపడ్డాయి. ఎంత మంది అడ్డువచ్చినా ఈ భూముల్లోకి నీళ్ల తెచ్చుడు ...2లో



కేంద్రం ఒక్కరికీ ఇల్లివ్వలే...

- రాష్ట్రంలో గుడిసెలు వేసుకున్న వారికి ఇంటి స్థలం ఇవ్వాలి
- పోలీసులతో దాడి చేయడాన్ని మానండి : కొత్తగూడెం సభలో వీరయ్య, సుదర్శన్, లక్ష్మి

వివరాలు 9లో..

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదునుపెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు వంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణమండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.

నో డౌట్ ... (మొదటిపేజీ తరువాయి)

ఖాయం.. తప్పకుండా ప్రాజెక్టులు పూర్తి చేసి సాగు నీరు అందించి తీరుతా..' అని సీఎం కేసీఆర్ అన్నారు. ఒకనాడు ఎండిన చెట్లు.. బీడుబారిన భూములతో దర్శనమిచ్చిన తెలంగాణను హరిత రాష్ట్రంగా మార్చుకోవడంలో విజయం సాధించామని చెప్పారు. తుమ్మలూరు ఫారెస్టులో పచ్చదనాన్ని చూసిన తరువాత హరితహార కార్యక్రమం చేపట్టినందుకు సంతృప్తి కలిగిందని సీఎం సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల పరిధిలోని తుమ్మలూరులో సోమవారం హరితోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మలూరు ఫారెస్టులో మంత్రులు, సీఎస్, అధికారులతో కలిసి సీఎం కేసీఆర్ మొక్కలు నాటారు. అనంతరం బహిరంగ సభలో సీఎం కేసీఆర్ మాట్లాడారు.. ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్న తరుణంలో తెలంగాణలో ఎక్కడా చూసినా ఎండిన చెట్లు.. భూగర్భ జలాలు అడుగంటి ఏడారిగా దర్శనం ఇచ్చిందన్నారు. వందల ఫీట్ల లోతులోకి బోర్లు వేసినా చుక్కనీరు వచ్చేది కాదని, అప్పుడు స్వయంగా తాను 'వానలు వాపసు రావాలి.. కోతులు అడవులకు పోవాలి' అని పాట కూడా రాశానని సీఎం గుర్తు చేశారు.

పట్టుపట్టి.. జట్టుకట్టు దేశానికి రోల్ మోడల్ చేయడంలో అందరి కృషి ఫలించిందన్నారు. భవిష్యత్‌లో విరివిగా అడవులు పెంచేందుకు, పండ్ల చెట్లను ఉచితంగా పంచేందుకు బడ్జెట్‌లో రూ. వంద కోట్లు కేటాయిస్తామని తెలిపారు. ఇంట్లో పిల్లలను పెంచిన మాదిరిగా చెట్లను కూడా పెంచాలని సూచించారు. గ్రామాల్లో హరితహారం మొక్కల బాధ్యత సర్పంచ్‌లకు అప్పగించినప్పుడు కొంత వ్యతిరేకత చూపినప్పటికీ.. చెట్లను కాపాడటంలో విజయం సాధించారని, వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. చైనాలో కొంత భూభాగం ఏడారిగా మారుతున్న సమయంలో 500 కోట్ల మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచారన్నారు. తెలంగాణలో కూడా ఇప్పటి వరకు రూ.276 కోట్ల మొక్కలు నాటి 7.7 శాతం అడవులు పెంచామన్నారు. రాష్ట్రం ఏర్పాటు తరువాత దేశంలో ధాన్యం ఉత్పత్తిలో 15, 16 స్థానంలో ఉన్న తెలంగాణ ప్రస్తుతం మొదటి స్థానంలో నిలువడం గర్వించదగ్గ విషయమన్నారు. విద్యుత్ సరఫరా, సంక్షేమం, విద్య, వైద్యం ఏ రంగంలో చూసినా మొదటి స్థానంలో ఉందన్నారు.

సాగునీరు ఇచ్చి తీరుతా..

కాళేశ్వరం ప్రాజెక్టుతో పూర్తి కావాల్సిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును కాంగ్రెస్ అడ్డుకుందన్నారు. సుప్రీం కోర్టుకు వెళ్లి ప్రాజెక్టు పనులు నిలిపివేశారన్నారు. కృష్ణా నీళ్లలో వివాదాలు ఉన్నప్పటికీ.. గోదావరిలో ఏ లొల్లీ లేదన్నారు. గోదావరి నీళ్లు హిమాయత్‌సాగర్, గండిపేటకు వస్తున్నాయని, అక్కడి నుంచి లిఫ్టుతోనైనా ఈ ప్రాంతానికి అందిస్తానని సీఎం హామీ ఇచ్చారు.

కందుకూరు వరకు మెట్రోరైలు

పారిశ్రామికవాడగా అభివృద్ధి చెందుతున్న మహేశ్వరం, కందుకూరు ప్రాంతాలకు మెట్రో రైలు సేవలను విస్తరించేందుకు ప్రయత్నం చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. ఆయా రాష్ట్రాల్లో ప్రతి ఎయిర్‌పోర్టుకూ మెట్రో రైలు కనెక్టివిటీ ఉటుంది కానీ గత ప్రభుత్వాలు అనాలోచిత నిర్ణయాలతో మన ఎయిర్‌పోర్టుకు మెట్రో లైన్ వేయలేదని అన్నారు. ఇటీవల ప్రభుత్వం దుర్గం చెరువు నుంచి శంషాబాద్‌కు మెట్రో రైలును విస్తరించిందని తెలిపారు. శంషాబాద్ నుంచి మెట్రో రైలును మహేశ్వరానికి తీసుకురావడం పెద్ద కష్టమేమీ కాదన్నారు. మంత్రి సబితాఇంద్రారెడ్డి అభ్యర్థన మేరకు మహేశ్వరం నియోజకవర్గానికి మెడికల్ కాలేజీ కూడా మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. నియోజకవర్గంలో గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల అభివృద్ధికి రూ.160 కోట్లు ప్రకటించారు. మహేశ్వరం మండల తుమ్మలూరు గ్రామ పంచాయతీకి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.కోటి మంజూరు చేశారు. దీనికి దశాబ్ది కమ్యూనిటీ హాల్‌గా నామకరణం చేయాలని సీఎం సూచించారు.

అటవీశాఖ అధికారి శ్రీనివాస్‌రావు భార్యకు డిప్యూటీ తహసీల్దార్‌గా పోస్టింగ్

విధి నిర్వహణలో ప్రాణం కోల్పోయిన అటవీశాఖ అధికారి శ్రీనివాస్‌రావు భార్య భాగ్యలక్ష్మికి ఉద్యోగ నియమాక పత్రాన్ని సీఎం కేసీఆర్ ఈ సందర్భంగా అందజేశారు. డిప్యూటీ తహసీల్దార్‌గా ఉద్యోగం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతోపాటు 500 గజాలు ఇంటి స్థలం కేటాయిస్తున్నట్టు ప్రకటించారు. ఈ సమావేశంలో మంత్రులు అల్లోల ఇంద్రాకరణ్‌రెడ్డి, సబితాఇంద్రారెడ్డి, అటవీ కార్పొరేషన్ చైర్మెన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు సంతోష్ కుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఎమ్మెల్యేలు జైపాల్‌యాదవ్, అంజయ్యయాదవ్, మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, కాలే యాదయ్య, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎగ్గే మల్లేష్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరిష్, అటవీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

హరితహారంలో 70 శాతం దోపిడీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హరితహారం కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రభుత్వం 70 శాతం దోపిడీకి పాల్పడుతున్నదని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు. సోమవారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. సచివాలయం, అమరవీరుల స్మారక చిహ్నం నిర్మాణంతో పాటు అన్నింటిలోనూ అధికార పార్టీ నేతలు దోపిడి చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రతి మొక్కకు లెక్క తీస్తామని హెచ్చరించారు. నిపుణుల కమిటీ వేసి విచారణ జరిపిస్తామని తెలిపారు.

అదంతా వాపే

• 2014, 2019 ఎన్నికల ఫలితాలపై ప్రతిపక్షాలు • మోడీ మ్యాజిక్ ఇప్పుడు పనిచేయదని వ్యాఖ్య

న్యూఢిల్లీ : 2014, 2019 లోక్‌సభ ఎన్నికలలో బీజేపీ సాధించిన విజయాలను లోతుగా పరిశీలిస్తే అనేక ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. 2019 ఎన్నికలలో బీజేపీ 105 స్థానాలలో మూడు లక్షలకు పైగా ఓట్ల మెజారిటీతో గెలు పొంది ంది. 2014 ఎన్నికలలో సాధించిన స్థానాల కంటే 2019లో ఆ పార్టీకి 63 సీట్లు అధికంగా వచ్చాయి. అయితే ఇదంతా బీజేపీ ప్రభంజనమే అని చెప్పడానికి ఏ మాత్రం వీలు లేదు. ప్రతిపక్షాల మధ్య ఐక్యత లేకపోవడం వల్లనే బీజేపీ ఆ విజయాలను సొంతం చేసుకోగలిగంది. 2024 ఎన్నికలలో ప్రతిపక్షాలు ఏకం కావాల్సిన ఆవశ్యకతను ఈ గణాంకాలు చాటిచెబుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ఈ నెల 23న 18 ప్రతిపక్ష పార్టీలు పాట్నాలో సమావేశమవుతున్నాయి. రాబోయే లోక్‌సభ ఎన్నికలలో బీజేపీని మట్టి కరిపించేందుకు ఓ సంఘటిత వ్యూహాన్ని రూపొందించే ప్రయత్నం చేయబోతున్నాయి.

2019 లోక్‌సభ ఎన్నికలలో 236 మంది అభ్యర్థులు రెండు లక్షలకు పైగా ఓట్ల ఆధిక్యతతో గెలుపొందారు. వీరిలో 164 మంది బీజేపీకి చెందిన వారు. మూడు లక్షలకు పైగా మెజారిటీతో గెలుపొందిన 131 మందిలో నూట ఐదుగురు బీజేపీ వారే. మిగిలిన 26 మందిలో 10 మంది డీఎంకేకు, ఐదుగురు కాంగ్రెస్‌కు చెందిన వారు ఉన్నారు. బీజేపీకి ప్రధాన ప్రత్యర్థిగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ ఓట్ల శాతం 2014, 2019 ఎన్నికలలో సమానంగానే ఉంది. అయితే బీజేపీ ఓట్ల శాతం పెరిగింది. 2014 ఎన్నికలలో బీజేపీకి 31 శాతం ఓట్లు, 282 సీట్లు వస్తే 2019లో 37 శాతం ఓట్లు, 303 సీట్లు లభించాయి. ఈ రెండు ఎన్నికలలోనూ రాజస్థాన్, ప్రధాని మోడీ సొంత రాష్ట్రం గుజరాత్, ఢిల్లీ, ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాలలో బీజేపీ ఘన విజయాలు సాధించింది. మూడు లక్షలకు పైగా బీజేపీకి మెజారిటీ వచ్చిన స్థానాలు కూడా ఈ రాష్ట్రాలలో ఎక్కువగానే ఉన్నాయి. అయితే ఇక్కడ గమనించాల్సిన విషయమేమంటే బీజేపీ ఓట్ల శాతం పెరిగినా ఆ దామాషాలో సీట్లు పెరగలేదు.

అయితే బీజేపీ సాధించిన ఈ భారీ ఆధిక్యతలు చూసి ప్రతిపక్షాలు పెద్దగా కలవరపడాల్సిన అవసరం లేదని ప్రొఫెసర్, లోక్‌నీతి సంస్థ సమన్వయకర్త సంజయ్ కుమార్ అభిప్రాయపడ్డారు. 2014, 2019 ఎన్నికలలో బీజేపీ పనితీరు 2024 ఎన్నికల ఫలితాలపై ఎలాంటి సంకేతాన్ని ఇవ్వడం లేదని ఆయన చెప్పారు. ఎందుకంటే ప్రతి ఎన్నిక భిన్నంగా ఉంటుందని, ప్రస్తావనకు వచ్చే అంశాలు కూడా వేర్వేరుగానే ఉంటాయని తెలిపారు. భాగస్వామ్య పక్షాలు మారుతుంటాయని గుర్తు చేశారు. ప్రతిపక్ష పార్టీలు కూడా ఇదే అభిప్రాయంతో ఉన్నాయి. బీజేపీ అభ్యర్థులు సాధించిన భారీ ఆధిక్యతలు 2024 ఎన్నికలపై ప్రభావం చూపబోవని ప్రతిపక్షాలు స్పష్టం చేశాయి. అదంతా బలుపేనని వ్యాఖ్యానించాయి. మోడీ మ్యాజిక్ ఇప్పుడు పనిచేయదని తెలిపాయి. గత ఎన్నికల ఫలితాల గణాంకాలు విశ్లేషిస్తూ కూర్చోవడం నిష్ప్రయోజనమని కాంగ్రెస్ డాటా ఎనలిటిక్స్ విభాగం చైర్మన్ ప్రవీణ్ చక్రవర్తి చెప్పారు. అది భారీ మెజారిటీ ఎలా అవుతుందని చక్రవర్తి ప్రశ్నించారు. 'నలభై శాతం కంటే ఎక్కువ ఓట్లు తెచ్చుకోవడం ముఖ్యం. 2014తో పోలిస్తే 2019లో బీజేపీకి అధిక స్థానాలు వచ్చాయన్నది వాస్తవం. అయితే గతమెంతో ఘనకీర్తి అని చెప్పుకోవడం వల్ల ప్రయోజనం లేదు. ద్రవ్య మార్కెట్లు సైతం ఇదే సూత్రాన్ని పాటిస్తాయి' అని తెలిపారు.

2014, 2019 ఎన్నికలలో ప్రజల ఆలోచన ఒకేలా ఉందని, అందుకే ఆ అజెండాకు ఓటేశారని సమాజ్‌వాదీ పార్టీ ప్రతినిధి ఘనశ్యామ్ తివారీ చెప్పారు. ఆ ఎన్నికలలో అభ్యర్థులు నిమిత్తమాత్రులని, అంతా మోడీ మాయాజాలం నడిచిందని తెలిపారు. ఆనాడు బీజేపీ అభ్యర్థులు సాధించిన భారీ మెజారిటీలు వారి సొంత బలంపై తెచ్చుకున్నవి కావని గుర్తు చేశారు. అభ్యర్థులు తమ సొంత బలంపై ఓట్లు సాధిస్తే దానిని పరిగణనలోకి తీసుకోవాలని అన్నారు. 2014, 2019 ఎన్నికల ఆధారంగా 2024 ఎన్నికలు జరగబోవని తివారీ స్పష్టం చేశారు. 2024 ఎన్నికలకు సొంత అజెండా ఉందని చెప్పారు. బీజేపీకి ప్రస్తుతం అజెండా అంటూ ఏదీ లేదని, అది ప్రజల మనసుల్లో లేని అజెండాను చొప్పించి పబ్బం గడుపుకోవాలని చూస్తోందని విమర్శించారు. ఏ పార్టీకి ఓటేయాలో ప్రజలు మానసికంగా ఇప్పటికే నిర్ణయించుకున్నారని, సమయం కోసం ఎదురు చూస్తున్నారని చెప్పారు.

2019లో పరిస్థితులు వేరుగా ఉన్నాయని, అప్పుడు పుల్వామా దాడి జరిగిందని మాజీ ఎంపీ, తృణమూల్ కాంగ్రెస్ ప్రతినిధి కీర్తి ఆజాద్ అన్నారు. ఇప్పుడు ప్రజలకు తెలిసి వచ్చిందని, బీజేపీ ప్రచారం శుష్క వాగ్దానాలు, మతోన్మాద చర్యలపై ఆధారపడి ఉందన్న విషయం వారికి అర్థమైందని ఆయన చెప్పారు.



ఐలూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులుగా సత్యనారాయణ, పార్థసారథి



పార్థసారథి



సత్యనారాయణ

నవతెలంగాణ - భువనగిరి

ఆలిండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలో 47 మందితో రాష్ట్ర నూతన కమిటీని ఎన్నుకున్నట్టు ఆల్ ఇండియా కార్యదర్శి సురేంద్రనాథ్ ప్రకటించారు. భువనగిరిలో ఈ నెల 17, 18న రాష్ట్ర మహాసభ జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర గౌరవాధ్యక్షులుగా విద్యాసాగర్, అధ్యక్షులుగా కొల్లి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా కె.పార్థసారథి, కోశాధికారిగా ఈ.వేణుగోపాల్‌రావు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా చంద్రశేఖర్ ఆజాద్ (రంగారెడ్డి), వనగంటి నాగేశ్వరరావు (వనపర్తి), సిహెచ్.శైల (పెద్దపల్లి), శ్రీనివాసరావు (ఖమ్మం), సహాయ కార్యదర్శిగా పి.రామచంద్రారెడ్డి (హైదరాబాద్), ఎం.శ్రీనివాసరావు (ఖమ్మం), పి.కిషన్ (భద్రాద్రి కొత్తగూడెం), ఎండి.ఇస్మైల్ అహ్మద్ (భువనగిరి), మోత్కూరు వనజను ఎన్నుకున్నారు. భువనగిరి నుంచి ప్రత్యేక ఆహ్వానితులుగా నాగారం అంజయ్యను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సురేంద్రనాథ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్న న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా ఇక్కడా చట్టాలను సాధించుకునే దిశగా తమ కార్యాచరణ ఉండాలని, ఆ విధంగా కొత్త కమిటీ పని చేయాలని సూచించారు. మహాసభలో చేసిన తీర్మానాల అమలు కోసం కమిటీ కార్యాచరణ రూపొందించుకొని ముందుకు వెళ్లాలన్నారు.

తీర్మానాలు

- రాష్ట్రంలో అడ్వకేట్ రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలి
- జూనియర్ న్యాయవాదులకు 10,000 స్టైఫండ్ ఇవ్వాలి
- డెత్ బెనిఫిట్ నాలుగు లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాలి
- 41 ఏసీఆర్‌పీసీ దుర్వినియోగాన్ని అరికట్టాలి
- నూతనంగా ఏర్పడిన జిల్లా కోర్టుల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి
- లా అకాడమీ ఏర్పాటు చేయాలి.

ఎంపీ సంచలన వ్యాఖ్యలు

నిధులను కొడుకు పెండ్లికి, ఇల్లుకు వాడుకున్న..

వైరల్ అవుతున్న వీడియో

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపురావు వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. ఎంపీల కోసం ప్రత్యేకంగా కేటాయించే ఎంపీ ల్యాడ్స్ నిధులను సొంత ఖర్చుల కోసం వాడుకున్నట్టు స్వయంగా ఎంపీనే వ్యాఖ్యానించారు. ఇటీవల జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో జరిగిన బీజేపీ ప్రజాప్రతినిధుల సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేయగా.. ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వీడియో వైరల్ అవుతోంది. ఈ సంవత్సరం విడుదలైన ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి తన సొంత ఇంటి నిర్మాణం చేయడమే కాకుండా.. కుమారుని వివాహానికి సైతం వాడుకున్నట్టు ఎంపీ సోయం బహిరంగంగా ప్రకటించారు. అయితే, గతంలో ఎంపీలుగా పనిచేసిన నాయకులు దోచుకున్నట్టుగా నిధులను దుర్వినియోగం చేయలేదని, తన సొంత ఖర్చులకు కొద్ది మొత్తం మాత్రమే ఖర్చు చేశానని స్పష్టం చేశారు. ఆ నిధులను సైతం తిరిగి చెల్లిస్తానన్నారు. ఒక ఎంపీ స్థాయిలో ఉన్న వ్యక్తికి ఇల్లు ఉండాలనే ఉద్దేశంతోనే తాను నిధుల్లో నుంచి ఖర్చు చేసినట్టు ఆయన చెప్పినట్టు వీడియో వైరల్ అవుతోంది.

వ్యవసాయాన్ని కాపాడతాం

రైతులనూ ఆదుకుంటాం

- నిరంతర సాగు, తాగునీటి సరఫరాకు చర్యలు
- త్వరలో వార్ధా డీపీఆర్‌కు అనుమతి
- 26 నుంచి రైతుబంధు
- పోడు రైతులకూ వర్తింపు
- సీఎం కేసీఆర్ ఆదేశం



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

తెలంగాణ వ్యవసాయంతోపాటు రైతాంగాన్ని కాపాడుకోవడమే తమ ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు పునరుద్ఘాటించారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పంటల సాగుకు అంతరాయం లేకుండా సాగునీటి సరఫరా కోసం ముందస్తు చర్యలు తీసుకోవాలని సాగునీటిపారుదల, ఆయకట్టు శాఖను సీఎం ఆదేశించారు. అందుకోసం ఎంత ఖర్చయినా పర్వాలేదని స్పష్టం చేశారు. "పైసలు పోయినా ఫర్వాలేదు పంటలు కాపాడాలని' ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.. రుతుపవనాలు ఆలస్యమవుతున్న నేపథ్యంలో రాష్ట్ర రైతాంగానికి వానాకాలం పంట సాగునీటి సరఫరాకు ముందస్తు చర్యల కోసం మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఇరిగేషన్ శాఖ అధికారులతో ముఖ్యమంత్రి డా. బి. ఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. పాలమూరు-రంగారెడ్డి పనుల పురోగతిని సైతం సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయా అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు.

రైతుబంధు నిధుల విడుదల

వానకాలం పంట పెట్టుబడి రైతుబంధు నిధులను జూన్ 26 నుంచి విడుదల చేయాలని ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు నిర్ణయించారు. రైతు బంధు నిధులను రాష్ట్ర రైతాంగానికి ఎప్పటిలాగే నేరుగా వారి వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేయాలనీ, అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆర్థిక శాఖామంత్రి టి. హరీష్‌రావు, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణరావును సీఎం ఆదేశించారు.

పోడు రైతులకూ 'రైతు బంధు'

ఈ నెల 24 నుంచి గిరిజనులకు పోడు భూములకు పట్టాలు పంపిణీ చేయనున్న నేపథ్యంలో పట్టాల పంపిణీ పూర్తికాగానే, ఆ రైతులకూ రైతుబంధు అందేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు.

నిరంతర తాగునీటికి ముందస్తు చర్యలు

వాతావరణ శాఖ అంచనాల మేరకు జూలై మొదటి వారం దాకా వర్షాభావ పరిస్థితులు నెలకొని ఉంటాయన్న హెచ్చరికల నేపథ్యంలో తాగునీటి కోసం ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు సూచించారు. ఈ వర్షాభావ పరిస్థితుల రోజుల్లో సాగునీటి కోసం నీటిని విడుదలకు కొద్ది రోజుల పాటు విరామం ఇవ్వాలని ఇరిగేషన్ అధికారులను సీఎం చెప్పారు.

రిజర్వాయర్లను నింపాలి

జలాశయాల్లో ప్రస్తుత నీటి నిల్వలను, మిషన్ భగీరథ అవసరాలను సంబంధిత అధికారుల నుండి సీఎం ఆరా తీశారు. జూలై మొదటి వారంలో వర్షపాతం, రిజర్వాయర్లలో నీటి నిల్వలు తదితర అంశాలను సమీక్షించుకొని, పరిస్థితులకు అనుగుణంగా సముచిత నిర్ణయాలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. కాళేశ్వరం పరిధిలోని రిజర్వాయర్లలో నీటి నిల్వ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం రంగనాయక సాగర్ జలాశయంలో మూడు టీఎంసీలకు గాను 0.69 టిఎంసిల నీటి నిల్వలు మాత్రమే ఉన్నాయని ఇంజనీర్లు చెప్పగా, రంగనాయక సాగర్‌కు రెండు టీఎంసీల నీటిని మిడ్ మానేరు జలాశయం నుంచి తక్షణమే ఎత్తిపోయాలని అధికారులకు సీఎం ఆదేశాలు జారీచేశారు. తద్వారా రంగనాయకసాగర్ జలాశయం కింద ఆయకట్టుకు వానాకాలం పంటకు నీరందించడానికి వీలవుతుందని గుర్తు చేశారు. ప్రస్తుతం నిజాంసాగర్ జలాశయంలో ఉన్న 4.95 టీఎంసీల నీటి నిల్వలు ఆగస్టు చివరి వరకు మూడు తడులకు సరిపోతాయనీ, ఆ తర్వాత మరో మూడు తడులకు ఐదు టీఎంసీలు అవసరమని ఇంజనీర్లు, సీఎంకు సూచించారు. దీని కోసం ఆగస్టులో ఐదు టీఎంసీలను కొండపోచమ్మసాగర్ ద్వారా నిజాంసాగర్‌కు తరలించాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఆగస్టు నెలలోనే శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో నీటి నిల్వలను సమీక్షించి, కొరత ఏర్పడిన పక్షంలో శ్రీరాంసాగర్ పునరుజ్జీవన పథకం ద్వారా 30 నుంచి 35 టీఎంసీల నీళ్ళను కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఎత్తిపోయాలని నిర్ణయించారు. ఈ సంవత్సరం మల్లన్నసాగర్‌లో మరో 10 టీఎంసీలు నింపాలని నిర్ణయించారు. వానాకాలం ముగిసి జలాశయాల్లోకి ఇన్‌ఫ్లో ఆగిపోయిన తర్వాత అక్టోబర్, నవంబర్ నెలల్లో కాళేశ్వరం వద్ద గణనీయంగా గోదావరి నదుల్లో ప్రవాహాలుంటాయి. రెండో పంట అవసరాల కోసం ఆ నీటిని ఎత్తిపోసి ఎల్లంపల్లి, శ్రీరాంసాగర్, మిడ్‌మానేరు, లోయర్‌మానేరు, అన్నపూర్ణ, రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్ జలాశయాల్లో తగినంత స్థాయిలో నింపి పెట్టుకోవాలని సమావేశంలో నిర్ణయించారు. దీని కోసం ఎన్ని పంపులు, ఏ సమయంలో ఆన్ చేయాలనే విషయంపై ఒక ఆపరేషన్ మాన్యువల్ తయారు చేయాలని సాగునీటి అధికారులను సీఎం ఆదేశించారు. ఈ సంవత్సరం ఏర్పడిన వర్షాభావ పరిస్థితులను ఎదుర్కోవడానికి సాగునీటి శాఖ సన్నద్ధంగా వుండాలని ముఖ్యమంత్రి సూచించారు.

పాలమూరు రంగారెడ్డి పురోగతి పై సమీక్ష

పాలమూరు రంగారెడ్డి పనులను సీఎం కేసీఆర్ సమీక్షించారు. సుప్రీంకోర్టు తీర్పుకి లోబడి ఆగస్టు చివరి నాటికి తాగునీటి కోసం నార్లాపూర్, ఏదుల, కరివెన, ఉద్దండాపూర్ జలాశయాలలోకి నీటిని ఎత్తిపోయాలనీ, అందుకు అవసరమైన అన్ని పనులనూ త్వరితగతిన పూర్తి చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. పనుల్లో జాప్యం చేస్తున్న కాంట్రాక్టర్లను తొలగించి, ఆయా పనులను సమర్థులైన కాంట్రాక్టర్లకు అప్పగించాలని సూచించారు. అలాగే తాగునీటి అవసరాలకు నీటిని మిడ్ మానేరు నుంచి గౌరవెల్లి జలాశయంలో కూడా ఎత్తిపోయాలని సీఎం సూచించారు. గౌరవెల్లి ఆయకట్టుకు సాగునీటి సరఫరా కోసం కాల్వల నిర్మాణానికై చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

వార్ధా డీపీఆర్

వార్ధా బ్యారేజీ ప్రాజెక్టు పరిపాలన అనుమతి కోసం రూ. 4252.53 కోట్లకు ప్రతిపాదనను ప్రభుత్వానికి పంపించామని ఈఎన్సీ సి.మురళీధర్ తెలిపారు. కేంద్ర జలసంఘంలో వార్ధా బ్యారేజి ప్రాజెక్టు డీపీఆర్ పరిశీలన ప్రారంభమైనందున, త్వరలో ప్రాజెక్టుకు పరిపాలన అనుమతి మంజూరు చేయాలని సీఎంను ఈఎన్సీ కోరారు. ప్రాజెక్టుకు పరిపాలన అనుమతి ప్రక్రియను పూర్తి చేసి ప్రభుత్వ ఆమోదం కోసం పంపాలని సంబంధిత అధికారులకు ఈ సందర్భంగా సీఎం సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు టి. హరీష్‌రావు, వేముల ప్రశాంత్ రెడ్డి, గంగుల కమలాకర్, సీఎస్ శాంతికుమారి, ప్రభుత్వ ప్రధాన సలహాదారు రాజీవ్‌శర్మ, సీఎం ముఖ్య సలహాదారు సోమేష్‌కుమార్, ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె.రామకృష్ణారావు, సీఎం సెక్రటరీలు స్మితా సభర్వాల్, భూపాల్ రెడ్డి, సీఎం ఓఎస్డీలు శ్రీధర్‌రావు దేశ్‌పాండే, ఎత్తిపోతల సలహాదారు పెంటారెడ్డి, ఈఎన్సీలు మురళీధర్, ఎన్.వెంకటేశ్వర్లు, శంకర్, చీఫ్ ఇంజినీర్లు హమీద్ ఖాన్, రమణారెడ్డి, శ్రీనివాస్, అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వెలవెలబోయిన 'ఉపాధి హామీ' ప్రజా వేదిక

- ఓపెన్ ఫోరంకు హాజరుకాని ప్రజలు
- పడిపోయిన సామాజిక తనిఖీ ప్రమాణాలు
- తనిఖీపై ఆసక్తి చూపని కూలీలు



నవతెలంగాణ-శాయంపేట

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలులో భాగంగా నిర్వహించిన సామాజిక తనిఖీ ప్రజావేదిక జనం లేక వెలవెలబోయింది. చట్టం సక్రమంగా కొనసాగేందుకు, కూలీల సమస్యలు పరిష్కరించేందుకు, అవినీతి, అక్రమాలను అడ్డుకునేందుకు కేంద్ర ప్రభుత్వం సామాజిక తనిఖీ కార్యక్రమం చేపడుతోంది. సామాజిక తనిఖీ బృందాల ప్రమాణాలు రోజురోజుకు తగ్గిపోతుండటంతో కూలీలు ఆసక్తి చూపడం లేదు. సామాజిక తనిఖీ బృందం దృష్టికి తీసుకెళ్తే తమ సమస్యలు పరిష్కరించబడతాయనే విశ్వాసం ఉపాధి కూలీల్లో రోజురోజుకూ సన్నగిల్లిపోతుంది. వరంగల్ జిల్లా శాయంపేట మండల పరిధిలోని 24 గ్రామ పంచాయతీలలో 2021 ఫిబ్రవరి 1 నుంచి 2023 మార్చి 31 వరకు జరిగిన ఉపాధి హామీ పనుల్లో రూ.6,61,13,756 నిధుల ఖర్చుపై 14వ విడత సామాజిక తనిఖీ బృందం సభ్యులు ఈనెల 4 నుంచి 18 వరకు గ్రామాల్లో తనిఖీలు చేపట్టి సోమవారం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ప్రజావేదిక నిర్వహించారు. ఈ ఓపెన్ ఫోరం కార్యక్రమానికి సామాజిక తనిఖీ బృందం, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు మాత్రమే హాజరయ్యారు. ప్రజలు, కూలీలు ఎవరూ పాల్గొనలేదు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు హరిత దినోత్సవ వేడుకలలో పాల్గొనడంతో ఈ ప్రజావేదికకు హాజరు కాలేదు. దీంతో ప్రజావేదిక ప్రజలు లేక వెలవెలబోయింది. సామాజిక తనిఖీ బృందం కూడా తమ స్థాయికి తగ్గట్టుగా తనిఖీ నిర్వహించకపోవడమే ముఖ్య కారణమని ప్రజలు చర్చించుకోవడం గమనార్హం. ఉపాధి హామీ చట్టంపై వార్డు సభలు, గ్రామసభల ద్వారా సామాజిక తనిఖీ సభ్యులు కూలీలకు అవగాహన కల్పించాలి.

కాశీం, విమలక్క, సంధ్య, సుధా భరద్వాజ్‌పై ఉపా కేసును ఎత్తేయండి

సీఎం కేసీఆర్‌కు కూనంనేని లేఖ

నవతెలంగాణబ్యూరో- హైదరాబాద్

ప్రొఫెసర్ కాశీం, విమలక్క, సంధ్య, సుధా భరద్వాజ్‌లపై నమోదు చేసిన ఉపా, దేశ ద్రోహం కేసులను ఎత్తేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావుకు సోమవారం ఆయన లేఖ రాశారు. నిరంకుశమైన, కాలం చెల్లిన ఉపా చట్టం ఎత్తేసేందుకు జాతీయ స్థాయిలో కేసీఆర్ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

తాడ్వాయి లో 152 మందిపై ఉపా, దేశద్రోహ కేసులు పెట్టినప్పటికీ ప్రొఫెసర్ హర గోపాల్ సహా ఆరుగురిపైనే కేసును ఉపసంహరించినట్టుగా పోలీసులు ప్రకటించారని తెలిపారు. మిగతా వారిలో ప్రొఫెసర్ కాశీం పీవోడబ్ల్యూ నాయకురాలు సంధ్య, విమలక్క వంటి వారి కూడా ఉన్నారని పేర్కొన్నారు. వారంతా ప్రజాజీవితంలో ఉంటూ ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో పోరాడారని గుర్తు చేశారు.

పోరాడితేనే ఇండ్లు.. స్థలాలు

ఇంటి నిర్మాణానికి రూ.15 లక్షలు ఇవ్వాలి

- పేదలకు జాగా ఇవ్వరు.. కార్పొరేట్లకు వేల ఎకరాలా..?
- ఎర్రజెండా పోరాట ఫలితమే ఖమ్మం చుట్టుపక్కల నగర్‌లు
- ధర్నాలో రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని, నాయకులు నున్నా



నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

పోరాడితేనే ఇండ్లు, స్థలాలు వస్తాయని రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్‌రావు, నాయకులు నున్నా నాగేశ్వరరావు అన్నారు. ఎర్రజెండాల పోరాట ఫలితంగానే ఖమ్మం చుట్టుపక్కల కొత్త నగర్‌లు ఏర్పాటయ్యాయన్నారు. 2022 నాటికి దేశంలో ఇల్లు లేని పేదలు లేకుండా చేస్తామన్న కేంద్రం ఇప్పటివరకు రాష్ట్రంలో ఒక్కరికి కూడా ఇల్లు కట్టించింది లేదన్నారు. సీపీఐ(ఎం), ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం అర్బన్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సొంత స్థలం ఉన్నవారికి ఇల్లు నిర్మించుకునేందుకు రూ.5 లక్షలు రాష్ట్రం, ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద కేంద్రం రూ.10 లక్షల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2006లో పెద్ద పోరాటం చేసిన ఫలితంగానే ఇక్కడ ఇండ్ల స్థలాలు వచ్చాయన్నారు. ఇండ్లు లేని వారికి స్థలాలు ఇవ్వాలంటూ ఎనిమిది రోజులపాటు పోరాడిన ఫలితంగానే సర్వే చేసి 6800 మందిని అర్హులుగా నిర్ధారించినట్టు తెలిపారు. ఆందోళనలు, జిల్లా దిగ్బంధం తదితర కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఫలితంగానే వీరిలో కొంతమందికి ఇండ్ల స్థలాలు లభించాయని చెప్పారు.

ఖమ్మంలోని వైయస్సార్ నగర్, కేసీఆర్ నగర్, ఉదయ్ కుమార్ నగర్, రమణ గుట్ట, వికలాంగుల కాలనీ.. ఇలా ఎన్నో నగర్‌లు ఎర్రజెండాల పోరాట ఫలితంగా ఆవిర్భవించాయని చెప్పారు. కార్పొరేట్లు పదెకరాలు అడిగితే 15 ఎకరాలు ఇస్తున్న ప్రభుత్వాలు.. నిరుపేదలకు 125 గజాల ఇండ్ల స్థలం ఇవ్వడానికి వెనకాడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. 9 ఏండ్లలో ఎనిమిది వేల మందికి డబుల్ బెడ్ రూమ్‌లు ఇస్తామన్న కేసీఆర్ ప్రభుత్వం 2000 మందికి మాత్రమే ఇచ్చిందన్నారు. గృహ లక్ష్మీ పథకం కింద సొంత స్థలం ఉన్న వారికి రూ. ఐదు లక్షల చొప్పున ఇస్తామని రూ.3 లక్షలకు కుదించిందని ఆవేదన వ్యక్తం చేశారు. దానిని యథావిధిగా రూ.5 లక్షలుకు పెంచాలని, కేంద్ర ప్రభుత్వం మరో రూ.10 లక్షలు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద ఇవ్వాలని డిమాండ్ చేశారు. రోడ్లు, లైట్లు అభివృద్ధిలో భాగం కావచ్చు కానీ ప్రతి మనిషి కనీస అవసరాలు తీర్చితేనే నిజమైన అభివృద్ధి అన్నారు. అర్హులకు రేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. ప్రస్తుతం ఇస్తున్న రూ.2వేల పెన్షన్‌ను రూ.3వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. 57 సంవత్సరాలు నిండిన వారికి వెంటనే పెన్షన్ ఇవ్వాలని కోరారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దారు శైలజకు ధర్నా వేదిక వద్ద అందజేశారు.

ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇండ్ల స్థలాలు : తహసీల్దారు

ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇండ్ల స్థలాలు ఇస్తామని ఖమ్మం అర్బన్ తహసీల్దారు శైలజ హామీ ఇచ్చారు. ధర్నాస్థలి వద్దకు వచ్చి దరఖాస్తులు స్వీకరించిన అనంతరం ఆమె మాట్లాడారు. కొత్త రేషన్ కార్డులకు సంబంధించి ప్రస్తుతం సైట్ క్లోజ్ అయి ఉందని, మీ సేవలో అప్లై చేసుకుంటే సైట్ ఓపెన్ అయ్యాక ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులకు కొత్త రేషన్ కార్డులు ఇస్తామన్నారు. ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల అంశం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకొని నివసిస్తున్న పేదలకు 58 జీవో కింద క్రమబద్ధీకరిస్తూ పట్టాలు జారీ చేశామని తెలిపారు. 2014 జూన్‌లోపు నివసిస్తున్న వారికి మొదట్లో పట్టాలిచ్చామని, 2020 వరకు ఇవ్వాలని దరఖాస్తులు వచ్చాయన్నారు. వాటిని పైఅధికారులకు పంపుతామన్నారు.

సీఐటీయూ రాష్ట్ర నాయకులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాది నేని రమేష్, బొంతు రాంబాబు, ఐద్వా జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్యా వీరభద్రం, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వై.విక్రమ్, నాయకులు యర్రా శ్రీనివాస్, నవీన్ రెడ్డి, మేకల సంగయ్య, రమ్య, భూక్యా శ్రీనివాస్, ఎంఏ జబ్బార్, బోడపట్ల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

ఇన్ని ఆస్తులు ఎలా కూడబెట్టారు?

- కొండా మురళి ఓ మోసగాడు....: బీఆర్ఎస్ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి ఏం పనులు చేసి అన్ని ఆస్తులు కూడబెట్టారో చెప్పాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రశ్నించారు. సోమవారం హైదరాబాద్‌లోని బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కొండా మురళి తాను చేయని పనులకు బిల్లులు క్లెయిమ్ చేసిన మోసగాడంటూ విమర్శించారు. వరంగల్ అభివృద్ధిలో కొండా పాత్ర ఏముందని ప్రశ్నించారు. కొండా సురేఖ, ఆమె కూతురు సంస్కారం లేని భాష మాట్లాడుతున్నారని తెలిపారు. తాను గుండా, హంతకుడినంటూ ఒప్పుకున్న మురళికి నిజంగా దమ్ముంటే పరకాలలో పోటీ చేసి గెలవాలని సవాల్ చేశారు. కొండా భాష మార్చుకోవాలనీ, లేకపోతే తాను నోరు తెరవాల్సి వస్తుందని హెచ్చరించారు.

అది....బీఆర్ఎస్ పార్టీ హారం

మల్లు రవి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన హరిత హారం కార్యక్రమం బీఆర్ఎస్ పార్టీ హారంలా ఉందని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి విమర్శించారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వ ఖర్చులతో సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని విమర్శించారు. సీఎం కేసీఆర్ హరిత హారం కోసం ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తుంటే దారి పొడవునా ప్రజల సొమ్ముతో పార్టీ కార్యక్రమాలు చేసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రభుత్వ నిధులతో అడ్డగోలుగా అధికార దుర్వినియోగం చేస్తున్న కేసీఆర్, బీఆర్ఎస్ రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని హెచ్చరించారు.

పేదలపై అక్రమ కేసులు ఎత్తేయాలి

కమ్యూనిస్టులకు కేసులు, జైలు కొత్త కాదు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జ్యోతి డిమాండ్.



నవతెలంగాణ-హయత్‌నగర్

పేదలపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జ్యోతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేసే పోరాటంలో కమ్యూనిస్టులకు కేసులు, జైళ్లు కొత్త కాదని చెప్పారు. రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్‌లో పేదలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ.. సోమవారం ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో సీఐటీయూ హయత్‌నగర్ సర్కిల్ కార్యదర్శి కీసరి నర్సిరెడ్డి అధ్యక్షతన ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం ఎమ్మార్వో సంధ్యారాణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ.. ఇల్లు లేని వారందరికీ ఇండ్లు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం.. ఇవ్వకుండా కేసులు, అరెస్టులతో భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తోందన్నారు. పెద్దోళ్లకు ప్రభుత్వ భూములను కట్టబెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం గూడు అవసరమని, తలదాచుకోవడానికి ఇంటి వసతి ఇవ్వాలని అడిగిన వారిపై అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టడం ప్రభుత్వానికి తగునా అని ప్రశ్నించారు. మహిళలని కూడా చూడకుండా సాహెబ్‌నగర్ కలాన్ గ్రామంలో సీఐ జలంధర్‌రెడ్డి విచక్షణారహితంగా దాడి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే సీఐని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి చంద్రమోహన్, స్థానిక నాయకులు గణేష్ గౌడ్‌తోపాటు 9 మంది మహిళలను అర్ధరాత్రి జడ్జి ముందు ప్రవేశపెట్టి నిర్బంధించడం అన్యాయమైన చర్య అన్నారు. ఈ చర్యను ప్రజలు, ప్రజాతంత్ర వాదులు ఖండించాలని విజ్ఞప్తి చేశారు. సాహెబ్‌నగర్ కలాన్ 71 సర్వే నెంబర్‌లో హయత్‌నగర్ ఎమ్మార్వో కార్యాలయం సిబ్బంది, వారి బంధువులు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుని భూమిని ఆక్రమించుకున్నారని, స్థానిక ఆర్ఐ భార్య పేరు మీద తప్పుడు రికార్డు సృష్టించి ఇల్లు కట్టుకున్నారని ఆరోపించారు. 71 సర్వే నెంబర్‌లో 60 గజాల భూమిని పేదలకు ఇంటి స్థలం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కేంద్ర ప్రభుత్వం ఆవాస్ యోజన కింద సంవత్సరానికి రెండు కోట్ల ఇండ్లు కట్టిస్తామని చెప్పి ఇచ్చిన పాపాన పోలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు అరుణ జ్యోతి, కార్మిక సంఘం, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరింకల నరసింహ, సీపీఐ(ఎం) నాయకులు తుమ్మల సత్తిరెడ్డి, ఈ.నరసింహ, కిషన్, మహేష్, సీహెచ్.వెంకన్న, ఆలేటి ఎల్లయ్య, సీఐటీయూ జిల్లా నాయకులు ఎం.వీరయ్య, కిషన్, సీహెచ్.కృష్ణయ్య, కట్టా శ్రీనివాస్, కొత్త బిక్షపతి గౌడ్, భీమనపల్లి కనకయ్య, సీహెచ్.మల్లేశం, జంగయ్య సుగుణ, పద్మ, ఉప్పలమ్మ యశోద పాల్గొన్నారు.





సీఎంఆర్‌తో మిల్లర్ల వ్యాపారం

- గడువులోపు ఎఫ్‌సీఐకి బియ్యం ఇవ్వకుండా అడ్డదారుల్లో అక్రమార్జన
- ప్రతి సీజన్‌లోనూ కొత్త ధాన్యం నుంచే పాతలెక్కలకు జమ
- ప్రభుత్వ కండ్లుగప్పి నూకలుగా మార్చి అమ్మకాలు
- నోటీసులు ఇచ్చినా.. బ్లాక్‌లిస్టులో పెడతామన్నా వెరవని వైనం
- కలిసొస్తున్న మిల్లింగ్ సామర్థ్యానికి.. ధాన్యం దిగుబడులు
- 2022-23ఖరీఫ్‌లో 20శాతం కూడా దాటని సీఎంఆర్
- ఇప్పుడు మిల్లులకు చేరిన యాసంగి ధాన్యం

రాష్ట్రంలో మిల్లింగ్ సామర్థ్యానికి మించి వచ్చే లక్షల మెట్రిక్‌టన్నుల ధాన్యం మిల్లర్ల అక్రమ వ్యాపారానికి అవకాశంగా మారింది. ప్రతి సీజన్‌లోనూ గడువులోపు ఎఫ్‌సీఐకి కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) ఇవ్వకుండా ప్రభుత్వ ధాన్యంతోనే కొందరు మిల్లర్లు వ్యాపారం సాగిస్తున్నారు. ప్రభుత్వ బియ్యాన్నే బహిరంగ మార్కెట్‌లో అమ్ముకుంటున్న మిల్లర్లు.. ఇప్పుడు బియ్యాన్ని నూకలుగా మార్చి అధికారులను ఏమార్చుతూ మరీ సొమ్ము చేసుకుంటున్నారు. నోటీసులు ఇచ్చినా.. బ్లాక్‌లిస్టులో పెట్టినా.. ఏటా సీజన్ల వారీగా వచ్చే భారీ ధాన్యం దిగుబడులను మిల్లింగ్ సామర్థ్యం లేక మళ్లీ అవే మిల్లులకు అప్పగించాల్సిన పరిస్థితులు ఉన్నట్టు తెలుస్తోంది. దీంతో మిల్లర్లకు కలిసొస్తోంది. ప్రస్తుతం 2022-23వానాకాలం సీజన్ సీఎంఆర్ ఇప్పటికీ 20శాతం కూడా ఎఫ్‌సీఐకి ఇవ్వలేదు. పైగా మొన్నటి యాసంగి కొనుగోళ్లూ పూర్తయి పెద్దఎత్తున మళ్లీ మిల్లులకు ధాన్యం చేరడం గమనార్హం.

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

పదేండ్ల నుంచి ఊహించని రీతిలో 90శాతం మేర విస్తీర్ణంలో వరి సాగవుతోంది. ప్రతి జిల్లా నుంచి సుమారు 4లక్షల మెట్రిక్‌టన్నుల ధాన్యం దిగుబడి వస్తోంది. ఆ దిగుబడులను ప్రభుత్వమే కొని మిల్లుల ద్వారా ఎఫ్‌సీఐకి కస్టమ్ మిల్లింగ్ చేసి ఇస్తోంది. సర్కారు ఇచ్చే ధాన్యం సహా మిల్లర్లూ నేరుగా రైతుల నుంచి ధాన్యాన్ని కొంటున్నారు. ఆ ధాన్యం నుంచి తీసిన బియ్యాన్ని బహిరంగ మార్కెట్‌లో అమ్ముకుంటున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వానికి సకాలంలో కస్టమ్ మిల్లింగ్ బియ్యం అప్పగించకుండా కొంత బయట మార్కెట్‌లో అమ్ముకుంటున్నారు. అందులోనూ రెండేండ్ల కిందటి సీజన్ల లెక్కల్లోనూ ప్రతి జిల్లా నుంచి కనీసంగా 5 నుంచి 10శాతం మేర సీఎంఆర్ లెక్కలు తేలడం లేదు. 2022-23వానాకాలం సీజన్‌కు సంబంధించిన సీఎంఆర్ మిల్లుల నుంచి 20శాతంలోపే ఎఫ్‌సీఐకి చేరింది. ఈ సీజన్ సీఎంఆర్ ఇచ్చేందుకు ఈ ఏడాది సెప్టెంబర్30 వరకు గడువు ఉన్నా.. మళ్లీ మొన్నటి యాసంగికి సంబంధించిన లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లులకు చేరడం గమనార్హం.

సొమ్ము ఒకరిది.. సోకొకరిది..

ప్రతి ఖరీఫ్, యాసంగి సీజన్లలో కస్టమ్ మిల్లింగ్‌తోనే మిల్లర్లు వ్యాపారం సాగిస్తున్నారని స్పష్టం అవుతోంది. సాధారణంగా ఒక సీజన్‌లో అప్పగించిన ధాన్యాన్ని సీఎంఆర్ రూపంలో ఆర్నెళ్లలో అందించాలి. కానీ రెండు సీజన్లు దాటినా పూర్తిస్థాయిలో పాత సీజన్ సీఎంఆర్ ఇవ్వడం లేదు. బహిరంగ మార్కెట్‌లోనే మిల్లర్లు నేరుగా అమ్ముకునే బియ్యంతోపాటే ప్రభుత్వానికి ఇచ్చే సీఎంఆర్‌ను కలిపి అమ్ముకుంటున్నారు. ఏటా ఎంతో కొంత బియ్యాన్ని ఇవ్వకుండా దాటవేస్తున్న మిల్లర్లకు గడువు ముగిసేలోపు మళ్లీ కొత్త సీజన్ పంట మిల్లుకు రావడం కలిసివస్తోంది. ఇలా ప్రతియేటా సీజన్ చివరి వరకూ సాగదీస్తూనే నిర్దేశించిన గడువులోపు మిల్లర్లు బియ్యాన్ని అప్పగించకుండా సీఎంఆర్‌తో వ్యాపారం సాగించటం బహిరంగ రహస్యంగా మారింది. ప్రభుత్వం కండ్లుగప్పి సీఎంఆర్ దొరక్కుండా బియ్యాన్ని నూకలుగా మార్చి అమ్ముకుంటున్నట్టూ చర్చ సాగుతోంది.

ఇప్పటివరకు మిల్లర్లు ఎఫ్‌సీఐకి అప్పగించిన 2022-23వానాకాలం సీఎంఆర్

జిల్లా	మిల్లులకు కేటాయించిన ధాన్యం (మె.ట)	తిరిగి ఇవ్వాల్సిన బియ్యం(మె.ట)	ఇప్పటివరకూ ఇచ్చిన బియ్యం (మె.ట)
కరీంనగర్	296900	198923	44979
సిరిసిల్ల	218420	146341	6583
జగిత్యాల	338000	226460	30000
పెద్దపల్లి	299757	200837	18904

అధికారికంగానే క్వింటాపై రూ.200 ఆర్జన

ప్రతి సీజన్‌లో ప్రభుత్వం నుంచి ధాన్యం తీసుకున్న మిల్లర్లు ఆరు నెలల్లోపు క్వింటాల్ ధాన్యానికి 68కిలోల బియ్యం చొప్పున వాపస్ ఇవ్వాలి. ఇందుకు ప్రభుత్వం ఒక్కో క్వింటా మిల్లింగ్ చేసినందుకు రూ.33 ఇస్తోంది. తవుడు, నూకలు, ఊక వంటిని మిల్లర్లకే అప్పగించడంతో అది అదనపు లాభంగా మారింది. ప్రస్తుతం మార్కెట్‌లో కిలో తవుడుకు రూ.50, కిలో నూకలకు రూ.15, ఊకకు కిలో రూ.5 చొప్పున ధర పలుకుతోంది. క్వింటా ధాన్యం మిల్లింగ్ చేస్తే కనీసం మూడు కిలోలపైనే తవుడు వస్తుంది. ఈ లెక్కన తవుడు, ఊక, నూక రూపంలోనే క్వింటాల్ ధాన్యంపై రూ. 180వరకు అదనంగా మిగులుతోంది. ఇక ప్రభుత్వం ఇచ్చే రూ.33 కలిపి రూ.200పైనే ఆదాయం వస్తోంది.

నోటీసులు ఇచ్చినా.. బ్లాక్‌లిస్టులో పెట్టినా...

ప్రతిసారీ సీఎంఆర్ విషయంలో సివిల్ సప్లయి శాఖ నుంచి సదరు మిల్లర్లకు నోటీసులు ఇవ్వడం, బ్లాక్ లిస్టులో పెడుతామని హెచ్చరికలు జారీ చేయడం పరిపాటిగా మారింది. అసలు లెక్కకు రాని బియ్యంపై తేల్చాల్సిన సదరు శాఖ ఎందుకు నిర్లక్ష్యం చేస్తోందనేది అంతుచిక్కని వ్యవహారంగా మారింది. మిల్లింగ్ సామర్థ్యానికి మించి ప్రతి సీజన్‌లోనూ వస్తున్న ధాన్యం దిగుబడులతో తప్పని పరిస్థితుల్లో చర్యలు తీసుకున్నా.. మిల్లులకు మినహాయింపులు ఇస్తూ మళ్లీ కేటాయింపులు చేస్తున్నారనే చర్చ సదరు వర్గాల్లోనే సాగుతోంది. ఈ క్రమంలోనే గడువులోపు ఎఫ్‌సీఐకి బియ్యం అందించకుండా ఏటా నష్టాలు చవిచూస్తున్న ప్రభుత్వం కొన్ని చర్యలకు పూనుకుంటోంది. ప్రతి సీజన్‌లో ధాన్యం సేకరణ లక్ష్యాన్ని తగ్గించుకుంటోంది. కోత సమయానికి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకుండా కొంత పంట ప్రయివేటు పరమయ్యాక రంగంలోకి దిగుతోంది.

ఉద్యమశీలి.. త్యాగధనుడు పుచ్చలపల్లి సుందరయ్య

- సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు నంద్యాల నర్సింహారెడ్డి



నవతెలంగాణ-కల్చరల్

సమాజంలో ఉన్న పేద, ధనిక వర్గ భేదాలను రూపు మాపేందుకు ఉద్యమించిన ఉద్యమశీలి, గొప్ప త్యాగధనుడు పుచ్చలపల్లి సుందరయ్య అని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు నంద్యాల నర్సింహారెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళా సుబ్బారావు కళా వేదికపై గానసభ నిర్వహణలో శతాబ్ది పూర్వ మహనీయులు యాదిలో భాగంగా పుచ్చలపల్లి సుందరయ్య సంస్మరణ సమావేశం సోమవారం జరిగింది. నంద్యాల నర్సింహారెడ్డి పాల్గొని సుందరయ్య చిత్ర పటానికి నివాళులు అర్పించి మాట్లాడారు. ఢిల్లీలో పార్లమెంటు సభ్యునిగా సైకిల్‌పై వెళ్లిన సుందరయ్య నిరాడంబరత, ఇతరుల సమస్యల పరిష్కారంలో సహనంతో వ్యవహరించటం కామ్రేడ్‌కు ప్రతీక అన్నారు. కుటుంబం ఉంటే బంధాలతో స్వార్థం పెరుగుతుందన్న ఆలోచనతో సంతానం వద్దనుకున్న త్యాగశీలి సుందరయ్య అని కొనియాడారు. ఆ మహనీయున్ని స్మరించుకొని నేటి తరానికి తెలియజేసే ప్రయత్నం చేస్తున్న గానసభను అభినందించారు. గీత రచయిత డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ మాట్లాడుతూ.. సుందరయ్య వేసిన బాటలో సీపీఐ(ఎం), ప్రజాశక్తి పత్రిక సమాజంలో ప్రగతిశీల చైతన్యవంత ఉద్యమాల కోసం పనిచేస్తున్నాయని కొనియాడారు. గానసభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించిన వేదికపై విశ్రాంత న్యాయమూర్తి మధుసూదన్, తిరువాణి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పేదలందరికీ ఇండ్లివ్వాలి

- గుడిసెవాసులపై నిర్బంధం తగదు: సీఐటీయూ, రైతు సంఘం నేతల డిమాండ్



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

గత ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వ వాగ్దానం ప్రకారం కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పేదలకు అందించాలనీ, ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలిచ్చి, ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం చేయాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ సాగర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకున్న వారిని నిర్బంధంతో ఖాళీ చేయించాలి అనుకోవడం అవివేకమనీ, ఆ పని చేయలేరని అన్నారు. పోలీసు నిర్బంధాన్ని ప్రయోగిస్తే ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గుడిసెవాసులను పరామర్శించడానికి వెళ్లిన బస్సు యాత్ర నాయకులను పోలీసులు నిర్బంధించడం, బస్సు డ్రైవర్‌ని కొట్టడం వంటి చర్యలను నిరసిస్తూ హైదరాబాద్ సుందరయ్య పార్క్ వద్ద తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న వారిని వదిలేసి, నిలువ నీడ కోసం ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న పేదలపై పోలీసులు నిర్బంధాన్ని ప్రయోగించడం ఆందోళనకరమన్నారు. జీవో నెంబర్ 58 ప్రకారం ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న వారందరికీ పట్టాలు ఇస్తామని ప్రచారం చేస్తున్న ప్రభుత్వం, అందుకు భిన్నంగా గుడిసె వాసులను ఖాళీ చేయించడం సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకున్న పేదలందరికీ పట్టాలిచ్చి ఇంటి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.10 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ. ఐదున్నర లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్ రమ, సహాయ కార్యదర్శి శ్రీకాంత్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి ప్రసాద్, బొప్పని పద్మ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, సిఐటియు రాష్ట్ర నాయకులు పాలడుగు సుధాకర్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రాగిరి ఆంజనేయులు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారానికి సమరశీల పోరాటం..

- అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి
- నిజామాబాద్‌కు చేరుకున్న జీపు జాతా



నవతెలంగాణ-కంఠేశ్వర్/ఆర్మూర్

ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించకపోతే సమరశీల పోరాటమే మార్గమని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి అన్నారు. యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్రవ్యాప్త జీపు జాతా సోమవారం నిజామాబాద్ నగరానికి చేరుకుంది. ఈ సందర్భంగా ధర్నాచౌక్‌లో జరిగిన సభలో పి.జయలక్ష్మి మాట్లాడుతూ.. ఐసీడీఎస్ రక్షణ, అంగన్వాడీ ఉద్యోగులకు కనీస వేతనం రూ.26 వేల సాధన, 45వ ఇండియన్ లేబర్ ఆర్గనైజేషన్ సిఫార్సుల ప్రకారం పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత.. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలు జరపాలని, నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 16 నుంచి 30 వరకు రాష్ట్ర వ్యాప్త జీపు జాతా చేపట్టినట్టు తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం కోసం ఉద్యమానికి సన్నద్ధం చేయనున్నట్టు చెప్పారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఐసీడీఎస్‌కు ప్రతి సంవత్సరం బడ్జెట్లో కోత విధిస్తూ కనీస వేతనాలు అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. నూతన జాతీయ విద్యా విధానం వల్ల ఉద్యోగ భద్రతకే ముప్పు తెచ్చే పద్ధతుల్లో సిఫార్సులు తీసుకొస్తుందన్నారు. వీటిని ఉపసంహరించుకోవాలని, బడ్జెట్లో నిధులను పెంచాలని డిమాండ్ చేశారు. అనేక సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న అంగన్వాడీ ఉద్యోగులపై పనిభారం పెంచుతూ నిత్యం నరకయాతన పెడుతున్నారని, వేతనాలు మాత్రం సరిపడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు నిత్యావసర సరుకుల ధరలు, పెట్రోల్, డీజిల్ వంట గ్యాస్ ధరలు పెంచారని, మరోవైపు కేంద్ర ప్రభుత్వం 2018లో పెంచిన వేతనాలు అమలు జరపకుండా నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని అన్నారు. 2022లో దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు అంగన్వాడీ ఉద్యోగులకు 1972 చట్టం ప్రకారం వేతనాలు చెల్లించాలని తెలియజేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వాలు కూడా అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో ఉన్న ఖాళీ పోస్టుల భర్తీ చేపట్టలేదని, 2017 నుంచి టీఏ, డీఏలు చెల్లించడం లేదని, ఆన్‌లైన్‌లో అనేక యాప్‌లను పెట్టి పనిభారాన్ని పెంచిందని తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి సమస్యలను పరిష్కరించకుంటే దేశవ్యాప్తంగా అంగన్వాడీ ఉద్యోగులు పెద్దఎత్తున పోరాటాలకు సిద్ధపడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి సునీత, జిల్లా గౌరవ అధ్యక్షులు ఎ.రమేష్ బాబు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దేవగంగు, పి.స్వర్ణ, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్, నాయకులు పి.చంద్రకళ, మంగాదేవి, శివరాజమ్మ, పి.వాణి. రాజ సులోచన, సూర్య కళ, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

సంపాదకీయం

మద్దతు మోసం

'ఇచ్చింది కొసరంత..ప్రచారం బారెడంత' అన్న రీతిలో ఉంది కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీరు. ఎన్నికల సమయం కావడంతో రైతుల పట్ల ఎక్కడలేని ప్రేమను ఒలకబోస్తూ తమ నటనా కౌశల్యంతో రైతులకు దగ్గరయ్యేందుకు కుటిలయత్నాలను ప్రదర్శిస్తోంది. మూడు సాగుచట్టాల

> కాంగ్రెస్ కంటే గొప్పగా రైతులకు న్యాయం చేస్తామని, రెట్టింపు ఆదాయం కల్పిస్తామని, స్వామినాథన్ సిఫార్సులను అమలు చేస్తామని, మంచి రోజులు కల్పిస్తామని నమ్మబలికిన మోడీ ప్రభుత్వం ఇన్నేండ్ల తర్వాత వారికోసం చేసిందేమిటంటే వెనుక్కుచూసుకోవాల్సిన పరిస్థితి. అయితే నిర్ణయించిన ధరల ప్రకారం కూడా కొనుగోళ్లు జరగడం లేదు. సేకరణపై కేంద్రం చేతులెత్తేసింది. ప్రభుత్వరంగ సంస్థలతో కొనుగోలు చేయించినా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు మద్దతు ధరను ఇవ్వడం లేదు. కేరళ ప్రభుత్వం మాత్రమే రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తమ వంతు సహాయం చేస్తోంది.

రద్దుపై ఏడాదిపాటు రైతులు ఆందోళన చేస్తే ప్రధాని మోడీ వాటిని వెనక్కు తీసుకోవడం మినహా ఇప్పటివరకు వారికి చేసిందేమీ లేదు. మద్దతు ధరకు చట్టబద్ధత ప్రస్తావన లేదు. తాజాగా 14రకాల పంటలకు కనీస మద్దతు ధరలను ప్రకటిస్తూ కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని గొప్పగా చెప్పుకుంటున్నారు. ప్రధాని మోడీ అయితే ఉబ్బితబ్బిబ్బిపోతున్నారు. పెంచిన ఈ కొద్దిపాటి మద్దతుతోనే తమ పంట ఉత్పత్తులకు రైతులు సరైన ధరలు పొంది మరింత బలోపేతమవుతారని మోడీ ట్వీట్ చేయడం మహావిడ్డూరంగా ఉంది. పైగా తొమ్మిదేండ్ల పాలనలో ఇదొక రికార్డు అని కామెంట్ చేయడం కొసమెరుపు. ఇవి ద్రవ్యోల్బణం తగ్గించేందుకు తోడ్పడుతాయని కూడా కొంతమంది ఆర్థికవేత్తలు పొగిడేస్తున్నారు. నిజంగా రైతు మోములో సంతోషం వెల్లివిరిసేటట్టు ఈ ధరలతో వారికి కేంద్రం భరోసా కల్పిస్తుందా? అంటే .. ఎన్నికల సీజన్ కావడంతో ఇదంతా కేవలం రైతులను దగ్గర చేసుకునే ప్రయత్నమే తప్ప మరొకటి కాదని తెలుస్తోంది. ఒకరకంగా ఇది రైతును మోసం చేయడమే. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులకు అనుగుణంగా ఉత్పత్తి వ్యయాన్ని (పెట్టుబడులు, శారీరక శ్రమ) మొత్తంగా పరిగణనలోకి తీసుకుని దానికి అదనంగా 50శాతం కలిపి కనీస మద్దతు ధరను ఇస్తామని అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీని ఇప్పటికీ నిలబెట్టుకోలేని ప్రధాని, అన్నదాత కోసం ఏదో చేస్తారని ఆశించడం అత్యాశే అవుతుంది.


మోడీ ప్రభుత్వం 2023-24 ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధరలను వెల్లడించింది. ఈ సారి ఎన్నికల కాలం కావడంతో, కూలీలు, యంత్రాలు, పశువులపై పెట్టిన ఖర్చు, విత్తనాలు, ఎరువులు, సాగునీటికై చేసిన ఖర్చు, పెట్టుబడి మీద వడ్డీ, కౌలు, రైతు, కుటుంబం చేసే శ్రమ విలువను పరిగణలోకి తీసుకుని ధరలను నిర్ణయిస్తారని చర్చ జరిగింది. కానీ అవేమీ గాకుండా జాతీయస్థాయిలో పంట సాగయ్యే సగటు ఖర్చులనే పరిగణలోకి తీసుకుని చేతులు దులుపుకుంది. ఈమాత్రానికే కేంద్రం పెద్దలు జబ్బలు చరుచుకోవడం విడ్డూరం. నిజానికి వీరు నిర్ణయించిన కనీస మద్దతు ధర రైతులకు తీవ్ర నిరాశ మిగిల్చింది. వరి సాధారణం రకం



కనీస మద్దతు ధర క్వింటాల్‌కు రూ.2,183. ఏ గ్రేడ్ రకం రూ.2,203... గతం కంటే ఈ సారి మద్దతు ధర రూ.143లు అదనంగా పెరిగింది. పత్తి రూ.6,020 నుంచి రూ.7,020 (పెరుగుదల 540 నుంచి 640), సోయాబీన్ రూ.4,600 (పెరుగుదల 340), వేరుశనగ రూ.6377 (పెరుగుదల 527), కంది రూ.7000 (పెరుగుదల 400), మినుములు రూ.6950 (పెరుగుదల 350) ఇలా ఒక్కొక్క పంటకు ధరను ఖరారు చేశారు. 2014-15లో ఏ గ్రేడ్ వరి మద్దతు ధర రూ.1,400 ఉంటే, ఈ సారి ఖరీఫ్(2023-24)లో రూ.2,203కు అంటే రూ.803 పెంచినట్టు మోడీ సర్కార్ చెప్పుకుంటున్నది. సగటున వార్షిక పెంపుదల 5.7శాతం. కాంగ్రెస్ పాలనతో బేరీజు వేసుకుంటే ఈ పెరుగుదల ఏమంత గొప్పగా లేదు. ఒకశాతం మాత్రమే అదనం. పత్తి ధర విషయంలోనూ భారీగా ధర పెరిగినట్టు చూపుతున్నా పెరుగుదల చాలా తక్కువ. జాతీయస్థాయిలో సగటు లెక్కల ఆధారంగా మద్దతు ధరలను ఖరారు చేశామని కేంద్రం చెబుతోంది. రాష్ట్రాల వారీగా సాగు ఖర్చులను పరిగణలోకి తీసుకోకుండా ఎన్ని చెప్పినా ఉపయోగం లేదన్నది వాస్తవం. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, బీహార్, కర్నాటక, కేరళ, పంజాబ్, తమిళనాడు, తదితర రాష్ట్రాల్లో పెట్టుబడులు అధికంగా ఉంటాయి. ఎక్కువ ఖర్చు ఉన్న చోట రైతుల నష్టాన్ని ఎవరు భరించాలన్నది రైతుసంఘాల ప్రశ్న. పెట్టుబడి ఖర్చుల్లో కనీసం మూడోవంతైనా లేకుండా మద్దతు ధరలు నిర్ణయించడం సరికాదు. కాంగ్రెస్ కంటే గొప్పగా రైతులకు న్యాయం చేస్తామని, రెట్టింపు ఆదాయం కల్పిస్తామని, స్వామినాథన్ సిఫార్సులను అమలు చేస్తామని, మంచి రోజులు కల్పిస్తామని నమ్మబలికిన మోడీ ప్రభుత్వం ఇన్నేండ్ల తర్వాత వారికోసం చేసిందేమిటంటే వెనుక్కుచూసుకోవాల్సిన పరిస్థితి. అయితే నిర్ణయించిన ధరల ప్రకారం కూడా కొనుగోళ్లు జరగడం లేదు. సేకరణపై కేంద్రం చేతులెత్తేసింది. ప్రభుత్వరంగ సంస్థలతో కొనుగోలు చేయించినా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు మద్దతు ధరను ఇవ్వడం లేదు. కేరళ ప్రభుత్వం మాత్రమే రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తమ వంతు సహాయం చేస్తోంది. మద్దతు ధరల ప్రకారం కొనుగోళ్లు జరిగేలా కేంద్రప్రభుత్వం చట్టబద్ధత కల్పించినప్పుడే రైతుల్లో ఆత్మవిశ్వాసం నింపినట్టు అవుతుంది. మోసం చేయాలని చూస్తే రైతుల తిరుగుబాటు ఖాయం.

ఆర్థికవృద్ధి కోసం ఎగుమతులపై ఆధారపడితే...

ముందు శ్రీలంక, తర్వాత పాకిస్థాన్, తాజాగా తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్న మరో పొరుగుదేశం బంగ్లాదేశ్. తాజాగా ఐఎంఎఫ్ నుండి బంగ్లాదేశ్ 450కోట్ల డాలర్ల రుణాన్ని అర్థించింది. ఇది గాక, ఇప్పటికే ప్రపంచ బ్యాంక్ నుండి 100కోట్ల డాలర్లను, రుణదాతలుగా ఉండే దేశాలనుండి, ఏజెన్సీల నుండి 250-300 కోట్ల డాలర్లను రుణంగా కోరుతోంది. ప్రస్తుతం బంగ్లాదేశ్ వాణిజ్యలోటు రోజురోజుకూ పెరిగిపోతోంది. విదేశీ మారక నిల్వలు తరిగిపోతున్నాయి. కరెన్సీ విలువ పడిపోతోంది. ద్రవ్యోల్బణం రికార్డు స్థాయిలో ఉంది. ఇంధన రంగంలో ఎదుర్కొంటున్న తీవ్ర సంక్షోభం ఫలితంగా భారీస్థాయిలో విద్యుత్ కోతలు అమలు జరుగుతున్నాయి. అయినప్పటికీ ప్రభుత్వం బింకంగా, పెద్ద ఇబ్బందులేమీ లేనట్టు పైకి వ్యవహరిస్తోంది.



ప్రభాత్ పట్నాయక్

కొద్ది నెలల క్రితం వరకూ అందరూ బంగ్లాదేశ్ ఆర్థిక విజయగాథల గురించి గొప్పగా చెబుతూవచ్చారు. ఆ ప్రచారాన్ని ప్రస్తుత పరిణామాలు పరిహసిస్తున్నాయి. స్త్రీలలో అక్షరాస్యత 73శాతానికి చేరిందని, 1971లో పాకిస్థాన్ నుండి విడిపోయినప్పుడు ఎంత శాతం శిశు మరణాలు ఉండేవో, వాటిలో సగానికి ఇప్పుడు తగ్గిపోయాయని, మానవాభివృద్ధి సూచికలో ఇండియా కన్నా, పాకిస్థాన్, మరికొన్ని దేశాల కన్నా బంగ్లాదేశ్ ముందుందని నివేదికలు వెల్లడించాయి. ఈ అభివృద్ధి వాస్తవంగా చెప్పుకోదగ్గదే. చాలా మంది దీనిని ఒక ఆర్థిక అద్భుతంగా అభివర్ణించారు. బంగ్లాదేశ్ స్వతంత్రం సాధించిననాటికి అది చాలా బలహీనమైన ఆర్థిక వ్యవస్థగా ఉఉండేది. అటువంటిది తన పొరుగుదేశాల కన్నా వేగంగా అభివృద్ధి సాధించగలగడం నిజంగానే గొప్ప విషయం. అటువంటిది ఇప్పుడు ఆ దేశం ఉన్నట్టుండి ఇలా ఆర్థిక చిక్కుల్లో కూరుకుపోవడం చాలామందిని ఆశ్చర్యపరుస్తోంది.

> ఎగుమతులను బాగా పెంచడం ద్వారా వృద్ధి సాధించాలనే దేశాలలో రెండు తరహాలవి ఉన్నాయి. వాటి మధ్య తేడాను మనం చూడగలగాలి. మొదటి తరహా దేశాలు ఒక క్రమ పద్ధతిలో తమ ఎగుమతులను పెంచుకుంటూ ఆ క్రమంలో వాణిజ్య చెల్లింపు ఖాతాలో మిగులు సాధించి తమ విదేశీ మారకపు నిల్వలను భారీగా పెంచుకుంటాయి. ఈ తరహా దేశాలకు ప్రధాన ఉదాహరణ చైనా. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఎటువంటి ప్రతికూల పరిణామాలు వచ్చినా, ఆ ప్రభావం వలన ఆ దేశపు విదేశీ వాణిజ్య ఖాతాలో ఉన్న మిగులు కొంతమేరకు తగ్గుతుందే తప్ప అంతకు మించి ఆ దేశపు ఆర్థిక వ్యవస్థ ఎటువంటి ఆర్థిక సంక్షోభంలోనూ చిక్కుపడిపోదు.

శ్రీలంక విషయంలో చెప్పినట్టుగానే, ఇక్కడ కూడా ఈ పరిస్థితికి అవినీతి పెరిగిపోవడమే కారణం అని వ్యాఖ్యానించడం జరుగుతోంది. అవినీతి ఎక్కడైనా ఖండించవలసినదే, బంగ్లాదేశ్ ప్రస్తుత పరిస్థితికి అవినీతే కారణం అని చెప్పడం తేలికే. కాని అది అసలు కారణం కాదు. మరికొందరు చెపుతున్నది ఇలా ఉంది... ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో చాలా సరుకుల అంతర్జాతీయ ధరలు పెరిగిపోయాయని, అందువలన బంగ్లాదేశ్ దిగుమతి చేసుకునే సరుకులకు చెల్లించవలసిన మొత్తం పెరిగిపోయి, అందుకవసరమైన విదేశీ మారకపు నిల్వలు కాస్తా కరిగిపోయాయని వారంటున్నారు. మరోవైపు బంగ్లాదేశ్ ఎక్కువగా తన దేశ అవసరాలకోసం దిగుమతులపై ఆధారపడుతుందని, ఇప్పుడు ఆ దిగుమతులు చేసుకునే శక్తి సన్నగిల్లడంతో దేశంలో సరుకుల ధరలు పెరిగిపోయి ద్రవ్యోల్బణానికి దారి తీసిందని, విదేశీ కరెన్సీ నిల్వలు తరిగిపోయినందువలన బంగ్లాదేశ్ కరెన్సీ మారకపు విలువ తగ్గిపోయిందని, ఆ విధంగా పడిపోకుండా ఉండడానికి చేసిన ప్రయత్నాలు ఫలితాన్నివ్వలేదని వారు వివరిస్తున్నారు. ఈ వివరణలో ఒక లోపం ఉంది. ఇది కేవలం దిగుమతులపైనే తన ఫోకస్ అంతటినీ పెట్టింది. బంగ్లాదేశ్ నుండి జరిగే ఎగుమతుల్లో 83శాతం రెడీమేడ్ దుస్తులదే. ఇప్పుడు దాని ద్వారా వచ్చే ఆదాయం తగ్గిపోయింది. ఈ విషయాన్ని పై వివరణ పరిగణనలోకి తీసుకోలేదు.

కొందరు బంగ్లాదేశీ ఆర్థికవేత్తలు తమ ప్రభుత్వం అనుసరించిన ద్రవ్య విధానమే ఈ దుస్థితికి కారణం అని నిందిస్తున్నారు. వారి వాదన ఇలా ఉంది... బంగ్లాదేశ్ ప్రభుత్వం తన వడ్డీ రేట్లను ఎప్పటికప్పుడు పెంచకుండా స్థిరంగా చాలాకాలం కొనసాగించింది. ఒకవేళ వడ్డీరేట్లను వెంటవెంటనే పెంచివుంటే విదేశాలనుండి ప్రయివేటు ద్రవ్య పెట్టుబడులు ఎక్కువగా దేశంలోకి వచ్చివుండేవి. వాటి తోడ్పాటుతో విదేశీ చెల్లింపులలోటు ఏర్పడకుండా చూసుకోవడం సాధ్యం అయివుండేది. అప్పుడు బంగ్లాదేశ్ కరెన్సీ మారకపు రేటు కూడా పడిపోకుండా నిలదొక్కుకోగలిగేది. కరెన్సీ మారకపు రేటు పడిపోయినందువలన ఇప్పుడు విదేశీ పెట్టుబడులు రాకుండా నిలిచిపోయిన పరిస్థితి అప్పుడు ఏర్పడేది కాదు.


అయితే ఈ వాదన కూడా పైపై పరిశీలనతో చేసినదే. బంగ్లాదేశ్ వృద్ధి సాధించడం కోసం అనుసరించిన వ్యూహంలోనే అసలు లోపం ఉంది. నయా ఉదారవాద కాలంలో చాలా ఇతర దేశాల మాదిరిగానే బంగ్లాదేశ్ కూడా ఎగుమతులను బాగా పెంచడం ద్వారా వృద్ధి సాధించాలనే వ్యూహాన్ని చేపట్టింది.

దాదాపు ఒక అర్ధ శతాబ్దం కాలంగా ఆర్థిక వేత్తల మధ్య చర్చల్లో ఎగుమతులపై ఆధారపడి అభివృద్ధి సాధించాలనే వ్యూహం వెనుక విజ్ఞత ఏమిటన్న చర్చ ఒక భాగంగా ఉంది. తూర్పు ఆసియా దేశాలు సాధించిన "అద్భుతం"తో పోల్చితే భారతదేశంలో వృద్ధి చాలా మందకొడిగా ఉందంటూ పోలిక తెచ్చి ఆ విధంగా వృద్ధిరేటులో భారత్ వెనకబడిపోడానికి కారణం అది "లోలోపలికి ముడుచుకుపోయే దృష్టి"తో వ్యవహరించడమే అని ప్రపంచబ్యాంక్ విమర్శిస్తూ వచ్చింది. అయితే వాస్తవ జీవితంలో ముఖ్యమైన పాత్ర పోషించే ఒకానొక అంశాన్ని ఈ చర్చ పూర్తిగా విస్మరించింది.

ఒక దేశపు ఆర్థిక వ్యవస్థలో ఉండే మొత్తం డిమాండ్‌లో రకరకాల ఖర్చులు అంతర్భాగంగా ఉంటాయి. వీటిలో కొన్ని స్వయంప్రతిపత్తితో అంటే ఇతర అంశాలమీద ఆధారపడ కుండా, మరికొన్ని ఆ మొత్తం డిమాండ్ ఏ వేగంతో పెరుగుతోంది అన్న అంశంమీద ఆధారపడి ఉంటాయి. ఎగుమతులు, ప్రభుత్వ వ్యయం - ఈ రెండూ స్వయం ప్రతిపత్తి కలిగిన ప్రధాన ఖర్చులు. ప్రజల వినిమయ ఖర్చు వారివారి ఆదాయాల స్థాయిని బట్టి ఉంటుంది. (ఒక్కోసారి అందుకు భిన్నంగా ప్రజల వినిమయం కూడా స్వయం ప్రతిపత్తితో వ్యవహరించే సందర్భాలు ఉంటాయి. ఉదాహరణకు: చాలాకాలంగా మార్కెట్‌లో లభించని సరుకు ఉన్నట్టుండి దొరకడం మొదలైతే ప్రజలు ఆ సరుకును తమ తమ ఆదాయాలతో నిమిత్తం లేకుండా కూడా కొంటారు.)

ఒక ఆర్థిక వ్యవస్థలో డిమాండ్ పెరిగినప్పుడే ఆ మేరకు ఉత్పత్తి కూడా పెరుగుతుంది. అప్పుడే ఆ ఆర్థిక వ్యవస్థ వృద్ధి సాధిస్తుంది. అందుచేత డిమాండ్‌ను పెంచాలంటే స్వయం ప్రతిపత్తి కలిగిన అంశాలమీద దృష్టి పెంచాలి. (అంటే ఎగుమతులను పెంచడం, ప్రభుత్వ వ్యయాన్ని పెంచడం). ప్రస్తుత నయా ఉదారవాద వ్యవస్థలో దేశాల హద్దుల్ని స్వేచ్ఛగా దాటి ద్రవ్య పెట్టుబడులు ప్రవహించే పరిస్థితి ఉంది. ఆ పెట్టుబడుల ప్రవాహం ఆగిపోకుండా ఉండాలంటే ఏ దేశమైనా ఒకానొక స్థాయిని మించి తన బడ్జెట్‌లో ద్రవ్యలోటును పెరగనివ్వకూడదు. అదే సమయంలో ఆ విధానాల ఒత్తిడి కారణంగా తన దేశంలో సంపన్నులపై పన్నులను పెంచేందుకు ఏ ప్రభుత్వమూ సిద్ధం కాదు. అందువలన ప్రభుత్వ వ్యయాన్ని పెంచే అవకాశాలు పరిమితం అయిపోయాయి. ఇక వృద్ధి సాధించాలంటే ఎగుమతులను పెంచడం ఒక్కటే మార్గం. నయా ఉదారవాద వ్యవస్థలో ఆర్థిక వృద్ధి ప్రధానంగా ఎగుమతులపైన ఆధారపడి జరుగుతుంది. ఇలా ఎగుమతులపై ఎక్కువగా దృష్టి పెట్టి ఏదైనా దేశం వృద్ధిసాధించవచ్చు. కాని ఏదేశానికైనా వృద్ధిని కొనసాగించే విషయంలో ప్రభుత్వం పోషించే పాత్ర ఇరుసులాగా పని చేస్తుంది. తూర్పు ఆసియా దేశాల ప్రభుత్వాలు అటువంటి పాత్రనే పోషించాయని కొందరు వాదిస్తుంటారు కూడా.

ఎగుమతులను బాగా పెంచడం ద్వారా వృద్ధి సాధించాలనే దేశాలలో రెండు తరహాలవి ఉన్నాయి. వాటి మధ్య తేడాను మనం చూడగలగాలి. మొదటి తరహా దేశాలు ఒక క్రమ పద్ధతిలో తమ ఎగుమతులను పెంచుకుంటూ ఆ క్రమంలో వాణిజ్య చెల్లింపు ఖాతాలో మిగులు సాధించి తమ విదేశీ మారకపు నిల్వలను భారీగా పెంచుకుంటాయి. ఈ తరహా దేశాలకు ప్రధాన ఉదాహరణ చైనా. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఎటువంటి ప్రతికూల పరిణామాలు వచ్చినా, ఆ ప్రభావం వలన ఆ దేశపు విదేశీ వాణిజ్య ఖాతాలో ఉన్న మిగులు కొంతమేరకు తగ్గుతుందే తప్ప అంతకు మించి ఆ దేశపు ఆర్థిక వ్యవస్థ ఎటువంటి ఆర్థిక సంక్షోభంలోనూ



చిక్కుపడిపోదు.

అయితే, చాలా దేశాలు రెండో తరహాకు చెందుతాయి. ఈ దేశాల విదేశీ వాణిజ్య చెల్లింపుల ఖాతాలో ఎప్పుడూ లోటు కొనసాగుతూనే ఉంటుంది తప్ప మిగులు ఉండదు. ఆ లోటును ప్రయివేటు ద్రవ్య పెట్టుబడి ప్రవాహాల సహాయంతో పూడ్చుకుంటూ ఉంటాయి. వాటివద్ద విదేశీ మారకపు నిల్వలు ఉంటాయి. అయితే అవి ప్రధానంగా రుణాల ద్వారా సమకూర్చుకున్నవే. భారతదేశం ఈ కోవకే చెందుతుంది. దక్షిణాసియా దేశాలలో చాలా భాగం, మూడో ప్రపంచదేశాలలో చాలా భాగం ఈ కోవకే చెందుతాయి.

ఈ తరహా దేశాలలో విదేశీ వాణిజ్య చెల్లింపుల ఖాతాలో లోటు ఒక్కోసారి వేరే వేరే కారణాల వలన పెరిగిపోవచ్చు. అది కరోనా కాలంలో టూరిస్టులు తగ్గిపోయినందువలన విదేశీ మారకపు ఆదాయం పడిపోవడం వంటిది కావచ్చు. (శ్రీలంకలో జరిగినట్టు) లేదా ఉక్రెయిన్ యుద్ధం కారణంగా దిగుమతుల ధరలు పెరిగిపోయి లోటు పెరిగిపోవచ్చు. లేదా, ప్రపంచవ్యాప్త ఆర్థిక మాంద్యం కారణంగా ఎగుమతులు తగ్గిపోయి దాని ఫలితంగా లోటు పెరిగిపోవచ్చు. (బంగ్లాదేశ్‌లో ఈ రెండు కారణాలూ ప్రభావాన్ని చూపాయి) ఇటువంటి సమయాల్లో ఆ లోటును పూడ్చడానికి ప్రయివేటు ద్రవ్య పెట్టుబడి ప్రవాహాలు బాగా అవసరం అవుతాయి. కాని సరిగ్గా అటువంటి సమయాల్లోనే ఆ ప్రయివేటు ద్రవ్య పెట్టుబడి లోటును పూడ్చేబదులు దేశాన్ని వదిలిపెట్టి బయటకు పోతుంది. దానివలన ఆ లోటు మరింత పెరగుతుంది. దేశం సంక్షోభంలో పడుతుంది.

ప్రయివేటు ద్రవ్య పెట్టుబడికి తన స్వంత లాభాలే

> నిజానికి విదేశీ చెల్లింపులలో లోటు పెరగడం అనేది మొదట చాలా స్వల్ప మోతాదులోనే ఉంటుంది. అది ఉన్నట్టుండి ఒక్కసారి అమాంతం భారీ లోటుగా పెరిగిపోవడం అనేది ప్రయివేటు ద్రవ్య పెట్టుబడి పుణ్యమే. ఉన్నట్టుండి ప్రయివేటు ద్రవ్య పెట్టుబడి ఆ దేశం నుండి ఉడాయించగానే విదేశీ చెల్లింపుల లోటు అమాంతం విపరీతంగా పెరిగిపోయి దానినుండి బయటపడడానికి ఆ దేశ ప్రభుత్వం ఐఎంఎఫ్ ధృతరాష్ట్ర కౌగిలిలో చిక్కుకుపోతుంది. ఆర్థిక వృద్ధిలో అద్భుతాలు సాధించిన దేశాలు ఉన్నట్టుండి బిచ్చమెత్తుకునే స్థితికి దిగజారిపోవడం ఇందువలనే జరుగుతుంది.

ముఖ్యం. ఏ దేశం ఏమవుతుందోనన్న ఆందోళన దానికేమీ ఉండదు. ఒక దేశంలో స్థానిక కరెన్సీ విలువ పడిపోతే అక్కడ తమకు వచ్చే లాభాల విలువ కూడా తగ్గుతుంది గనుక ఆ ప్రయివేటు పెట్టుబడి అక్కడినుండి బయటకు పోడానికే సిద్ధపడుతుంది. అప్పుడు విదేశీమారకపు లోటు మరింత తీవ్ర సమస్యగా ఆ దేశానికి మారుతుంది. అటువంటి పరిస్థితుల్లో కూడా నయా

ఉదారవాదులు, స్వేచ్ఛామార్కెట్ వాదులు చెప్పినట్టు పరిస్థితులను మార్కెట్ శక్తులకే విడిచిపెడితే ఇక ఆ దేశంలో పరిస్థితి ఎన్నటికీ మామూలు స్థితికి రాదు. అప్పుడే ఆ దేశాల ప్రభుత్వాలు ఐఎంఎఫ్ వంటి సంస్థలను ఆశ్రయిస్తాయి. అక్కడినుండి లభించే రుణంతో విదేశీ చెల్లింపుల లోటు సమస్యను అధిగమించవచ్చునన్న అంచనాలు ఏర్పడగానే ప్రయివేటు ద్రవ్య పెట్టుబడి అక్కడినుండి బయటకు పోవాలన్న ప్రయత్నాన్ని విరమించుకుంటుంది. ఎందుకంటే ఆ రుణం తోడ్పాటుతో ఆ దేశపు కరెన్సీ మారకపు రేటు పడిపోకుండా నిలబడుతుంది అన్న అంచనాకి వస్తుంది. అయితే అ రుణానికి బదులుగా ఐఎంఎఫ్ చాలా భారీ మూల్యాన్నే కోరుతుంది. సంక్షేమ కార్యక్రమాలకి చేసే ఖర్చు తగ్గించాలని, ప్రజా పంపిణీ వ్యవస్థను ఎత్తివేయాలని, ప్రభుత్వ రంగ ఆస్తులను విదేశీయులకు అప్పగించాలని - ఇలా ఉంటాయి ఐఎం ఎఫ్ షరతులు.

నిజానికి విదేశీ చెల్లింపులలో లోటు పెరగడం అనేది మొదట చాలా స్వల్ప మోతాదులోనే ఉంటుంది. అది ఉన్నట్టుండి ఒక్కసారి అమాంతం భారీ లోటుగా పెరిగిపోవడం అనేది ప్రయివేటు ద్రవ్య పెట్టుబడి పుణ్యమే. ఉన్నట్టుండి ప్రయివేటు ద్రవ్య పెట్టుబడి ఆ దేశం నుండి ఉడాయించగానే విదేశీ చెల్లింపుల లోటు అమాంతం విపరీతంగా పెరిగిపోయి దానినుండి బయటపడడానికి ఆ దేశ ప్రభుత్వం ఐఎంఎఫ్ ధృతరాష్ట్ర కౌగిలిలో చిక్కుకుపోతుంది. ఆర్థిక వృద్ధిలో అద్భుతాలు సాధించిన దేశాలు ఉన్నట్టుండి బిచ్చమెత్తుకునే స్థితికి దిగజారిపోవడం ఇందువలనే జరుగుతుంది. ఎగుమతులమీద ఆధారపడి సాధించే ఆర్థిక వృద్ధి పైకి ఒక విజయంలా కనిపించినా, ఒక్క దెబ్బకి అదంతా మటుమాయం అయిపోయే ప్రమాదం ఉంది. ఎందుకంటే, ఆ వృద్ధి అంతా అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి దయ మీద ఆధారపడి ఉంటుంది. ఆ ద్రవ్య పెట్టుబడి దురాశకే ఆ వృద్ధి కాస్తా బలైపోతుంది కూడా.

రెండు ప్రపంచ యుద్ధాల నడుమ కాలంలో వచ్చిన అనుభవాలతో ఎగుమతులపై ఆధారపడి ఆర్థికవృద్ధి సాధించాలన్న వ్యూహాన్ని చాలా దేశాలు విడిచిపెట్టాయి. నయా ఉదారవాద విధానాలు ముందుకొచ్చాక ఆ నాడు విడిచిపెట్టిన వ్యూహమే మళ్ళీ ముందుకొచ్చింది. ఇప్పుడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మరొకసారి సంక్షోభంలో చిక్కుకుంది. అందుచేత ఈ వ్యూహానికి కాలం చెల్లే సమయం దగ్గరపడింది.

(స్వేచ్ఛానుసరణ)

రిపోర్టర్స్ డైరీ

ఇనుప గుగ్గిళ్లు...

తెలుగు రాష్ట్రాలు కళలకు పుట్టినిండ్లు. ఇక్కడ కవులు, కళాకారులు, సాహితీవేత్తలకు కొదవ లేదు. ఆనాటి ఆదికవి నన్నయ భట్టారకుడి నుండి మొన్నటి నన్నె చోడుడు, నిన్నటి సినారే, నేటి సుద్దాల అశోక్ తేజ, చంద్రబోస్ వరకూ వేలాది మంది కవులు, రచయితలు తమ కావ్యాలు, రచనలు, పాటలతో తెలుగు భాషను సుసంపన్నం చేశారు. తద్వారా భాషాభిమానులను వారు సాహిత్యామృతంలో ఓలలాడించారు. ప్రస్తుత యువకవుల్లో కూడా పలువురు నిశిత పరిశీలన, లోతైన అధ్యయనం చేసి రాస్తున్న కవితలు, సంకలనాలు కూడా అబ్బురపరుస్తున్నాయి. ఇదే సమయంలో 'నేను కవిని కానన్న వాణ్ని కత్తితో పొడుస్తాను... రచయితను కానన్న వాణ్ని రాయెత్తి కొడతాను...' అనే తరహాలో అనేక మంది కవిగా అనిపించుకోవటమే.. పత్రికల్లో తమ ఫొటోలు, వార్తలు రావటమే లక్ష్యంగా టన్నుల కొద్ది 'ఇనుప గుగ్గిళ్ల'ను వండి వడ్డించి శ్రోతల మీదికి, వీక్షకుల మీదికి వదులుతున్నారు. దీంతో వాటిని విన్న వాళ్లకు, ఆ 'మహత్తర కవితా గానాన్ని' కళ్లారా చూసిన వాళ్లకు ఒక చెవిలోంచి రక్తం, మరో చెవిలోంచి చీము కారి... సొమ్మసిల్లి పడిపోతున్నారనేది పెద్దపెద్ద కవులే చెబుతున్న మాట. మండలాలు, జిల్లాల్లోనే కాదు, హైదరాబాద్‌లో పేరెన్నికగన్న పెద్ద పెద్ద ఆడిటోరియాల్లోనూ ఇదే పరిస్థితి కనబడుతోందని వారు వాపోతున్నారు. ఇంకోవైపు 'నేను లేస్తే మనిషిని కాదు...' అన్నట్టు సదరు కవి పుంగవులు... మైకు పట్టుకుంటే వదలకుండా అదే పనిగా, వరద ప్రవాహంలా కవితలు దంచి కొడుతుంటే... ఏం చేయాలో అర్థంగాక బిక్కచిక్కిపోతున్నారు అమయాక శ్రోతలు. ఈ క్రమంలో ఇటీవల ఒక కవి సమ్మేళనానికి హాజరైన ముఖ్య అతిథి... అక్కడికి హాజరైన కవుల సంఖ్యను చూసి, బేజారై... 'నాకు ఇప్పుడే ఒక ఫోన్ కాల్ వచ్చింది.. అర్జెంటు పని ఉంది.. మళ్లీ వస్తా....' అంటూ అక్కడి నుంచి చల్లగా జారుకున్నారట. అలా జారుకోవటం ద్వారా తాను బతికిపోయానంటూ చెప్పటంతో అక్కడున్న వారందరూ ఘొల్లుమన్నారు.

-బి.వి.యన్.పద్మరాజు

ఇదేం... సం'దేశం'?

సినిమా అనేది ఒక పెద్ద మాధ్యమం. అది మంచైనా, చెడైనా ప్రజలను అత్యంత ఎక్కువగా ప్రభావితం చేసే శక్తి దానికుంటుంది. ఈ నేపథ్యంలో ఒక సినిమా బాగుందా..? లేదా..? అనే దానిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవటం సహజం. సదరు కథా నాయకుడు లేదా నాయిక, దర్శకుడి అభిమానులు సినిమా గురించి ఒక రకంగా చెబితే... ఆ అభిమానగణంలో లేని వారు మరో రకంగా కామెంట్లు చేస్తుంటారు. తటస్థంగా ఉండే ప్రేక్షకులు సైతం తమదైన అభిప్రాయాన్ని వ్యక్తం చేయటం పరిపాటి. కానీ ఈ మధ్య కాలంలో సినిమాలోని కథాంశం, అందులోని మంచీ, చెడులతో సంబంధం లేకుండా ఒక మతానికి చెందిన దర్శకుడు లేదా హీరో చిత్రమైతే అది బాగున్నా... చెత్తగా ఉందని చెప్పటం, ఒకవేళ బాగోలేకపోయినా తమ మతానికో లేదా వర్గానికో చెందిన వారు తీశారు కాబట్టి... 'ఆహా, ఓహో' అంటూ డబ్బా కొట్టటం చాలా మందికి ఫ్యాషనై పోయింది. మొన్నటి వరకూ ఉత్తర భారతానికే పరిమితమైన ఈ పిచ్చి... ఇప్పుడు దక్షిణాదికి, అందునా తెలంగాణకు పాకటం ఆందోళనాకరం. తాజాగా ఓ పురాణ గాథతో రూపొందిన ఒక అగ్రనటుడి సినిమా బాగోలేదన్నందుకు హైదరాబాద్‌లో ఓ వ్యక్తిని చితకబాదిన ఘటన విస్తుబోయేలా చేసింది. ఇలాంటి చర్యలతో మనం దేశానికి ఎలాంటి సందేశమిస్తున్నామో అర్థం కావటం లేదు.

-కేఎన్ హరి

నీ రాక కోసం...

పై శీర్షిక చూసి, ఇదేదో పాత సినిమాలోని పాటనుకునేరు. ఇది పాట కానే కాదు. ఇప్పుడు తెలంగాణ, ఆంధ్రాలోని జనాలందరూ, ముఖ్యంగా రైతులు ఆకాశం వైపు చూసి... ఇదే రీతిన గుబులైపోతున్నరు. ఈనెల మొదటి వారంలో తొంగి చూడాల్సిన రుతు పవనాలు... ఇప్పటిదాకా రాకుండా ముఖం చాటేశాయి. ఫలితంగా మే నెలకు మించిన ఎండలు జూన్‌లోనూ కొనసాగుతున్నాయి. ఆ కారణంగా విత్తనాలు విత్తాల్సిన అన్నదాతలు... తొలకరి పలకరింపు కోసం కండ్లు కాయలు కాచేలాగా ఎదురు చూస్తున్నారు. ఇకనైనా రుతుపవనాలు తమ దోబూచులాటను ఆపి... కరుణించాలని కోరుకుందాం.

-ఎస్.వెంకన్న

విద్యపై రాష్ట్రాల హక్కులను లాక్కుంటున్న కేంద్రం


దేశ భవిష్యత్తును మార్చే శక్తివంతమైన ఆయుధం విద్య. అలాంటి ప్రాధాన్యత కలిగిన విద్యారంగంలో మార్పులు అవసరమైతే గనుక అనేక చర్చలు జరగాలి. సమావేశాలు నిర్వహించాలి. విద్యావేత్తల సలహాలు తీసుకోవాలి. కానీ అవేమి లేకుండానే 'కరోనా' కాలంలో గుట్టుచప్పుడు కాకుండా ఏకపక్షంగా తీసుకొచ్చింది ఏదైనా ఉందంటే అది 'నూతన జాతీయ విద్యావిధానం'. 2020 జూలై 29న మంత్రిమండలి ఆమోదంతో ఇది అమల్లోకి వచ్చింది. గడచిన 34 సంవత్సరాల కాలంలో ఇది మూడవది. అంతకు ముందు 1968, 1986లో రెండు జాతీయ విద్యావిధానాలు అమలయ్యాయి. ఈ విధానం తీసుకురావడం పట్ల ఎవరికి పెద్దగా భిన్న అభిప్రాయాలు లేకపోవచ్చు కానీ ఈ విద్యావిధానంలోని అంశాల పట్లనే తీవ్ర వ్యతిరేకత కనబడుతున్నది. ఏ రాష్ట్రాన్ని కూడా సంప్రదించకుండా ఏకపక్షంగా ఈ విధానాన్ని తీసుకురావడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దేశ సమగ్రతకు, సుస్థిరతకు, భావితరాల భవిష్యత్తుకు ఫెడరల్ వ్యవస్థ బలమైన పునాది వేస్తుందనేది వాస్తవం. కానీ బీజేపీ ప్రభుత్వ విధానాల వలన ఫెడరల్ వ్యవస్థ బలహీనపడు తోంది. ఇది ఆందోళన కలిగించే అంశం. ఇప్పటికే గవర్నర్ల జోక్యం, స్వతంత్ర సంస్థలతో రాజకీయ కక్ష సాధింపు చర్యలు సమైక్య స్ఫూర్తికి విఘాతం కలిగిస్తున్నాయి. ఉమ్మడి జాబితాలో ఉన్న అం శాలపై కేంద్రమే ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటుంది. దానికి ఉదాహరణ కూడా మన కండ్ల ముందు కనిపిస్తున్నది. అదే 'నూతన జాతీయ విద్యా విధానం'.



ఆర్.ఎల్.మూర్తి
8247672658

నూతన జాతీయ విద్యతో దేశ భవిష్యత్ మారనున్నదని, నవభారత్ నిర్మాణం అవుతుందని గొప్పలు చెపుతున్నా పాలకులకు పార్లమెంట్‌లో ఎందుకు చర్చపెట్టలేదనేది ప్రశ్న?

ఏ కొత్త విద్య విధానం తీసుకొచ్చినా అప్పుడున్న ప్రభుత్వాలు తన అనుకూల అంశాలు దానిలో ఎంతోకొంత ఉంటాయనేది వాస్తవమే. దీనికి భిన్నంగా ఈ నూతన జాతీయ విద్యావిధానం మాత్రం పూర్తిగా రాజ్యాంగం మౌలిక స్వభావానికి విరుద్ధంగా ఉందనేది తేటతెల్లమవుతుంది. రాజ్యాంగం ఉపోద్ఘాతంలో ఉన్న లౌకిక, సామ్యవాద అంశాలనే పరిగణలోకి తీసుకోలేదు. వీటిపై ఇప్పటికే అనేక బీజేపీ పాలిత రాష్ట్రాలలో, విద్యారంగంలో లౌకిక స్ఫూర్తిని దెబ్బతీస్తూ క్లాస్‌రూమ్‌లో మతాల పేరు మీద విద్యార్థుల్లో విభజన తీసుకొచ్చారు. కర్నాటక రాష్ట్రంలో హిజాబ్ ధరించిన అమ్మాయిలు పాఠశాలకు, కళాశాలకు రావొద్దనే ప్రభుత్వ అనాలోచిత నిర్ణయంపై దేశవ్యాప్తంగా ఆందోళనలో జరిగాయి. వీటితోపాటు మైనార్టీ మతస్తులను ద్వేషించాలి అనే విధంగా ప్రశ్నలు కూడా ముందుకొస్తున్నాయి. ఉదాహరణకు గతంలో సీబీఎస్సీ ప్రశ్నపత్రంలో ఒక మసీదును కూల్చడానికి ఎనిమిది మంది కరసేవకులు అవసరమైతే పది మసీదులను కూల్చాలంటే ఎంతమంది కరసేవకులు అవసరమనే ప్రశ్నలు అడిగారు. ఇవి మత విద్వేషాలు రెచ్చగొట్టే అంశాలు కావా? ఇలాంటివి విద్యార్థుల మెదల్లోకి ఎక్కించం ఎంతవరకు సమంజసం? పూర్తిగా సైంటిఫిక్ టెంపర్‌లేని అంశాలకు ప్రాధాన్యతనిస్తూ డార్విన్ జీవపరిణామ సిద్ధాంతం, ప్రజాస్వామ్యం, మొఘల్ పరిపాలనతో పాటు భగత్‌సింగ్, గాంధీజీ, అంబేద్కర్, పూలే, బసవన్న లాంటి మహనీయుల చరిత్రలను కూడా పూర్తిగా తొలగిస్తున్నారు. ఉన్నవాటిలో నూ వక్రీకరణ చేస్తున్నారు. దేశ స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ వాళ్లకు లొంగిపోయిన సావర్కర్ అసలైన స్వాతంత్ర్య యోధుడిగా పాఠ్యాంశాల్లో అతని చరిత్రను పెడుతున్నారు. యోగా, జ్యోతిష్యం, కర్మశాస్త్రం, భూత వైద్య శాస్త్రాలను విశ్వవిద్యాయాల్లో కోర్సులుగా ప్రవేశపెడుతున్నారు.



విద్య అనేది మొదట్లో రాష్ట్రాల పరిధిలో ఉండేది అయితే 1976 సంవత్సరం 42వ రాజ్యాంగ సవరణ ద్వారా విద్యను ఉమ్మడి జాబితాలోకి చేర్చారు. ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యారంగం పట్ల కనీసం రాష్ట్రాలను సంప్ర దించలేదు. కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా అధికార బలంతో సమైక్యస్ఫూర్తిని దెబ్బతీస్తూ తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యావిధానాన్ని తమిళనాడు, కేరళ, పశ్చిమబెంగాల్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ లాంటి రాష్ట్రాలు గట్టిగానే వ్యతి రేకిస్తున్నాయి. ఈ నూతన జాతీయ విద్యావిధానంపై కొన్ని రాష్ట్రాలు ఇప్పటికీ ఏ నిర్ణయాన్ని ప్రకటించలేదు.రేపు ఎన్ ఈపి అమలు చేయని, వ్యతిరేకిస్తున్న రాష్ట్రాలకు నిధుల కోత కూడా విధిస్తారు. స్వయం ప్రతిపత్తితో కూడిన యూజీసీ లాంటి సంస్థలు రేపు ఉండవు గనుక బీజేపీ పాలిత ప్రాంతాల పట్ల చూపే ప్రేమ ఇతర రాష్ట్రాలపై ఉండదనేది స్పష్టం. ఇప్పటికే వివిధ జాతీయ స్థాయి పరీక్షలలో కేవలం హిందీ, ఇంగ్లీషులోనే కాకుండా ప్రాంతీయ స్థాయి భాషలో కూడా పరీక్షలు నిర్వహించాలనే డిమాండ్ ఉంది. కానీ ఎన్ఈపీలో కేవలం హిందీ, సంస్కృతానికి ప్రాధాన్యత ఇచ్చి ఇతర భాషల ప్రాధాన్యతను తగ్గిస్తుంది. దీంతో దక్షిణాది రాష్ట్రాలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుంది.అసలు జాతీయ స్థాయిలో కామన్‌విద్య లేనప్పుడు కామన్ పరీక్షలు ఎలా పెడతారనేది ప్రశ్న. జాతీయస్థాయి పరీక్షలు నిర్వ హిస్తున్న సంస్థ ఎన్‌టీఏ. ఈ సంస్థకు ఎలాంటి శాస్త్రీయత ఉంది అనేది ఆలోచించాలి. రేపు జరగబోయే ప్రతి జాతీయ స్థాయి పరీక్షలను ఎన్‌టీఏ నిర్వహించనున్నది. రేపు రాష్ట్రాలను సంప్రదించకుండానే దేశంలో ఎక్కడైనా పాఠశాలలు కళాశాలలో ఏర్పాటు చేయవచ్చునే నిర్ణయం అమలు చేయనున్నారు. డిగ్రీ కోర్స్ చదవాలంటే కూడా జాతీయ స్థాయిలో ఎన్‌టీఏ నిర్వహించే పరీక్షల్లో అర్హత సాధించే నిర్ణయాలు అమలు కాబోతున్నాయి. కోర్స్ కూడా నాలుగు సంవత్సరాలు చేసే ప్రయత్నం జరుగుతున్నది.

ఇప్పటికే మన చదవులు అంతంతమాత్రమే. ఇలాంటి విధానాలు తీసుకొస్తే గ్రామీణ,పేద వర్గాలు ఉన్నత విద్యకు

> ఇప్పటికే మన చదవులు అంతంతమాత్రమే. ఇలాంటి విధానాలు తీసుకొస్తే గ్రామీణ,పేద వర్గాలు ఉన్నత విద్యకు మరింత దూరమయ్యే అవకాశం ఎక్కువ. దీంతో పాటు యూజీసీ స్థానంలో వస్తున్న హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా, బోర్డ్ ఆఫ్ గవర్నర్ వ్యవస్థలు భవిష్యత్‌లో రాష్ట్రాల మొరను పట్టించుకోవుగాక పట్టించుకోవు. నేషనల్ ఎడ్యుకేషన్ కమిషన్ కమిటీలో రాష్ట్రాల భాగస్వామ్యానికి తగిన ప్రాధాన్యతనూ ఇవ్వదు. విద్యా రంగాన్ని పూర్తిగా తమ కంట్రోల్‌లో పెట్టుకుంటూ దేశ ప్రగతిని నిరోధిస్తుంది. రాష్ట్రాల ప్రాధాన్యతను హరిస్తూ, సమైఖ్య స్ఫూర్తికి గొడ్డలిపెట్టులాంటి ఈ విద్యావిధానానికి వ్యతిరేకంగా రాష్ట్రాలు ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

దూరమయ్యే అవకాశం మరింత ఎక్కువ. దీంతో పాటు యూజీసీ స్థానంలో వస్తున్న హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా, బోర్డ్ ఆఫ్ గవర్నర్ వ్యవస్థలు భవిష్యత్‌లో రాష్ట్రాల మొరను పట్టించుకోవుగాక పట్టించుకోవు. నేషనల్ ఎడ్యుకేషన్ కమిషన్ కమిటీలో రాష్ట్రాల భాగస్వామ్యానికి తగిన ప్రాధాన్యతనూ ఇవ్వదు. విద్యారంగాన్ని పూర్తిగా తమ కంట్రోల్‌లో పెట్టుకుంటూ దేశ ప్రగతిని నిరోధిస్తుంది. రాష్ట్రాల ప్రాధాన్యతను హరిస్తూ, సమైఖ్య స్ఫూర్తికి గొడ్డలిపెట్టులాంటి ఈ విద్యావిధానానికి వ్యతిరేకంగా రాష్ట్రాలు ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

అనుదినం...జనస్వరం
www.praja.khammam@gmail.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఖమ్మం
మంగళవారం 20 జూన్ 2023
5



ఆధునిక యుగంలో ఆటవిక చర్య

చేతబడి పేరుతో చెట్టుకు కట్టేసి కొట్టడం హేయమైన చర్య

కేవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్‌బాబు

నవతెలంగాణ-ఖమ్మం

ఆధునిక యుగంలో మూఢనమ్మకాల పేరుతో దళిత బలహీన వర్గాలపై అత్యంత కిరాతకమైన దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కేవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఖమ్మంలోని మంచికంటి భవనంలో కేవీపీఎస్ జిల్లా కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం కోల్కూర్ గ్రామంలో చేతబడి బాణామతి చేస్తున్నారనే నెపంతో దళిత బలహీన వర్గాలకు చెందిన వారిని గ్రామపంచాయతీ వద్ద తలకిందుల కట్టేసి అత్యంత కిరాతకంగా దాడికి పూనుకొనడాన్ని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ దాడులన్నీ దళితులు బలహీనవర్గాలపైనే జరుగుతున్నాయని, రాష్ట్ర ఉన్నత అధికారులు వెంటనే జోక్యం చేసుకొని బాధితులకు రక్షణ కల్పించాలని, దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ప్రభుత్వం విస్తృతంగా ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని కెవిపిఎస్ డిమాండ్ చేశారు. సమావేశంలో కేవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్, జిల్లా నాయకులు పాపిట్ల సత్యనారాయణ, బొట్ల సాగర్, మిరియాల సారయ్య తదితరులు పాల్గొన్నారు.



రైతులకు పంట నష్ట పరిహారం అందించాలి

రూ.లక్ష లోపు రుణాలు మాఫీ చేయాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం

నవతెలంగాణ - ఎర్రుపాలెం

అకాల వర్షాలకు పంటలు పూర్తిగా దెబ్బతిని రైతులు నష్టపోగా ముఖ్యమంత్రి కేసీఆర్ నష్టపోయిన పంటలు పరిశీలించి పది వేల రూపాయల పంట నష్టపరిహారం అందిస్తానని, రైతులకు పంట నష్టపరిహారం అందించకపోవడం, రైతులకు లక్ష రూపాయల లోపు రుణాలను పూర్తిగా మాఫీ చేయకపోవడంతో ప్రభుత్వంపై రైతులకు వ్యతిరేకత కలుగుతుందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మండల కేంద్రమైన ఎర్రుపాలెం రామిశెట్టి పుల్లయ్య భవనం నందు గామాసు జోగయ్య అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో పొన్నం మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలు దాటినా నేటికీ రైతుల రుణాలు మాఫీ చేయక పోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని అన్నారు. పంట నష్ట పరిహారం అందించకపోవడం రైతులకు ప్రభుత్వంపై అసంతృప్తి కలుగుతుందని తెలిపారు. అటవీ హక్కుల చట్టం ప్రకారం రాష్ట్రంలో 11.6 ఎకరాలలో సాగు చేస్తున్న పోడు రైతులకు హక్కు పత్రాలు ఇవ్వకుండా జాప్యం చేస్తూ నాలుగు లక్షల ఎకరాలకే హక్కు పత్రాలు ఇస్తానని చెప్పటం విడ్డూరంగా ఉందని, అర్హులైన అందరికీ హక్కు పత్రాలు అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య, సగుర్తి సంజీవరావు, ఆంగోతు వెంకటేశ్వర్లు, రామిశెట్టి సురేష్, దేవరకొండ రామకృష్ణ, షేక్ లాలు, తోట సాంబశివరావు, నాగులవంచ వెంకట్రామయ్య, షేక్ నాగుల మీరా తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లి : అన్నదాతలను మోసగించిన ప్రభుత్వాలు ఎక్కువకాలం మనుగడ సాగించలేవని, గత ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రూ.లక్ష రుణమాఫీని తక్షణమే అమలు చేయాలని తెలంగాణ రైతుసంఘం సత్తుపల్లి మండల కార్యదర్శి రావుల రాజబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుసంఘం రాష్ట్రవ్యాప్త కార్యక్రమంలో భాగంగా ఆ సంఘ ఆధ్వర్యంలో సోమవారం సత్తుపల్లి తహసీల్దారు పి.శ్రీనివాసరావుకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో రైతుసంఘం మండల అధ్యక్షుడు బాల బుచ్చయ్య, సంఘ బాధ్యులు కొలికపోగు సర్వేశ్వరరావు, కంచర్ల వెంకటేశ్వరరావు, చిల్లపల్లి వెంకటేశ్, నల్లంటి రాంబాబు, అర్వతరావు పాల్గొన్నారు.

ప్రజా సేవలోనే ఆత్మ సంతృప్తి

- పార్లమెంట్ సాక్షిగా కేంద్రాన్ని ఎండగట్టా..

- కరోనా సమయంలో ప్రజలను ఆదుకున్నా..

- ఎంపీగా నాలుగేళ్లు పూర్తి చేసుకున్న నామకు శుభాకాంక్షలు

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి



తన పదవీకాలంలో ఎనలేని తృప్తిని పొందానని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ సహకారంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల ఆశీర్వాదంతో 17వ లోక్ సభలో ఎంపీగా పదవి చేపట్టి సోమవారం నాటికి నాలుగేళ్లయిన నేపథ్యంలో పత్రికా ప్రకటన విడుదల చేశారు.

"ప్రజా సేవలో ఉన్న ఆత్మ సంతృప్తి మరెందులోనూ లభించదు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు తన మీద ఎంతో నమ్మకంతో భారీ మెజార్టీతో గెలిపించి, పార్లమెంట్‌కు పంపించారు. వారి మధ్యలోనే వారితో మమేకమై, సేవలం దిస్తుండడం తన అదృష్టంగా భావిస్తున్నాను. ఎంపీగా పార్లమెంట్ సాక్షిగా అనేక సమస్యలపై కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశాను. విభజన సమస్యలు, రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పెండింగ్ ప్రాజెక్టుల సాధనకు క్రియాశీలకంగా పోరాడాను. బయ్యారం ఉక్కు కర్మాగారం, కాజీపేట రైల్వే ప్రాజెక్టు, నూతన రైలు మార్గాలు, సింగరేణి ప్రైవేటీకరణపై యుద్ధ ప్రాతిపదికన కేంద్రంపై పోరాడాం. ప్రజల జీవనానికి గుదిబండగా మారిన గ్యాస్ బండ, నిత్యావసర ధరలు, ఇతర ప్రజా వ్యతిరేక విధానాలపై కేంద్రాన్ని పార్లమెంట్ లో నిలదీశాం. తెలంగాణ పై కేంద్రం కుట్రలను ఎప్పటికప్పుడూ తిప్పి కొడుతూనే ఉన్నాను. పార్టీ లోక్ సభా పక్ష నాయకునిగా సీఎం కేసీఆర్ తనపై పెట్టిన గురుతర బాధ్యతను నెరవేరుస్తూ మిగతా సభ్యులందరితో కలసి ముందుకు సాగుతున్నాను. కేసీఆర్ ఆదేశాల మేరకు ప్రతి సెషన్ లోనూ తెలంగాణ వాణిని సగర్వంగా వినిపిస్తున్నాను. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల ఆశీర్వాదం, దీవెనలు వల్లనే తానీ స్థాయిలో ఉన్నాను. ఎంత ఎదిగినా ఒదిగి ఉండే నేను నిత్యం ప్రజా సమస్యలపై కేంద్రం పై సమరం చేస్తూనే ఉన్నాను. కేంద్రంపై పోరాడి, ఎంజీఎన్ఆర్ఈజీఎస్, సెంట్రల్ ఫండ్స్, జాతీయ రహదారులు, రోడ్స్ వెడల్పునకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయించాను. కరోనా సమయంలో ప్రజలతోనే ఉండి, కోట్ల విలువైన శానిటైజర్స్, మాస్కులను 5 జిల్లాల్లో పంపిణీ చేశాను. నామ ముత్తయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ఆరు అంబులెన్సులు ఇచ్చాను." దేశ రాజధాని ఢిల్లీ పార్లమెంట్‌లో ప్రమాణ స్వీకారం చేసి నాలుగేళ్లు పూర్తయినా సందర్భంగా నామ నాగేశ్వరరావుకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి.

ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-వైరాటౌన్

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు, బావి భారత ప్రధానమంత్రి రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని వైరా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, పిసిసి సభ్యులు ధరావత్ రామ్మూర్తి నాయక్, టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల సంతోష్, రేచర్ల రాముడు, కట్ల నాగరాజు, వెంపటి రంగారావు, యామల భాస్కర్, వైరా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్, కంభంపాటి సత్యనారాయణ, రేచర్ల పుల్లయ్య యామాల పరమేశ్వరరావు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల కోసం కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ- ఖమ్మంరూరల్



ఖమ్మంరూరల్ మండలంలోని ఏదులాపురంలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సూచన మేరకు ఎంపీపీ బెల్లం ఉమ ఖమ్మం కలెక్టర్ గౌతమ్‌కు కలెక్టరేట్‌లో సోమవారం వినతిపత్రం అందజేశారు. ఏదులాపురం గ్రామ పరిధిలో ప్రభుత్వ స్థలం ఉందని, ఆ స్థలంలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని విన్నవించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బెల్లం వేణు గోపాల్, ఏదులాపురం గ్రామస్థులు పాల్గొన్నారు.

నెలాఖరు వరకు రూ.లక్ష బీసీ పథకం గడువు పొడగించాలి

సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి



వెనుకబడిన వర్గాల రూ.లక్ష పథకం గడువు మంగళవారం నాటితో ముగుస్తున్న నేపథ్యంలో ఈ నెలాఖరు వరకు పొడగించాలని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఇప్పటికీ అత్యధికులకు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు లేకపోవడంతో పథకానికి అప్లై చేసుకోలేక పోయారని తెలిపారు. ఈ ధ్రువీకరణ పత్రాల కోసం తహశీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తుందని పేర్కొన్నారు. మీ సేవలో దరఖాస్తు చేసి తహసిల్దార్ కార్యాలయంలోని బాక్సుల్లో వేస్తే రోజుల తరబడి ఆ పెట్టెలు తెరిచే పరిస్థితి లేకుండా వేలాదిగా దరఖాస్తులు వస్తున్నాయని తెలిపారు. మరోవైపు ఈ పథకం గడువు సమీపిస్తుం డడంతో దరఖాస్తుదారుల నుంచి తీవ్రమైన ఒత్తిడి వస్తుండడంతో విద్యార్థుల సర్టిఫికెట్లను పక్కకు పెట్టి ఈ దరఖాస్తుల మీదనే రెవెన్యూ సిబ్బంది దృష్టి కేంద్రీకరి స్తున్నారని పేర్కొన్నారు. రూ లక్ష బీసీ పథకం గడువు తేదీ పొడిగిస్తే విద్యార్థుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడానికి వీలవుతుందని సూచించారు. దీనికి తోడు రూ.లక్ష పథకం విషయంలో పైరవీలు కూడా ఊపందుకున్నట్లు తెలుస్తోందని, అధికారులు దీనిపై దృష్టి సారించి నిజమైన అర్హులకి లబ్ది చేకూరేలా చూడాలని కోరారు. అధికార పార్టీ కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు పదుల సంఖ్యలో దరఖాస్తులు తీసుకువస్తే వెంటనే సైట్ ఓపెన్ చేసి వాటిని క్లియర్ చేస్తున్న అధికారులు, పైరవీలు లేని అప్లికేషన్లను మాత్రం రోజుల తరబడి పెండింగ్లో పెడుతుండడం సరికాదని నున్నా పేర్కొన్నారు. బీసీ పథకం దరఖాస్తుల గడువు పొడిగిస్తే చాలా సమస్యలకు పరిష్కారం లభించే అవకాశం ఉన్న దృష్ట్యా తక్షణం ఈ నెలాఖరు వరకు పొడిగించాల్సిందిగా కోరారు.

నేటి నుండి సీపీఐ(ఎం) రాజకీయ శిక్షణా తరగతులు

నవతెలంగాణ- నేలకొండపల్లి



మండలంలోని మంగ్రాజుపల్లి గ్రామంలో మంగళవారం నుండి రెండు రోజులపాటు జరగనున్న సిపిఐ(ఎం) రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా నాయకులు గొడవర్తి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక రావెళ్ల సత్యనారాయణ భవనంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. పార్టీ కార్యకర్తల్లో రాజకీయ సైదాంతిక అవగాహనను పెంచేందుకు ప్రజా సమస్యలపై ఉద్యమించేందుకు మండల స్థాయి రాజకీయ శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామస్థాయి నుండి అంతర్జాతీయ స్థాయి వరకు మారుతున్న రాజకీయ సమీకరణలు, ప్రజా సమస్యలు, పాలకులు అనుసరిస్తున్న విధానాలపై తరగతులను బోధించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ తరగతులలో భాగంగా ఉదయం 9 గంటలకు జాతీయ అంతర్జాతీయ పరిస్థితులపై పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు బి వెంకట్ తరగతి బోధిస్తారన్నారు. మధ్యాహ్నం 12 గంటలకు ఆర్ఎస్ఎస్ రాజకీయాలు- ప్రమాదాలు అనే అంశంపై పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్ క్లాస్ చెబుతారన్నారు. బుధవారం ఉదయం 9 గంటలకు పార్టీ కార్యక్రమం- నిర్మాణం అనే అంశంపై పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, మధ్యాహ్నం 12 గంటలకు పార్టీ కర్తవ్యాలు అనే అంశంపై జిల్లా నాయకులు గొడవర్తి నాగేశ్వరరావు తరగతి బోధిస్తారన్నారు. ఎన్ని అత్యవసర పనులు ఉన్న, రాజకీయ శిక్షణా తరగతుల ప్రాధాన్యతను గుర్తించి పార్టీ సభ్యులు సానుభూతిపరులు ప్రజాసంఘాల బాధ్యులు సోషల్ మీడియా బాధ్యులు సకాలంలో హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి కేవీ రామిరెడ్డి, నాయకులు ఏటుకూరి రామారావు, రచ్చ నరసింహారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, మండడపు మురళీకష్ణ పాల్గొన్నారు.

లైబ్రరీ నిర్మాణానికి స్థలం వితరణ

నవతెలంగాణ-కల్లూరు



మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో లైబ్రరీ నిర్మించడం కోసం గ్రామానికి చెందిన నడిపల్లి చక్రధరావు, నడిపల్లి రాజేష్, నడిపల్లి సత్యవతికి చెందిన రెండున్నర కుంటల స్థలాన్ని చెన్నూరు గ్రామపంచాయతీకి లైబ్రరీ నిర్మాణం కోసం స్థలాన్ని దానంగా రాసి గ్రామపంచాయతీ సర్పంచ్ పాలెపు లక్ష్మీకాంతమ్మకు సోమవారం అందజేశారు. పంచాయతీ పాలకవర్గం తరపున వారికి కృతజ్ఞతలు తెలిపారు. దీంతో లైబ్రరీ నిర్మాణానికి సొసైటీ చైర్మన్ పాలెపు రామారావు, సర్పంచ్ లక్ష్మీకాంతమ్మ, శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు శ్రీనివాసరావు, కంచపోగు యశోద, పసుమర్తి వెంకటేశ్వరరావు, పసుమర్తి మోహనరావు, దుపకుంట్ల సర్వేశ్వరరావు, గన్నవరపు రమేష్, మిట్టపల్లి ఎంకన్న బాబు, జాల వెంకటకృష్ణ, శిరసాని జమలయ్య, జినుగు దాసు, కంచాపోగు కాటయ్య, ఇస్సాకు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొని వారికి ధన్యవాదాలు తెలిపారు.

మధ్యాహ్న భోజన వర్కర్లకు పెండింగ్ బిల్లులు ఇవ్వాలి : సీఐటీయు

నవతెలంగాణ- ఖమ్మంరూరల్



ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు గత సంవత్సర కాలంగా పెండింగ్‌లో ఉన్న వంట బిల్లులను వెంటనే చెల్లించాలని ఖమ్మం రూరల్ మండలం తెలంగాణ మధ్యాహ్న భోజన వర్కర్ల యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మండల అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు తుమ్మ విష్ణువర్ధన్, శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ పిన్నింటి రమ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పని చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు గత సంవత్సర కాలం నుండి వంట బిల్లులు కోడిగుడ్ల బిల్లులు పెండింగ్లో ఉన్నాయని, అలాగే శాసనసభ సాక్షిగా 2022 బడ్జెట్ సమావేశాల సందర్భంగా మార్చిలో మధ్యాహ్న భోజన కార్మికులకు గౌరవ వేతనం నెలకు వెయ్యి రూపాయలతో పాటుగా అదనంగా ఇంకొక రెండు వేల రూపాయలు కలిపి 3000 ఇస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారని, కానీ నేటి వరకు పెంచిన వేతనాన్ని ఇవ్వడం లేదన్నారు.మధ్యాహ్న భోజన పథకాన్ని స్వచ్ఛంద సంస్థలకు అప్పజెప్పరాదని, రాజకీయ జోక్యాన్ని నివారించాలని కార్మికులకు రెండు జతల కాటన్ చీరలు ఇవ్వాలని, వంటకు సరిపోను అన్ని రకాల సరుకులను ప్రభుత్వమే పాఠశాలకు సరఫరా చేయాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెరుమాళ్ళపల్లి మోహన్‌రావు, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కే.సుధా రాధా, మధ్యాహ్న భోజన వర్కర్ల యూనియన్ మండల నాయకులు మోత్కూరి భద్రమ్మ, చిర్రా రాజ్యం సైదమ్మ, రాధ, శ్రీ లక్ష్మీ, భాగ్య పాల్గొన్నారు.

ఎర్రుపాలెం : మధ్యాహ్న భోజన కార్మికుల జీతాలు పెంచి వారి సమస్యలు పరిష్కరించాలని సిఐటియు మండల కార్యదర్శి సగుర్తి సంజీవరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన ఎర్రుపాలెం మండల కేంద్రం కార్యాలయ ఇన్చార్జి త్రివేణికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో మధ్యాహ్న కార్మికులు దేవకరణ, విజయమ్మ తదితరులు పాల్గొన్నారు

వడదెబ్బతో పిఈటి నాగభూషణం మృతి

నవతెలంగాణ - బోనకల్

మండల పరిధిలోని గోవిందపురం వడదెబ్బతో సోమవారం చింతకాని మండలం అనంతరంలో మృతి చెందారు. మృతునికి భార్య ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. నాగభూషణం గోవిందాపురం పాఠశాలలో పిఈటిగా ఎంతో సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తూ గ్రామ ప్రజలచే అభినందనలు అందుకుంటున్నాడు. కొన్ని రోజులుగా భానుడి భగభగ వడగాలులతో రెండు రోజుల క్రితం వడదెబ్బకు గురయ్యాడు. దీంతో పరిస్థితి విషమించి మృతి చెందాడు. అనంతారంలో నాగభూషణం మృతదేహాన్ని పలువురు బోనకల్ పీఈటీలు, గోవిందాపురం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, సహచర ఉపాధ్యాయులు సందర్శించి నివాళులర్పించారు. అనంతారంలో నాగభూషణం మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు.

సాగర్ కాల్వలపై హరితహారం మొక్కలు నాటాలి

నవతెలంగాణ-కొణిజర్ల

అన్యాక్రాంతం అవుతున్న సాగర్ కాలువలపైన హరితహారం మొక్కలు నాటాలని అఖిల భారత రైతు కూలీసంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు షేక్ ఖాసీం, గద్దలగూడెం సర్పంచ్ పూల్లూరి వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని గద్దలగూడెం గ్రామంలో సోమవారం నర్సరీలో పనిచేసే ఉపాధి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధిలో పనిచేసే ప్రతి కార్మికుడికి రోజుకు కనీసం వేతనం రూ.272లు ఇవ్వాలని, నర్సరీలో పెంచే మొక్కలను పోడు భూములు వేయకుండా నాగార్జున సాగర్ ప్రధాన కాలువ కట్టతోపాటుమేజర్ మైనర్ కట్టలపై మొక్కలు నాటాలని ప్రభుత్వాన్ని కోరారు. సాగర్ కాలువ కట్టలు మొత్తం ఆక్రమణకు గురవుతున్నాయని ఆక్రమణదారులు నుంచి రక్షించి అభివృద్ధి పరచాలన్నారు.

పాలడుగులో తాగు నీటి సమస్యలను పరిష్కరించండి

మిషన్ భగీరథ అధికారులతో మదన్ లాల్

నవతెలంగాణ-వైరాటౌన్

వైరా మండలం పాలడుగు గ్రామంలో 15 రోజుల నుండి తాగు నీరు రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని సోమవారం ఆ గ్రామానికి వెళ్లిన వైరా మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్ లాల్‌కు ప్రజలు వివరించడంతో మిషన్ భగీరథ ఈడీ ఏఈలకు ఫోన్ చేసి నీళ్లు రావడం లేదని తెలిపినా ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని, ఎండలు విపరీతంగా ఉన్నాయని, ప్రజలు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారని, మంచి నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులు కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ తాగునీరు పథకాన్ని నిర్లక్ష్యం చేయవద్దని ప్రజలకు వెంటనే తాగునీరు అందించాలని కోరడంతో స్పందించిన అధికారులు వెంటనే తాగు నీటి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

గడపగడపకూ మదన్‌లాల్

నవతెలంగాణ-వైరాటౌన్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలను చేపట్టడం జరిగిందని వైరా మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్‌లాల్ అన్నారు. సోమవారం వైరా మండలం వల్లాపురం, పాలడుగు గ్రామాలలో ఇంటింటికీ పర్యటించి కెసిఆర్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. కార్యక్రమంలో నల్లమోతు శ్రీనివాసరావు, ఇరుపార్శపు భాస్కరరావు, కోసూరి రమక్రిష్ణా, తుములూరి మురళి, వేల్పులు నారాయణ, మేడూరి రామారావు, నల్లమోతు శ్రీనివాసరావు, కొమ్మినేని గోవిందరావు, మాదినేని దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ..ఆర్థికసాయం

నవతెలంగాణ- నేలకొండపల్లి



మండలంలోని రాజేశ్వపురం, చెన్నారం గ్రామాలలో బాధిత కుటుంబాలను పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి పరామర్శించి ఆర్థికసాయం చేశారు. మండలంలోని రాజేశ్వరపురం గ్రామంలో ఎంపీటీసీ జటంగి చంద్రమ్మ భర్త వెంకటేశ్వర్లు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి సోమవారం వెంకటేశ్వర్లును పరామర్శించి, యాక్సిడెంట్‌కు గల కారణాలను తెలుసుకొని ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. మండలంలోని చేన్నారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన చేకూరి పవన్ కుటుంబాన్ని పరామర్శించి 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. పవన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వజ్జ రమ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, నాయకులు కోటి సైదారెడ్డి, వజ్జ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బొగ్గు లోడింగ్‌తో బోనకల్ రైల్వే స్టేషన్ ప్రాంత ప్రజల ఇక్కట్లు

-రైల్వే స్టేషన్‌కి రావడానికి వణుకుతున్న ప్రయాణికులు

- అనారోగ్యం పాలవుతున్న స్థానికులు

- ఇళ్లల్లోకి చేరుతున్న బొగ్గు దుమ్ము

- కాంట్రాక్టర్ హామీతో ఆందోళన విరమణ

నవతెలంగాణ - బోనకల్



బోనకల్ రైల్వే స్టేషన్ ప్రమాదకర ప్రాంతంగా మారిపోయింది. రైల్వే స్టేషన్‌కి రావడానికి ప్రయాణికులు భయంతో వణికిపోతున్నారు. బోనకల్ రైల్వే స్టేషన్ చుట్టుపక్కల ప్రాంత ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. అయినా యథేచ్ఛగా బొగ్గు లారీల రవాణా కొనసాగుతూనే ఉంది. ఇళ్లల్లోకి బొగ్గు దుమ్ము చేరి భయానక పరిస్థితులు నెలకొని ఉన్నాయి. దీంతో స్థానిక ప్రజలు మరో మార్గం లేక స్థానిక ఖమ్మం బస్టాండ్ సెంటర్లో సోమవారం రాస్తారోకోకు దిగారు. స్థానికులు ఆందోళనకు దిగటంతో అన్ని రాజకీయ పక్షాలు రంగంలోకి దిగాయి. ఇందుకు సంబంధించిన వివరాలు ఎలా ఉన్నాయి.

బోనకల్ రైల్వే స్టేషన్‌కు గూడ్స్‌ల ద్వారా బొగ్గు దిగుమతి చేస్తున్నారు. ఇక్కడ నుంచి పాల్వంచ ఇతర ప్రాంతాలకు భారీ లారీల ద్వారా బొగ్గు సరఫరా చేస్తున్నారు. స్థానిక ఖమ్మం బస్టాండ్ సెంటర్ నుంచి రైల్వే స్టేషన్‌కు సాధారణ దారి ఉంది. ఇక్కడే ఆర్‌టీబి బ్రిడ్జి కూడా ఉంది. అనేక కుటుంబాలు బోనకల్ రైల్వే స్టేషన్‌కు చుట్టుపక్కల నివాసం ఉంటున్నాయి. జెసిబిల ద్వారా బొగ్గును లారీలకు ఎక్కించి స్థానిక ఖమ్మం బస్టాండ్ సెంటర్ నుంచి సరఫరా చేస్తున్నారు. దీంతో బొగ్గు దుమ్ము బోనకల్ రైల్వే స్టేషన్ చుట్టూ ప్రక్కల నివాస ప్రాంతాలతో పాటు చిరు వ్యాపారుల షాపులలోకి చేరుతుంది. ఈ బొగ్గు దుమ్ముతో రైల్వే స్టేషన్‌లోనే రెండు ప్లాట్ ఫారాలు నిండిపోతున్నాయి. రైలు కోసం వచ్చే ప్రయాణికులు కనీసం ఆ ప్లాట్ ఫారాలపై నిలబడలేని పరిస్థితి నెలకొని ఉంది. జెసిబిల ద్వారా బొగ్గును లారీలలో పోసేటప్పుడు బొగ్గు దుమ్ము సుమారు కిలోమీటర్ దూరం పోతుంది. రైల్వే స్టేషన్‌లో రెండవ ప్లాట్ ఫామ్ గోడ పక్కనే జెసిబిల ద్వారా లారీలకు బొగ్గు పోస్తున్నారు. దీంతో ఆ ప్లాట్ ఫారాలపై ప్రయాణికులు కనీసం ఐదు నిమిషాలు ఉంటే వారి బట్టలు, మనుషులు నల్లగా మారిపోతున్నారు. కనీసం నిలబడలేని అత్యంత భయానకర పరిస్థితి బోనకల్లు రైల్వే స్టేషన్‌లో ఏర్పడింది. దీంతో అనేకమంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇది ఇలా ఉండగా బోనకల్లు రైల్వే స్టేషన్ చుట్టుపక్కల ప్రాంతాలలోని నివాసాలలోకి బొగ్గు దుమ్ము చేరుతుంది. వంట చేసుకుంటున్న సమయంలో ఆ బొగ్గు దుమ్ము వచ్చి ఆ వంటలో పడి నల్లగా మారిపోతుంది. ఇల్లు, ఇంటి చుట్టుపక్కల ప్రాంతం బొగ్గు దుమ్ముతో నిండిపోతుంది. దీనికి తోడు రైల్వేస్టేషన్‌కు చుట్టుపక్కలే ప్రభుత్వ కాలేజీ, తాసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, బాలికల, బాలుర హాస్టల్లు ఉన్నాయి. అదేవిధంగా శాంతి నిలయంలోని మానసిక వికలాంగుల కేంద్రం కూడా ఉంది. ఈజీఎస్ కార్యాలయం, ఐకెపి కార్యాలయం కూడా ఉంది. వందల మంది విద్యార్థులు అధికారులు ప్రభుత్వ కార్యాలయాలలో ఉండలేని పరిస్థితి నెలకొని ఉంది. ఈ కార్యాలయాలన్నీ బొగ్గు దుమ్ముతో నిత్యం నిండిపోతున్నాయి. దాదాపు ఏడాది నుంచి బోనకల్ రైల్వే స్టేషన్ నుంచి బొగ్గు సరఫరా ఇతర ప్రాంతాలకు లారీ ల ద్వారా సరఫరా చేస్తున్నారు. స్థానికులు చుట్టుపక్కల నివాస ప్రాంత ప్రజలు మండల అధికారులకు, ప్రజాప్రతినిధులకు చెప్పిన పట్టించుకోవడం లేదు. గతంలో రెండు మూడు సార్లు స్థానికులు ఆందోళన కూడా చేశారు. ఆ ఆందోళన సమయంలో ఒకటి రెండు రోజులు బొగ్గు లారీలు నిలిపివేసి ఆ తర్వాత యధావిధిగా బొగ్గు లారీలను కాంట్రాక్టర్ నడుపుతున్నాడు. ఆర్వోబికి రెండు వైపుల గల సర్వీసు రోడ్లు బొగ్గు దుమ్ముతో నలుపు మయం అయిపోతున్నాయి. ఈ ప్రాంతంలో ప్రజలు ప్రయాణికులు నిలబడలేని పరిస్థితి ఏర్పడింది. బొగ్గు దుమ్ముతో శాంతి నిలయంలోనే ఇద్దరు మానసిక వికలాంగులు అనారోగ్యానికి గురై మృత్యువాత పడ్డారు. అనేకమంది స్థానికులు అనారోగ్యానికి గురవుతున్నారు. అయినా మండల ప్రజా ప్రతినిధులు అధికారులు ఎవరూ స్పందించడం లేదు. తూతూ మంత్రంగా స్థానిక ఖమ్మం బస్టాండ్ సెంటర్లో ట్యాంకర్ ద్వారా కాంట్రాక్టర్ నీటిని కొట్టిస్తున్నాడు. అయినా బొగ్గు దుమ్ము ఆగటం లేదు. చివరికి అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడంతో స్థానికులు, చిరు వ్యాపారులు స్థానిక ఖమ్మం బస్టాండ్ సెంటర్లో బొగ్గు లారీలకు అడ్డుగా రోడ్డుకు టెంటు వేసి రాస్తారోకోకు దిగారు. ఉదయం 8 గంటలకే ఆందోళనకు దిగారు. దీంతో సిపిఎం, బీఆర్ఎస్, టిడిపి వైఎస్ఆర్‌టిపి ఆందోళనకారులకు మద్దతుగా ఆందోళన చేపట్టారు. ఈ ఆందోళన కార్యక్రమంలో మహిళలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బోనకల్ రైల్వే స్టేషన్లో బొగ్గు దిగుమతి నిలిపివేయాలని ఆందోళనకారులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మూడు గంటల అనంతరం బొగ్గు కాంట్రాక్టర్ గుమస్తా ఆందోళన వద్దకు వచ్చాడు. ఆందోళనకారులు తమ డిమాండ్‌ను ఆయన వద్ద ఉంచారు. బోనకల్ రైల్వే స్టేషన్ నుంచి బొగ్గు సరఫరా పూర్తిగా నిలిపివేయాలని అప్పుడే తమ ఆందోళన విరమిస్తామని స్పష్టం చేశారు. అయితే గుమస్తా లారీల ద్వారా బొగ్గు సరఫరా నిలిపివేస్తామని హామీ ఇచ్చాడు. దీంతో ఆందోళనకారులు లిఖిత పూర్వకంగా హామీ ఇవ్వాలని పట్టుబట్టారు. దీంతో ఆయన అందుకు కొంత సమయం కావాలని కోరాడు. పోలీసులు కూడా ఆందోళన వద్దకు చేరుకున్నారు. ఆందోళనకారులు తమ సమస్యను వారికి వివరించారు. సిపిఎం మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు చేబ్రోలు మల్లికార్జునరావు, టిడిపి మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ, వైఎస్ఆర్ టిపి నాయకులు షేక్ మౌలాలి బొగ్గు సరఫరా నిలిపివేయాల్సిందేనని స్పష్టం చేశారు. ఈ బొగ్గు వలన బోనకల్ రైల్వే స్టేషన్ చుట్టుపక్కల నివాస ప్రాంతాల ప్రజలు నివాసం ఉండలేకపోతున్నారని, ఈ ప్రాంతమంతా భయానకారంగా మారిందని వెంటనే బొగ్గు సరఫరా నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గుగులోతు పంతు తెల్లాకుల శ్రీనివాసరావు, బుక్య జాలు, ఉప్పర శ్రీను, మచ్చ గురవయ్య, ఏసుకోగు బాబు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గుగులోతు రమేష్ రావినూతల ఉప సర్పంచ్ బోయినపల్లి పెద్ద కొండ రావినూతల సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్ బీఆర్ఎస్ నాయకులు కంచర్ల బాబు రావినూతల మాజీ సర్పంచ్ షేక్ వజీర్ టిడిపి నాయకులు రవికుమార్ బానోత్ శివలా నాయక్ స్థానిక ప్రజలు కొండబోయిన వెంకట నరసయ్య పర్సనబోయిన హనుమంతరావు, అజ్మీర సోనీ, బట్టు తులసమ్మ, కొండబోయిన శ్రీదేవి, జీడుగు పద్మ, నిమ్మల రాజశేఖర్, జిడుగు కష్ణ, కోలా మల్లయ్య, పర్సనబోయిన వీరభద్రం, గుదికొండ బూసి, రావుట్ల వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

బొగ్గు లారీలను నిలిపివేస్తా : కాంట్రాక్టర్ గోపి

రాజకీయ పక్షాల నాయకుల, స్థానికుల ఆందోళనతో కాంట్రాక్టర్ దిగి వచ్చాడు. ఆందోళనకారులతో ఏపీలోనే జగ్గయ్యపేటకు చెందిన కాంట్రాక్టర్ వేద గోపి ఆందోళన వద్దకు వచ్చి చర్చలు జరిపారు. ఈ చర్చల ఫలించాయి. ఉన్న బొగ్గుని తరలించుకోవటానికి సోమవారం వరకు సమయం ఇవ్వాలని ఆ తర్వాత బొగ్గు సరఫరాను నిలిపివేస్తానని కాంట్రాక్టర్ వేద గోపి హామీ ఇచ్చారు. దీంతో ఆందోళన విరమించారు.

ప్రొఫెసర్ జయశంకర్ సాహిత్య పురస్కారానికి గోపి ఎంపికపై మంత్రి హర్షం

రేపు కల్వకుంట్ల కవిత చేతుల మీదుగా ప్రదానం

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ విశిష్ట సాహితీ పురస్కారానికి ఆచార్య ఎన్.గోపి ఎంపికయ్యారు. సాహిత్యంలో అత్యున్నత శిఖరాలను అధిరోహించిన సాహితీ మూర్తులకు భారత జాగృతి ఈ అవార్డు ఇవ్వనుంది. అవార్డు ఈ సంవత్సరం మొదలవగా తొలి అవార్డును ఎన్.గోపి గారు అందుకోనుండడం విశేషం. ఆచార్య గోపి ఇప్పటికే 56 పుస్తకాలు రచించగా అందులో 26 కవితా సంకలనాలు, 7 వ్యాస సంకలనాలు, 5 అనువాదాలు కాగా మిగతావి ఇతరాలు ఉన్నాయి. వారి రచనలు అన్ని భారతీయ భాషలలోకి అనువాదం అవడంతో పాటు జర్మన్, పర్షియన్, రష్యన్ వంటి భాషలలోకి అనువాదం అయ్యాయి. వీరు తెలుగు యూనివర్సిటీకి వీసీగా వ్యవహరించడంతో పాటు కాకతీయ, ద్రవిడ యూనివర్సిటీలకు ఇన్చార్జి వీసీగా పని చేశారు. జూన్ 21న ఉదయం అబిడ్స్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్తులో జరిగే కార్యక్రమంలో భారత జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, ఇతర పెద్దల చేతుల మీదుగా అవార్డు ప్రదానం చేయనున్నారు. ఆచార్య ఎన్ గోపికి ఈ అవార్డ్ దక్కడం పట్ల రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. తొలి అవార్డ్ ఆచార్య గోపి అందుకోవడం వారికి లభించిన సముచిత స్థానం అని, వారికి అవార్డ్ దక్కడం గర్వంగా ఉందని పేర్కొన్నారు.



జాతీయ స్థాయిలో మెరిసిన న్యూలిటిల్ ఫ్లవర్ విద్యా కుసుమాలు

నవతెలంగాణ-వైరా

జాతీయ స్థాయిలో నిర్వహించే జేఈఈ అడ్వాన్స్ నీట్ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనపరచి అత్యుత్తమ ర్యాంకులను న్యూలిటిల్ ఫ్లవర్ విద్యార్థులు సాధించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనపరచిన విద్యార్థులను కరస్పాండెంట్ డాక్టర్ పి.భుమేష్ రావు, డైరెక్టర్ కుర్రా సుమన్ అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, సోమవారం తల్లిదండ్రులను, విద్యార్థులను సన్మానించారు.

జే ఈ ఈ అడ్వాన్స్ లో ర్యాంకులు సాధించిన లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థులు బి కీర్తన్ వర్మా - 990వ ర్యాంక్, బి. శ్రీ హేమ - 2080, ఆర్. త్రివేణి - 2632,ఎం. మనస్వి - 3934, జి. చైతన్య - 4605, పి. నిఖిలశ్రీ - 4882, బి. రాహుల్ ఆనంద్ - 14552లతో పాటు ఎల్.సైదా త్రివేణి నీట్ ర్యాంకు -1036 సాధించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరస్పాండెంట్ భూమేష్‌రావు, డైరెక్టర్ కుర్రా సుమన్ మాట్లాడుతూ జేఈఈ అడ్వాన్స్‌లో క్వాలిఫై కావటం అనేది వైరా ప్రాంతానికే గర్వకారణమన్నారు. న్యూలిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ఆరవ తరగతి నుండి ఐఐటి పౌండేషన్‌ను తీసుకొని క్రమశిక్షణగా పట్టుదలగా కష్టపడి కరోనాలాంటి విపత్కర పరిస్థితులను అధిగమించి జేఈఈ అడ్వాన్స్‌లో మంచి ర్యాంకులు సాధించి అటు తలిదండ్రులకు ఇటు పాఠశాలకు మంచి గుర్తింపును తీసుకోచ్చారని అభినందించారు. న్యూలిటిల్ ఫ్లవర్ పాఠశాల అత్యున్నతమైన ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తూ విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దటంలో న్యూలిటిల్ ఫ్లవర్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ భుమేష్‌రావు, కుర్రా సుమన్, మరియు పాఠశాల స్కూల్ ప్రిన్సిపల్ షాజీమాథ్యూ, ఏఓ నరసింహరావు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విధ్యార్థులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో మృత శిశువు కలకలం

నవతెలంగాణ-ఖమ్మం

ఖమ్మం అర్బన్ తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం మృత శిశువు కలకలం రేపింది. కార్యాలయం పక్కనే బాలికల హాస్టల్ నుంచి పడేసి ఉంటారని అధికారులు భావిస్తున్నారు. ఈ వ్యవహారం వెలుగులోకి రావడంతో, పోలీసు, రెవిన్యూ ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విచారణ జరుపుతున్నారు. గర్భం దాల్చి 5, 6 నెలల్లో అబార్షన్ జరిగి ఉండవచ్చని ప్రాథమిక అంచనాకు వచ్చినట్లు పోలీసులు తెలిపారు. శిశువు వయస్సు 6 నెలలు ఉంటుందని తెలుస్తుంది.

షార్ట్‌సర్క్యూట్‌తో తాటాకు ఇల్లు దహనం

నవతెలంగాణ-కల్లూరు

షార్ట్ సర్క్యూట్‌తో రఘునాధగూడెం ఎస్సీ కాలనీ లోని జానపాటి సుదర్శనం కుమారుడు వెంకటేశ్వర్లు నివాసం ఉంటున్న తాటాకు ఇల్లు పూర్తిగా దగ్ధమైపోయింది. దీంతో ఇంట్లో ఉన్న బియ్యం బస్తాలు, బట్టలు, బంగారం, భూమి కాగితాలు, సర్టిఫికెట్లు, డిజె సామాన్లు ఇతర సామాన్లు కలిపి సుమారు లక్ష రూపాయల ఆస్తి నష్టం జరిగినట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు.

వృత్తిదారుల రుణాలకు గడువు పెంచాలి

తహసీల్దార్ వ్యకాస వినతి



నవతెలంగాణ-కారేపల్లి

వెనకబడిన తరగతి వృత్తిదారులకు ప్రభుత్వం ఇవ్వనున్న రూ.లక్ష రుణాల దరఖాస్తు గడువును పెంచాలని వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేసింది. దీనికి సంబంధించి సోమవారం జిల్లా వ్యకాస ఉపాధ్యక్షులు కొండెబోయిన నాగేశ్వరరావు ఆధ్వర్యంలో లబ్దిదారులు కారేపల్లి తహసీల్దార్ తుమాటి శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వ్యకాస నేత నాగేశ్వరరావు మాట్లాడుతూ బీసీ వృత్తిదారుల రూ.లక్ష రుణాలకు ఈనెల 20వ తేదితో గడువు ముగియనుందన్నారు. చాలా మంది లబ్దిదారుల తహసీల్దార్ కార్యాలయం నుండి కుల, ఆదాయ పత్రాలు రాక ఆన్‌లైన్ దరఖాస్తులు కాలేదన్నారు. ఆన్‌లైన్ సమస్యలు ఉత్పన్నం కావటంతో వృత్తిదారులకు కుల, ఆదాయ పత్రాలు సకాలంలో అందక నష్టపోయే పరిస్థితి ఉందని తెలిపారు. తాము నష్టపోతామని వృత్తిదారులలో అందోళన పెరిగిందని దీనిని దృష్టిలో ఉంచుకొని రుణాల గడుపువు పెంచాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సంగు నాగేశ్వరరావు, ముమ్మడి చక్రధర్‌రావు. కోదండ తులసీరామ్. పిప్పళ్ళ కధరమ్మ లక్ష్మణాచారి. రామ్మూర్తి. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రైతాంగ సమస్యలు పరిష్కరించండి

జేసికి రైతు సంఘం వినతి



నవతెలంగాణ- ఖమ్మం

గిట్టుబాటు ధర కల్పించడం, రుణమాఫీని పూర్తి స్థాయిలో అమలు చేయడం సహా రైతుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం ఖమ్మంలోని కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ మధుసూదన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దొండపాటి రమేష్ మాట్లాడుతూ రుణమాఫీ హామీకి నాలుగున్నర ఏళ్లు నిండినా పూర్తి స్థాయిలో అమలు చేయలేదని, వ్యవసాయ సీజన్ ప్రారంభమవుతున్న ప్రస్తుత తరుణంలో పూర్తి స్థాయిలో రుణమాఫీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటలకు పెట్టుబడి ఆధారంగా మద్దతు ధర నిర్ణయించాలని, స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేయాలని కోరారు. అకాల వర్షాలకు పంట నష్టపోయిన కౌలు రైతులకు పరిహారం ఇవ్వాలని, అర్హులైన పోడు రైతులందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘాల నాయకులు బానోత్ రాంకోటి, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, బాగం ప్రసాద్, తండు సోమయ్య తోటపల్లి సీతారాములు, కట్ల సత్యం, సూరంపల్లి రమేష్, అడపా వెంకటేశ్వర్లు, వెంకన్న పాల్గొన్నారు.

తల్లాడ : లక్ష రూపాయల రుణమాఫీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ శ్రీలతకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు తాత భాస్కర్‌రావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అప్పుల్లో ఉన్న రైతులను ఆదుకోవడం కోసం రుణమాఫీని ప్రకటించి, సంవత్సరాలు గడుస్తున్నా అమలు చేయక పోవడంతో రైతుల రుణాలు తడిసి మోపేడ య్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే మాఫీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు సేలం సత్యనారాయణ రెడ్డి, మండల కార్యదర్శి అయిన రామ లింగేశ్వరరావు, నల్లమోతు మోహన్ రావు, దూల జనార్దన్, తాత తిలక్, షేక్ మహబూబా అలీ పాల్గొన్నారు.

కల్లూరు : రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీని వెంటనే అమలు చేయాలని కోరుతూ సోమవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో కల్లూరులో ఆర్డీవో కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి ఆర్డీవో సూర్యనారాయణకి వినతిపత్రం అందిం చారు. ఈ సందర్భంగా రైతు సంఘం మండల అధ్యక్షులు సామినేని హనుమంతరావు మాట్లా డుతూ గత ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి అమలు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు తన్నీరు కృష్ణార్జునరావు, మండల అధ్యక్షులు దోమతోటి పుల్లయ్య, గొర్రెల మేక సంఘం మండల కార్యదర్శి బట్టు నరసింహారావు, ఐద్వా మండల కార్యదర్శి తన్నీరు కృష్ణవేణి, రైతు సంఘం నాయకులు మండేపూడి చిన్న నాశరయ్య పాల్గొన్నారు.

కారేపల్లి : బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీల అమలులో అలసత్వం ప్రదర్శిస్తుందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర విమర్శించారు. సోమవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రైతు రుణమాఫీ చేయాలని, ఆకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం ఇవ్వాలని, పోడు భూముల పట్టాలు ఇవ్వాలని, పోడులో గిరివికాస పథకం అమలుచేయాలని డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కారేపల్లి తహసీల్దార్ తుమాటి శ్రీనివాస్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, తలారి దేవప్రకాశ్, ముండ్ల ఏకాంబరం, పాసిన్ని నాగేశ్వరరావు, పొట్లకాయల రమేష్ పాల్గొన్నారు.

అడపాల ఆశయ సాధనకు ఉద్యమించాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ- నేలకొండపల్లి

సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు, పార్టీ మాజీ మండల కార్యదర్శి అడపాల కోటేశ్వరరావు ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త ఉద్యమించాలని పార్టీ జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కె.వి రామిరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని అమ్మగూడెం గ్రామం లో అడపాల కోటేశ్వరరావు 15వ వర్థంతిని పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన స్తూపం వద్ద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పార్టీ పతాకాన్ని పార్టీ మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కోటేశ్వరరావు పార్టీ పట్ల అత్యంత విశ్వాసం, అంకితభావంతో ప్రజా సమస్యల పరిష్కారానికి, పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. పార్టీ మండల కార్యదర్శిగా మండలంలో రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు ఏటుకూరి రామారావు, రచ్చ నరసింహారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, రాసాల కనకయ్య, దేగల వెంకటేశ్వరరావు, రాసాల నవీన్, పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి అడపాల రమణ, గ్రామ సర్పంచ్ గండు సతీష్, వాసంశెట్టి నరసయ్య, అడపాల సత్యనారాయణ, వాసంశెట్టి నాగేశ్వరరావు పాల్గొన్నారు.



ఎఫ్ఆర్వో శ్రీనివాస్ భార్యకు డీటీ ఉద్యోగం

రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు.. మంత్రి పువ్వాడ హర్షం

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ఆటవీ రక్షణ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఎఫ్ఆర్వో శ్రీనివాసరావు భార్య భాగ్యలక్ష్మిని డిప్యూటీ తహసీల్దార్ గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా హరితోత్సవం సందర్భంగా నియామక పత్రాన్ని హైదరాబాద్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావు సోమవారం అందజేశారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఎఫ్ఆర్వో శ్రీనివాస్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా అదుకుందని, వారి సతీమణికి డిప్యూటీ తహసీల్దార్ ఉద్యోగాన్ని కల్పించడంపై మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. వారి కుటుంబం తరుపున ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేసిన కలెక్టర్

నవతెలంగాణ- ఖమ్మం

షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ద్వారా నిర్వహించబడు కార్పొరేట్ కళాశాలల పథకంనకు సంబంధించి 2023-24 విద్యా సంవత్సరంనకుగాను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, వికలాంగుల విద్యార్థులకు మొదటి ఫేస్‌లో 94 మంది విద్యార్థులకు సీట్లు కేటాయించడం జరిగినదని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం సర్టిఫికెట్స్ వెరిఫికేషన్‌లో 72 మందికి వివిధ కళాశాలలో ఎంపిక ధ్రువపత్రాలు ఇవ్వడం జరిగినదని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా ఐడిఓసిలోని కలెక్టర్ ఛాంబర్‌లో టేకులపల్లి ఎస్సి రెసిడెన్షియల్ పాఠశాలలో పదో తరగతి చదివిన పి.నాగ అఖిల, వేంసూరు ఎస్సి బాలుర హాస్టల్‌లో పదో తరగతి చదివిన ఎన్.జస్వంత్‌లకు కళాశాల కేటాయింపుపత్రాలు జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి కె.సత్యనారాయణ ఉన్నారు.

ఉరేసుకుని యువకుడు మృతి

నవతెలంగాణ- మధిర

మధిర మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు అంబర్‌పేటకు చెందిన రమేష్ (26) అనే యువకుడు ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని ఆర్యే ఫౌండేషన్ సహాయంతో ఆసుపత్రికి తరలించారు.

నేడు మండలంలో విద్యా దినోత్సవం

నవతెలంగాణ-ముదిగొండ

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని మన ఊరు మన బడి పథకం మొదటి దశలో విద్యా దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఎంఈఓ ఎం ఇందిరాజ్యోతి సోమవారం ప్రకటనలో తెలిపారు. విద్యాశాఖ దినోత్సవంలో భాగంగా మండలంలోని పెద్దమండవ,పమ్మి పాఠశాలలో విద్యా దినోత్సవాలు జరపనున్నట్లు ఆమె పేర్కొన్నారు. విద్యా దినోత్సవాల్లో మండలంలోని వివిధ శాఖల అధికారులు,ప్రజాప్రతినిధులు పాల్గొనాలని ఆమె కోరారు.

మూఢనమ్మకాలు సమాజ ప్రగతికి అవరోధాలు

నవతెలంగాణ-కారేపల్లి

కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి ఆశ్రమ పాఠశాలలో సోమవారం హరితోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా తల్లిదండ్రులతో సదస్సును ఏర్పాటు చేసి మొక్కల ప్రాధాన్యత, మూఢ నమ్మకాలపై హెచ్‌ఎం బానోత్ నామానాయక్ అవగాహన కల్పించారు. ఆధునిక సమాజంలో మూఢ నమ్మకాలు ప్రగతి అవరోధకాలుగా మారుతున్నాయని హెచ్‌ఎం నామా నాయక్ అన్నారు.

మున్నారుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-కారేపల్లి

మున్నూరు కాపు కులస్తులకు ప్రత్యేక ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన మున్నూరుకాపు పేదలకు ఉపాధీ కల్పించాలని ఆ సంఘం వైరా నియోజవర్గ కోఆర్డినేటర్ పగడాల మంజుల ప్రభుత్వాన్ని కోరారు. దీనికి సంబంధించి సోమవారం కారేపల్లి తహసీల్దార్ తుమాటి శ్రీనివాస్‌కు మున్నూరుకాపు సంఘం నాయకులు వినతిపత్రంను అందజేశారు. ఈకార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం నాయకులు గమిడి నర్సింహరావు, గణితిరామారావు, ఉంగరాల సుధాకర్, పోట్లకాయల రమేష్, కేతిమళ్ల శ్రీను, హనుమకొండ సర్వయ్య, నూకల శ్రీధర్, చందనూరి నరేష్, ముత్యాల సురేష్, కావేటి నాగేశ్వరరావు విప్ప సతం శేరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారిని దర్శించుకున్న జిల్లా సబ్ రిజిస్ట్రార్

నవతెలంగాణ - ఎర్రుపాలెం

తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధి గాంచిన జమలాపురం శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని జిల్లా రిజిస్టర్ అధికారి అశోక్ కుమార్ సోమవారం దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ సిబ్బంది ఆలయ మర్యాదలతో పూజలు నిర్వహించి స్వామి వారి శేష వస్త్రంలను ప్రసాదాలను అందించారు. హరిత హారంలో భాగంగా మధిర సబ్ రిజిస్టర్ ఆఫీస్‌ని విజిట్ చేసి సిబ్బందితో కలిసి ఆఫీసు నందు మొక్కలు నాటారు. కార్యక్రమంలో గంటా శ్రీనివాసరావు, రిజిస్టర్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉసిరికాయలపల్లిలో చైల్డ్ ఫండ్ వైద్య శిబిరం

నవతెలంగాణ-కారేపల్లి

కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లిలో సోమవారం చైల్డ్‌ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ ఆధ్వర్యంలో వైద్యశిబిరాన్ని నిర్వహించారు. గ్రామస్తులకు రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో సీఎఫ్ఐ లింక్ వర్కర్ ఆదెర్ల శంకర్‌రావు మాట్లాడుతూ హెచ్‌ఐవీ రహిత సమాజం కోసం పాటుపడుతున్న చైల్డ్ ఫండ్ ఇండియా గ్రామాల్లో వైద్యశిబిరాలు, అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నట్లుతెలిపారు. ఈకార్యక్రం జీపీ కార్యదర్శి రవికుమార్, బీఆర్ఎస్ గ్రామఅధ్యక్షులు జాలా సాంభ, ఏఎన్ఎంలు మౌనిక, జయమ్మ, ధనలక్ష్మి, అంగన్వాడి టీచర్స్ అరుణకుమారి, సిహెచ్ వెంకటలక్ష్మి, జి.కవిత పాల్గొన్నారు

పుడమి పులకరించేలా.. ప్రకృతి పరవశించేలా

మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ

హరితహారంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



నవతెలంగాణ- ఖమ్మం

పుడమి పులకరించెలా ప్రకృతి పరవశించేలా హరితహారం పథకం రాష్ట్రంలో విప్లవాత్మమైన మార్పును సృష్టించిందని, రాష్ట్ర సాధన తర్వాత ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు నాయకత్వంలో పునర్ నిర్మాణ ఎజెండాను భుజానికి ఎత్తుకుని విజయవంతంగా అమలు చేయడం జరిగిందని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు పురస్కరించుకుని సోమవారం హరితహారం దినోత్సవం సందర్భంగా ఖమ్మం నగరం ఎల్బీ నగర్‌లోని ఎన్ఎస్పీ కెనాల్ వాక్వే గట్టు పొడవునా నాట తలపెట్టిన 5వేల మొక్కల కార్యక్రమాన్ని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ తాతా మధు, మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్.వారియర్‌లు మొక్కలు నాటి ప్రారంభించారు. అనంతరం వెలుగుమట్ల ఫారెస్ట్ రేంజ్ లో అటవీ శాఖ అధ్వర్యంలో ఎర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించి మొక్కలు నాటారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా అటవీ అధికారి, సిద్దార్థ్ విక్రమ్ సింగ్ పాల్గొన్నారు.

ఖమ్మంరూరల్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న హరితహారం వల్ల గ్రామాలు మొక్కలతో పచ్చగా ఉన్నాయని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హరితహారం కార్యక్రమాన్ని మండల పరిధిలోని మద్దులపల్లిలో సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో డీఆర్డీవో విద్యాచందన, మద్దులపల్లి సర్పంచ్ కర్లపూడి సుభద్ర, ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బెల్లం వేణు గోపాల్, డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, ఏదులాపురం పీఏసీఎస్ చైర్మన్ లక్ష్మణ్, మారెమ్మ ఆలయ చైర్మన్ మట్టా వెంకటేశ్వరరావు, ఎంపీడీవో అశోక్‌కుమార్, నాయకులు గూడ సంజీవ రెడ్డి, దర్గయ్య, రమణయ్య, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సత్తుపల్లి : భావితరాల మనుగడ కొనసాగించడానికి మనం సంపదను సృష్టించి ఇచ్చేకన్నా మంచి పర్యావరణాన్ని అందించి మానవజాతిని రక్షించుకుందామని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పిలుపునిచ్చారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సత్తుపల్లి డివిజన్ అటవీశాఖ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక అర్బన్ పార్కులో హరితదినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సండ్ర ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా అటవీశాఖ వారు ఏర్పాటు చేసిన వివిధ రకాల వృక్షజాతులు, వాటి ఫలసంపద ఎగ్జిబిషన్‌ను తిలకించారు. అనంతరం పార్కులో మొక్కలు నాటారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే సండ్ర మాట్లాడారు. రూ. 10వేల కోట్లు వెచ్చించి ఇప్పటివరకు 273కోట్ల మొక్కలను నాటడం జరిగిందన్నారు. హరితాహార కార్యక్రమం ప్రారంభించాక తెలంగాణలో 8.7శాతం గ్రీనరీ సమోదయిందన్నారు. అటవీ డివిజనల్ అధికారి మంజుల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ కూసంపూడి మహేశ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఆత్మ చైర్మెన్ వనమా శ్రీనివాసుదేవరావు, ఏసీపీ బొజ్జా రామానుజం, ఆర్డీవో సూర్యనారాయణ, కమిషనర్ కోడూరు సుజాత, ఎంపీపీ దొడ్డా హైమవతిశంకరరావు, ఎంపీడీవో చిట్యాల సుభాషిణి, రేంజర్ వెంకటేశ్వర్లు, తహసీల్దారు శ్రీనివాసరావు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎస్కే రఫీ, అంకమరాజు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

కూసుమంచి : నాటిన ప్రతి మొక్కను సంరక్షించి, మొక్కలను వక్షాలుగా ఎదిగే వరకు మనమందరం బాధ్యత తీసుకోవాలని అప్పుడే వృక్షాల ద్వారా వాతావరణంలో సమతుల్యత ఏర్పడి సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని నాయకన్‌గూడెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగముగా హరితోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సంపద వనాన్ని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో కలెక్టర్ పివి గౌతమ్, డిఆర్‌డిఎ పిడీ విద్యాచందన, ఎంపీపీ భానోత్ శ్రీనివాస్‌నాయక్, తహసిల్దార్ మీనన్, వైస్ ఎంపీపీ కంచర్ల పద్మా వీరారెడ్డి, ఎంపీడీవో కరుణాకర్‌రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, గ్రామ సర్పంచ్ కాసాని సైదులు పాల్గొన్నారు.

బోనకల్ : హరితహారంలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించవలసిన బాధ్యత ప్రజలందరిపై ఉందని జిల్లా పరిషత్ సీఈవో వింజం వెంకట అప్పారావు అన్నారు. మండల పరిధిలోని బోనకల్, చిరునోముల గ్రామ పంచాయితీల లలో సోమవారం జరిగిన హరితోత్సవ కార్యక్రమాలలో జిల్లా పరిషత్ సీఈవో వింజం వెంకట అప్పారావు పాల్గొన్నారు. ఈ రెండు గ్రామాలలో అప్పారావు మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఎంపీపీ కంకణాల సౌభాగ్యం, ఎంపీడీవో బోడెపూడి వేణుమాధవ్, ఎంపీఓ వ్యాకరణం వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి ఆయా గ్రామాల సర్పంచులు ములకారపు రవి, భూక్య సైదా నాయక్ పంచాయతీ కార్యదర్శులు బంధం అర్జున్, దామల్ల కిరణ్ ఏపీవో బసవోజు కృష్ణకుమారి ఈసి పిల్లుట్ల కిరణ్ కుమార్ టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం లక్ష్మీపురం గ్రామపంచాయతీ నందు ఏర్పాటుచేసిన రీడింగ్ గదిని ఆయన సందర్శించారు.

నేలకొండపల్లి : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం హరిత దినోత్సవాన్ని గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించారు. ప్రతి గ్రామపంచాయతీలో ప్రజా ప్రతినిధులు, అధికారుల ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. నేలకొండపల్లి మండల కేంద్రంలోని డిగ్రీ కళాశాల ఆవరణంలో హరిత దినోత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమాన్ని జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపీపీ వజ్జా రమ్య ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కే.జమలారెడ్డి, సర్పంచ్ రాయపూడి నవీన్, ఎస్సై జి.స్రవంతి, ఏపీఎం అశోక్‌రాణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ పరంజ్యోతి, పంచాయత్ సెక్రెటరీ దేవేందర్, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం : పచ్చదనం ప్రగతికి సంకేతాలని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటు చేసిన తొమ్మిదో విడత హరితోత్సవ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ మొక్కలు నాటారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హరితహారం కార్యక్రమంలో పోలీస్ కమిషనర్‌తో పాటు నగర మేయర్ నీరజ, కార్పొరేటర్ లక్ష్మి, ఖమ్మంటౌన్, ఏసీపీ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ మొక్కలు నాటారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్ర బోస్, అడిషనల్ డీసీపీ కుమారస్వామి, ఏసీపీ గణేష్, ప్రసన్న కుమార్, వెంకటస్వామి, ఆర్ఐలు రవి, శ్రీనివాస్, సాంబశివరావు, శ్రీశైలం, సిఐలు చిట్టిబాబు, తుమ్మ గోపి, స్వామి, శ్రీధర్, అంజలి, సత్యనారాయణ, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

ముదిగొండ : బారాస ప్రభుత్వ హయాంలో పచ్చదనం పరిశు భ్రతలో మండలం బేస్ గా ఉందని జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు అన్నారు.దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని న్యూలక్ష్మీపురం గ్రామంలో సోమవారం ఆయన పర్యటించారు.ఈసందర్భంగా హరితహారం నర్సరీని సందర్శించి పరిశీలించి మొక్కలను నాటి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీడి చుంచు శ్రీనివాసరావు, తాసిల్దార్ జి శిరీష,ఎంపీపీ సామినేని హరిప్రసాద్, ఎంపీడీవో డి శ్రీనివాసరావు, ఎంపిఓ పి.సూర్యనారాయణ, రైతు సమన్వయసమితి మండల కన్వీనర్ పోట్ల ప్రసాద్,గ్రామ సర్పంచ్ వాగదాని కన్నయ్య,ఎంపిటిసి సభ్యురాలు నానబాల మాధవి,పంచాయతీ కార్యదర్శి ఓబినబోయిన రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

కారేపల్లి : కారేపల్లి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి శ్రీ కోటమైసమ్మ ఆలయ ప్రాంగణంలో సోమవారం హరితహారం నిర్వహించారు. దేవదాయశాఖ కొత్తగూడెం డివిజణ ఇన్‌స్పెక్టర్ బెయిలోసింగ్ ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయం పరిసరాలు పకృతి వనంలా మారాలని ఆకాంక్షించారు. దేవాదాయశాఖ కమీషనర్ ఆదేశాలతో కారేపల్లి మండలంలోని ఆలయ ట్రస్ట్ భూముల పరిరక్షణకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. దానిలో భాగంగా ఎంజాయ్‌మెంట్ సర్వే చేస్తూ భూములకు హద్దురాళ్ల ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కౌలు సక్రమంగా చెల్లించని రైతులపై చర్యలు తీసుకుంటామని వారిని దేవాదాయ భూముల నుండి తొలగించనున్నట్లు తెలిపారు. కౌలు సకాలం చెల్లించి సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఈవో వేణుగోపాలచార్యులు, జోనల్ సర్వేయర్ అనిల్‌కుమార్, ఆలయ ప్రధాన అర్చకులు కొత్తలంక కైలాసశర్మ, సిబ్బంది మూడు మోహన్‌చౌహన్, పర్స సాయి తదితరులు పాల్గొన్నారు.

చింతకాని : పుడమి పులకరించెలా ప్రకృతి పరవశించేలా హరితహారం పథకం రాష్ట్రంలో విప్లవాత్మమైన మార్పును సష్టించిందని, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మెన్ కొండబాల కోటేశ్వరరావు అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు పురస్కరించుకుని లచ్చగూడెంలో జరిగిన హరితహారం దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ గురిజాల ఝాన్సీ, వైస్ ఎంపీపీ హనుమంతరావు, రైతు బంధు సమితి జిల్లా కమిటీ సభ్యులు మంకెన రమేష్, ఎంపీవో మల్లెల రవీంద్ర ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

ఎర్రుపాలెం : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్, గురుకుల పాఠశాల, కస్తూరిబా ఆవరణంలో హరిత దినోత్సవంలో భాగంగా ఎంపీపీ దేవరకొండ శిరీష, ఎస్సై సురేష్, ప్రిన్సిపల్స్ పద్మావతి, సరిత, మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, ఎంపీడీవో శ్రీనివాసరావుతో కలిసి మొక్కలను నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ మొగిలి అప్పారావు, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పంబి సాంబశివరావు, వైస్ ఎంపీపీ రామ కోటేశ్వరరావు, ఎంపీటీసీలు సగ్గుర్తి కిషోర్, షేక్ మస్తాన్ వలి, ఏపీఎం వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శిరీష, చెన్నం రాము, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి

• కలెక్టరేట్‌లో మొక్కలు నాటిన కలెక్టర్

నవతెలంగాణ-పాల్వంచ



పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని కలెక్టర్ అనుదీప్ తెలిపారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం నిర్వహించిన తెలంగాణ హరితోత్సవ కార్యక్రమంలో ఐడీఓసీ కార్యాలయంలో మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవులు తరించిపోవడం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతిన్నదని తద్వారా భావితరాలకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని గ్రహించిన రాష్ట్ర ప్రభుత్వం మొక్కలు పెంచేందుకు పెద్ద ఎత్తున హరితహరం కార్యక్రమాన్ని చేపట్టినట్టు చెప్పారు. జిల్లాలో ప్రధాన రహదారులు పక్కన, పల్లె, పట్టణ ప్రకృతి వనాలల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ అశోక్ చక్రవర్తి, ఏవో గన్య, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

రెడ్డిపాలెంలో వడదెబ్బతో వ్యక్తి మృతి

నవతెలంగాణ-బూర్గంపాడు

మండల పరిధిలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో మూడురోజుల క్రితం వడదెబ్బకు గురై మృతిచెందిన వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు సోమవారం గుర్తించారు. భద్రాచలం పట్టణానికి చెందిన బూరుగు భాస్కర్(42) కుటుంబ కలహాలతో గత రెండున్నర ఏళ్లుగా నాగినేనిప్రోలులో ఒంటరిగా ఉంటూ ట్రాక్టర్ డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. గత శనివారం గ్రామానికి సమీపంలోని ఓ పొలంలోని సమాధిపై పడుకున్నాడు. తీవ్రమైన వడగాలులకు దాహంతో వడదెబ్బకు గురై మృతి చెందాడు. అతనిని రెండు రోజులుగా ఎవరు గుర్తించలేదు. సోమవారం ఆ ప్రాంతంలో దుర్వాసన వస్తుండటంతో స్థానికులు వడదెబ్బతోనే అతను మృతిచెంది వుంటాడని స్థానికులు భావిస్తున్నారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు అక్కడకు చేరుకుని పరిశీలించి పోస్ట్ మార్టం నిర్వహించారు. అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అందజేశారు.

పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

నవతెలంగాణ-భద్రాచలం రూరల్



మధ్యాహ్న భోజన పథకం కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని ఆ యూనియన్ సీఐటీయూ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సమస్యలపై మండల విద్యాధికారి ఎంఈఓకి సోమవారం మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ పట్టణ కన్వీనర్ ఎం.బి.నర్సారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి స్వయంగా అసెంబ్లీలో రూ.2000 వేతనం పెంచుతూ ప్రకటించిన దానిని వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటివరకు వెయ్యి రూపాయలు వేతనంతో పనిచేస్తున్న కార్మికులకు కనీసం వంట బిల్లులు కూడా సక్రమంగా ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడం ఏ మాత్రం సరైనది కాదన్నారు. గుర్తింపు కార్డులు, కాటన్ దుస్తులు, యూనిఫామ్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రామిక మహిళా పట్టణ కన్వీనర్ మర్లపాటి రేణుక, మధ్యాహ్న భోజన పథకం కార్మిక యూనియన్ పట్టణ కార్యదర్శి పిలక శివమ్మ, సభ్యులు రమ, పద్మ, నాగమణి, పాపమ్మ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించకుండా దశాబ్ది ఉత్సవాలు ఏంటి?

• ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పవన్ కుమార్

నవతెలంగాణ-చంద్రగుండ



ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులు అడ్డు, అదుపు లేకుండా వసూలు చేస్తున్నారని అరికట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గార్లపాటి పవన్ ప్రభుత్వం డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఎంఈఓ ఆఫీస్ ముందు ధర్నా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎంఈఓ కార్యాలయం అందజేశారు. ఈ ధర్నా ఉద్దేశించి పవన్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో పాఠశాలలు ప్రారంభమైనప్పటికీ విద్యార్థులకు ఇంతవరకు కూడా పాఠ్యపుస్తకాలు అందనటువంటి పరిస్థితి ఉందన్నారు. దీనితోపాటు గత ఏడాది తీసుకున్న కొలతలు భాగంగా ఇంతవరకు కూడా విద్యార్థులకు యూనిఫామ్స్ ఇవ్వనటువంటి పరిస్థితి ఉందన్నారు. రాష్ట్రంలోని ఉపాధ్యాయ ఎంఈఓ, డీఈవో పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. వీటిని తక్షణమే భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పి.పవన్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

విప్ రేగా కాన్వాయ్‌కు స్వల్ప ప్రమాదం

• పాక్షికంగా దెబ్బతిన్న రెండు వాహనాలు

నవతెలంగాణ-బూర్గంపాడు

బూర్గంపాడు మండల పరిధిలోని ముసలి మడుగులోని సందెళ్లరామాపురం వద్ద సోమవారం హరితోత్సవం కార్యక్రమం ముగించుకుని కొత్తగూడెం వెళుతున్న ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు కాన్వాయ్‌కు ట్రాక్టర్ అడ్డురావడంతో స్వల్పప్రమాదం చోటుచేసుకుంది. ఈ సంఘటనలో కాన్వాయ్‌లో ఉన్న రేగాకు ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఈ క్రమంలో కాన్వాయ్‌లోని రెండు వాహనాలు స్వల్పంగా దెబ్బతిన్నాయి. ఎలాంటి ప్రమాదం లేకపోవడంతో కొత్తగూడెంలోని లక్ష్మీదేవిపల్లి పర్యటనకు రేగా కాంతారావు బయలుదేరి వెళ్లారు.

హరితహారంలో మొక్కలు నాటిన ప్రజా ప్రతినిధులు


నవతెలంగాణ-అశ్వాపురం

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. మొండి కుంట గ్రామపంచాయతీలో సర్పంచ్ మర్రిమల్లారెడ్డి ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమం బృహత్ పల్లె ప్రకృతి వనంలో ఘనంగా ఈ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా 250 మొక్కలను నాటారు. అదేవిధంగా మండల కేంద్రంలో సర్పంచ్ బానోత్ శారద, బీసీ హాస్టల్లో డెవలప్మెంట్ అధికారి ఇందిర, మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని రైతు వేదికలో అధికారులు పెద్ద ఎత్తున ఆయా కార్యక్రమంలో వారు మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ బానోత్ వీరన్న, బీసీ హాస్టల్ వార్డెన్ టీవీ నరసింహారావు, సిబ్బంది రమేష్, రాజారెడ్డి, ఉప సర్పంచ్ సుదీర్, ఎంపీటీసీ కమటం నరేష్, సెక్రటరీ వేణు ప్రియ, ఫీల్డ్ అసిస్టెంట్ భాస్కర్ పాల్గొన్నారు.

పాఠశాలల ప్రారంభోత్సవానికి నేడు ఎమ్మెల్యే రాక

చంద్రుగొండ : మన ఊరు మనబడి పనులు పూర్తి చేసుకున్న దామరచర్ల, బెండలపాడు పాఠశాలను నేడు అశ్వరావు పేట శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు ప్రారంభించినట్లు మండల విద్యాశాఖ అధికారి సత్తెనపల్లి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా దామరచర్ల పాఠశాలను 11:30, బెండలపాడు పాఠశాలలు 12 గంటల సమయంలో ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు పాల్గొన్ని విజయవంతం చేయాలని కోరారు.

అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలి



ములకలపల్లి : అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పోడియం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించుకోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద వారందరికీ ఇల్లు, ఇంటి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 57 సంవత్సరాలు నిండిన వృద్ధులకు పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కొత్తగా దరఖాస్తు పెట్టుకున్న పెన్షన్ దారులందరికీ వెంటనే పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత నాలుగేళ్లుగా పెండింగ్లో ఉన్న రేషన్ కార్డులను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గౌరీ నాగేశ్వరరావు, ఊకంటి రవికుమార్, గొగ్గల ఆదినారాయణ, మాలోత్ రావుజా, నిమ్మల మధు, బైరు ప్రసాద్, కుంజా రామ్మూర్తి, బుగ్గ వెంకట నరసమ్మ, కీసర వెంకటరావు, సోయం వీరస్వామి, గోపగాని లక్ష్మీ నరసయ్య, పద్దం తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

పచ్చదనంతో కళకళలాడుతున్న ఆళ్ళపల్లి రేంజ్

నవతెలంగాణ-ఆళ్ళపల్లి



అటవీశాఖతో పాటు రాష్ట్ర ప్రభుత్వం గడిచిన తొమ్మిదేళ్లుగా హరితహారం కార్యక్రమం నిర్వహిస్తున్న నేపథ్యంలో ఆళ్ళపల్లి రేంజ్ పచ్చదనంతో కళకళలాడుతున్నదని స్థానిక రేంజర్ కె.నరసింహారావు అన్నారు. ఈ మేరకు సోమవారం మండల పరిధిలోని చింతోళ్లగుంపు గ్రామ సమీపాన గల ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో ఆయన రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని "హరితోత్సవం" కార్యక్రమంలో భాగంగా పలు రకాల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం జరిగిన సమావేశంలో రేంజర్ మాట్లాడుతూ.. ఆళ్ళపల్లి రేంజ్ పరిధిలోని మూడు సెక్షన్‌లలో గల 17 బీట్‌లలో ఉత్సవాల్లో భాగంగా 41000 వేల మొక్కలు నాటడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామారావు, ఎంపీఓ బి.శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య, సర్పంచ్ కోటేశ్వరరావు, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ బి.సూక్య, బీట్ ఆఫీసర్‌లు బి.నారాయణ సింగ్, బి.రమేష్, తదితరులు పాల్గొన్నారు.

అడవి మీదే మానవుని మనుగడ

• విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు

నవతెలంగాణ-లక్ష్మీదేవిపల్లి





రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన హరిత హారం కార్యమంలో రాష్ట్రంలోని 4 కోట్ల మంది ప్రజలు పాల్గొంటున్నారని, మానవుని మనుగడ అడవి మీద ఆధారపడి ఉందని, మొక్కలు నాటడం నాలుగున్నర కోట్ల మంది ప్రజానీకం ఛాలెంజ్‌గా తీసుకుంటున్నారని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సావాలలో భాగంగా సోమవారం తెలంగాణకు హరితోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రేగా కాంతారావు మాట్లాడారు. అడవుల పెంపకానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తరిగిపోయిన అటవీ సంపదను పునరుద్ధించేందుకు చేపట్టిన చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నట్లు చెప్పారు. దేశంలో ఎక్కడ లేనటువంటి ప్రయత్నం చేస్తూ ఊహించినటువంటి విధంగా మనం గొప్పగా చెప్పుకునే విధంగా తెలంగాణ ఉందని చెప్పారు.

అటవి సంపదను కాపాడుకోవాలి : కలెక్టర్

అటవి సంపదను కాపాడుకోవాల్సిన అవసరం అందరిపై ఉన్నదని కలెక్టర్ అనదీప్ తెలిపారు. చెట్లు ప్రాముఖ్యతను గమనించి చెట్లను కాపాడేందుకు ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. పోడు సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టినట్లు వివరించారు. పోడు సమస్య పరిష్కారానికి ఒక సంవత్సరం పాటు కటోరమైనటువంటి కృషి చేశామని సహకారం అందించినటువంటి అటవీ సిబ్బందినకి ధన్యవాదాలు తెలిపారు. అడవులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై అన్నదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ప్రారంభించడానికి ముందు అటవీ శాఖ ప్రగతి నివేదికను జిల్లా అటవీశాఖ అధికారి లక్ష్మణ్ రంజిత్ నాయక్ చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియ, అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, ఎస్పీ వినీత్.జి, ఐటిడిఏ పీఓ గౌతం, జిల్లా జడ్పి వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు, ఎంపీపీ భూక్యా సోనా, లక్ష్మీదేవిపల్లి సర్పంచ్ తాటి పద్మ, జడ్పిటిసిలు, ఎంపిటిసిలు తదితర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

తెలంగాణకు మణిహారం హరితహారం

బూర్గంపాడు : తెలంగాణ రాష్ట్రంలో మొక్కలను నాటి పచ్చదనం కల్పించాలనేది సీఎం కేసీఆర్ ప్రధాన లక్ష్యమని విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. సోమవారం మండలంలోని ముసలిమడుగు గ్రామపంచాయతీ పరిధిలోని సందేళ్లపాడు ఫారెస్ట్ నర్సరీలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెలంగాణ హరితోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు. పలువురు ఫారెస్ట్ సిబ్బందిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావితరాలకు స్వచ్ఛమైన, కాలుష్య రహిత హరిత తెలంగాణ సాధన కోసం స్పష్టమైన కార్యాచరణతో ప్రభుత్వం ముందుకు సాగు తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పోడియం ముత్యాలమ్మ, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, మండల పార్టీ యువజన విభాగం అధ్యక్షులు గోనెల నాని, ముసలమడుగు సర్పంచ్ వెంకటరమణ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నారు.



ఆకుపచ్చని తెలంగాణాగా తీర్చిదిద్దడమే కేసీఆర్ లక్ష్యం

మణుగూరు : ఉమ్మడి రాష్ట్రంలో ప్రత్యేక అస్తిత్వం కోసం ఆరాటపడిన తెలంగాణ రాష్ట్ర సాధన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో ప్రకృతి పునర్జీవనం దిశగా రాష్ట్రం వడివడిగా అడుగులు వేస్తున్నదని ఆయన ఆలోచనలోంచి పుట్టిందే తెలంగాణకు హరితహారం పథకం మంచి ఫలితాలను సాధిస్తుందని విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. సోమవారం మండలంలోని రథం గుట్ట అర్బన్ పార్క్ నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెలంగాణ హరితోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై పలు రకాల మొక్కలు నాటారు. అనంతరం అటవీ శాఖ వారి బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. పర్యావరణాన్ని కాపాడితేనే మానవాళికి మనుగడ సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. గ్రామాలు పచ్చగా పరిశుభ్రంగా ఉండాలంటే ప్రజల భాగ్యస్యం ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌డీఓ సయ్యద్ మక్షుద్ మోహియుద్దీన్, ఎఫ్ఆర్‌వో ధ్వల్య, శిక్షణ అధికారులు ఎస్కే ముజాయుద్దీన్, జడ్పీటీసీ పోషం నరసింహారావు, పీఏసీఎస్ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు, తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో చంద్రమౌళి, మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు, సర్పంచులు, ఎంపీటీసీలు అధిక సంఖ్యలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఫారెస్ట్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.





బెల్లంకొండ ప్రసాద్ కుటుంబానికి తాళ్లూరి పంచాక్షరయ్య పరామర్శ

నవతెలంగాణ-బూర్గంపాడు

బూర్గంపాడు మండలం తాళ్లగొమ్మూరు పంచాయతీకి చెందిన బెల్లంకొండ ప్రసాద్ సతీమణి బెల్లంకొండ లక్ష్మీ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న తాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు తాళ్లూరి పంచాక్షరయ్య, ఇరవెండి మాజీ ఎంపీటీసీ సభ్యుడు వల్లూరిపల్లి వంశీకృష్ణ సోమవారం వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. లక్ష్మీ చిత్రపటం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ రామారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యా, ఆధ్యాత్మిక, అమరుల సంస్మరణ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

• కలెక్టర్ అనుదీప్

నవతెలంగాణ-పాల్వంచ



జూన్ 20వ తేదీ మంగళవారం నిర్వహించనున్న తెలంగాణ విద్యాదినోత్సవ కార్యక్రమం ఐడిఓసీ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు కలెక్టర్ అనుదీప్ తెలిపారు. 20వ తేదీన నిర్వహించనున్న తెలంగాణ విద్యాదినోత్సవం, 21వ తేదీన నిర్వహించనున్న తెలంగాణ అధ్యాత్మిక దినోత్సవం, 22వ తేదీన నిర్వహించనున్న అమరుల సంస్మరణ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ సోమవారం విద్యాశాఖ తెలంగాణ ఉద్యమకారులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని విద్యా సంస్థల్లో పాఠశాల నుంచి విశ్వవిద్యాలయం వరకు, అన్ని గురుకుల పాఠశాలలు, వైద్య ఇంజినీరింగ్, పాలిటెక్నిక్, ఐటీఐ, ఫారెస్ట్, అగ్రికల్చర్, హార్టికల్చర్, వెటర్నరీ, మత్స్యశాఖ తదితర అన్ని విద్యాసంస్థల్లో ఉదయం పతాక వందనం చేయాలన్నారు. తదనంతరం సభ నిర్వహించాలని, విద్యారంగంలో తెలంగాణ సాధించిన విజయాలను వివరించాలని ఆయన చెప్పారు. ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న మనఊరు-మన బడి పాఠశాలల ప్రారంభోత్సవంతో పాటు రీడింగ్ రూములు ప్రారంభించాలని చెప్పారు. పిల్లలకు వ్యాసరచన, చిత్రలేఖనం, పాటల పోటీలు, తదితర కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

జూన్ 21వ తేదీ బుధవారం తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవంలో జిల్లాలోని దేవాలయాలు, మసీదులు, చర్చిలు, ఇతర ప్రార్థనా మందిరాలకు అలంకరణ చేయాలన్నారు. దేవాలయాల్లో వేద పారాయణం, మసీదులు, చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేయాలని చెప్పారు. ప్రముఖ క్షేత్రాల్లో ప్రత్యేక భక్తి, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు హరికథలు, పురాణ ప్రవచనాలు తదితర కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమాలకు ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని చెప్పారు. జూన్ 22వ తేదీ గురువారం అమరుల సంస్కరణ కార్యక్రమం నిర్వహించాలని చెప్పారు. గ్రామ పంచాయతీలు ఉదయం 11 గంటలకు సమావేశం కావాలన్నారు. అమరులకు శ్రద్ధాంజలి ఘటించి, మౌనం పాటించాలని చెప్పారు. అమరుల సంస్మరణ తీర్మానం చేయాలన్నారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, మండల పరిషత్తులు, జిల్లా పరిషత్తులలో శ్రద్ధాంజలి ఘటించి రెండు నిమిషాలు మౌనం పాటించాలన్నారు. నిర్ణీత ఫార్మాట్ లో ప్రభుత్వ ఆదేశాల మేరకు అమరుల సంస్మరణ తీర్మానాలు చేయాలన్నారు. రాష్ట్రంలోని అన్ని విద్యాలయాల్లో ప్రార్థనా సమావేశంలో అమరుల స్మృతిలో 2 నిమిషాలు మౌనం పాటించాలని, వారి త్యాగాలను గురించి ప్రస్తుతించాలన్నారు. నియోజకవర్గాల్లో ఉదయం అమరవీరుల స్థూపాల వద్ద శ్రద్ధాంజలి ఘటించాలని చెప్పారు.

మొక్కలు నాటిన ఎమ్మెల్యే మెచ్చా

• విద్యార్థులకు సన్మానం

నవతెలంగాణ-దమ్మపేట



తెలంగాణ హరితోత్సవంలో భాగంగా ప్రభుత్వ గురుకుల బాలికల కళాశాల ప్రాంగణంలో ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మొక్కలు నాటారు. మండలంలోని అంకంపాలెం గ్రామంలో మొక్కలు నాటిన అనంతరం రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీలను మెచ్చా శాలువాతో సత్కరించి అభినందించారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీలను శాలువాతో సత్కరించి అభినందించారు. అనంతరం రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, విద్యను బోధిస్తున్న కళాశాల ప్రధానోపాధ్యాయులు మెచ్చా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మన కళాశాలలో హరితహరం మొక్కలు నాటడం అదృష్టంగా భావిస్తున్నాని, మన వారసులకు, రానున్న తరాలకు ఆస్తులు పంచడం కన్నా స్వచ్ఛమైన గాలిని, నివాస యోగ్యమైన ప్రకృతి పరిసరాలను అందించాలనే గొప్ప సంకల్పం హరితహరనికి ఉందని, ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుచూపు రానున్న తరాలు ఆనందంగా జీవించాలనే హరితాహరంను ప్రారంభించారన్నారు. ఈరోజు మనం ఎటు చూసినా తెలంగాణ పచ్చగా కనిపిస్తుందంటే అది ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనేనన్నారు. మొక్కలు నాటే విషయంలో విద్యార్థులు కూడా చురుకుగ్గా పాల్గొని మొక్కలు నటడంతో పాటు వాటిని సంరక్షించుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, ఎంపీపీ సోయం ప్రసాద్, వైస్ ఎంపీపీ దారా మల్లికార్జున్ రావు, ఎంపీటీసీ సోడెం లక్ష్మి, సర్పంచ్ లావణ్య భరత్, అర్లపెంట సర్పంచ్ వంక ముత్యాల రావు, కొయ్యల అచ్యుత్ రావు, రాయల నాగేశ్వరరావు, ప్రభాకర్, రమేష్, రెడ్డిమల్ల నాగయ్య, తహసీల్దార్ స్వామి, ఆర్‌సిహెచ్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



రైతు రుణమాఫీ తక్షణమే చేయండి

• కాసాని ఐలయ్య

నవతెలంగాణ-సుజాతనగర్

లక్ష రూపాయలలోపు ఉన్న రైతులకు రుణమాఫీ తక్షణమే చేయాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసాని ఐలయ్య డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహసీల్దార్ సునీల్ రెడ్డికి రైతు సంఘం నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసీఆర్ లక్ష లోపు ఉన్న రైతులకు రుణమాఫీ చేస్తానని చెప్పి నేటికీ అమలు చేయలేదని అన్నారు. దీనివలన రైతులకు బ్యాంకులు రుణాలు రీ షెడ్యూల్ చేయలేదని తెలిపారు. రైతులు ప్రైవేటు వ్యక్తుల వద్ద అధిక వడ్డీలకు రుణాలు తీసుకొని తీర్చలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసి కొత్త రుణాలు మంజూరు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి కున్సోత్ ధర్మ, రైతు సంఘం మండల కార్యదర్శి ఉడుగుల శ్రీకాంత్, పుల్లయ్య, షణ్ముఖ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

• మున్సిపల్ కమిషనర్‌కు వినతి

నవతెలంగాణ-మణుగూరు



కొత్త కొండాపురం తాగునీటి సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్‌కు గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. సోమవారం మున్సిపల్ కమిషనర్ ఉమా మహేశ్వరరావు వినతి పత్రాన్ని అందజేశారు. మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని కొత్త కొండాపురం గ్రామంలో 70 కుటుంబాల వరకు గిరిజనులు నివసిస్తున్నారని గ్రామస్తుల అభ్యర్థన మేరకు 20 ఏళ్ల క్రితం సింగరేణి యాజమాన్యం ఆ గ్రామానికి పైప్ లైన్ ద్వారా తాగునీటి వసతిని కల్పిస్తున్నారు. పైపులు చిన్నవి కావటం, తుప్పు కూడా పట్టడంతో నీళ్లు రావడం లేదన్నారు. ఈ విషయమై సింగరేణి అధికారులను సంప్రదించగా పైప్ లైన్లు వేయటం వరకే కానీ తర్వాత వాటి నిర్వహణ కానీ నీళ్ళు అందించే బాధ్యత కానీ తమకు ఉండదు అన్నారు. మున్సిపాలిటీ వారిని సంప్రదించాలని తెలిపారు. కమిషనర్ సానుకూలంగా స్పందించారని సమస్య పరిష్కారానికి తగు చర్యలు చేపట్టడంతో పాటు తాత్కాలిక పరిష్కారానికి అప్పటివరకు మున్సిపాలిటీ వాటర్ ట్యాంకర్‌తో తాగునీరు సప్లై చేస్తామని హామీ ఇచ్చారని వారు తెలిపారు. అలాగే కొండాపురంలో స్మశాన వాటిక స్థలం కేటాయించాలని మున్సిపాలిటీ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నాజర్ పాషా, కాటిబోయిన నాగ స్వరూప, కాటిబోయిన నరసింహారావు, పిచ్చమ్మ, నరసమ్మ, బంగారి కుమారి తదితరులు పాల్గొన్నారు.

కుల ధృవీకరణ పత్రాల కోసం ఏపీ తరహాలో జీవో జారీ చేయాలి

• మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు పూదోట సూరిబాబు

నవతెలంగాణ-దుమ్ముగూడెం



కాపు కులస్తులకు మున్నూరుకాపు కుల ధృవీకరణ పత్రాల జారీ కోసం ఏపీ తరహాలో ప్రత్యేక జీవో జారీ చేయాలని మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు పూదోట సూరిబాబు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏపి ప్రభుత్వం రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ నుండి ఏపిలో కలసిన చింతూరు, విఆర్‌పురం, కూనవరం, ఎటపాక మండలాల్లో ఉన్న కాపు కులస్తులందరికీ మున్నూరు కాపు బిసి(డి) సర్టిఫికెట్లు అందజేయాలని ప్రత్యేక జీవో జారీ చేయడం జరిగిందన్నారు. సోమవారం మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య పటేల్ పిలుపు మేరకు డివిజన్ కన్వీనర్ ధనపనేని వెంకటేశ్వర్లు సూచనలతో రాష్ట్ర వ్యాప్త కార్యక్రమంలో భాగంగా దుమ్ముగూడెం మున్నూరు కాపు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ మణిధర్‌కు అందజేశారు. సానుకూలంగా స్పందించిన తహశీల్దార్ తన పరిధిలో ఉన్న డిమాండ్లను తాను పరిష్కరించడంతో పాటు ఉన్నతాధికారులకు నివేదిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం జరిగిన సమావేశంలో సూరిబాబు మాట్లాడుతూ..రెవిన్యూ అధికారులు మున్నూరు కాపు కుల ధృవీకరణ పత్రాల జారీ విషయంలో అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. మున్నూరు కాపులకు లక్ష రూపాయల బీసీ రుణాలు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం మండల ప్రధాన కార్యదర్శి కొమ్ము బాలకృష్ణ, రైతు సంఘం మండల అధ్యక్షులు తంతరపల్లి వెంకటేశ్వరరావు, మండల ఉపాధ్యక్షులు పత్తివాడ జగదీష్, కోశాధికారి కొమ్ము జితేందర్, సహాయ కార్యదర్శులు కొమ్ము సురేందర్, ఆకుల వీరమోహన్, తంతరపల్లి సాగర్, యాసాల ముత్యాలరావు, కార్యవర్గ సభ్యులు ఆకుల రామకృష్ణ, చిర్తాని చంద్రశేఖర్, మందా హరిబాబు, చిర్తాని సత్యనారాయణ, పూదోట శ్రీనివాసరావు, బిల్లా చంద్రశేఖర్, కొమ్ము సురేష్, పిట్టా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

జీఎంగా బాధ్యతలు చేపట్టిన జాన్ ఆనంద్

• పుట్టినిల్లైన ఇల్లందుకు రావడం ఆనందకరం

నవతెలంగాణ-ఇల్లందు



సింగరేణి ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్‌గా జాన్ ఆనంద్ సోమవారం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏరియా ఉన్నతాధికారులు, ఉద్యోగులు అయనను శాలువా, పుష్ప గుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన జీఎం మాట్లాడుతూ ఏరియా జీఎంగా ఈ రోజు నుండి బాధ్యతలు స్వీకరిస్తున్నాని, సింగరేణికి పుట్టినిల్లైన ఇల్లందుకు జీఎంగా రావడం ఆనందంగా ఉన్నదని, ఏరియాలో బొగ్గు ఉత్పత్తికి, రవాణాకు నిర్దేశించిన దాని కంటే అత్యధికముగా సాధించడానికి కృషి చేస్తానని, అలాగే నూతన జెకెఓసి ప్రారంభించి ఇల్లందు ఏరియాకు పూర్వ వైభవం తీసుకు వస్తానని తెలిపారు. అధికారులు, యూనియన్ ప్రతినిధులు, ఉద్యోగులు, పట్టణ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు అందరు సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో యస్వోటు జియం మల్లారపు మల్లయ్య, రక్షణ అధికారి పంజాల శ్రీనివాసు, ఏజియం(ఐఇ) గిరిధర్ రావు, ప్రాజెక్ట్ ఆఫీసర్స్ వెంకటేశ్వర్లు, ప్రహ్లాద్ జీఎం కార్యాలయ విభాగాల అధిపతులు జి.వి మోహన్ రావు, వెంకట రామచంద్ర, విజయ శేకర్ బాబు, ఆనంద్, క్రిష్టఫర్, బాలాజీ నాయుడు, సుధాకర్, యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

- సీఐటీయూ మండల కన్వీనర్ చిలకమ్మ



నవతెలంగాణ-దుమ్ముగూడెం

మధ్యాహ్న భోజన కార్మికులకు గత నాలుగు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను తక్షణమే చెల్లించాలని సిఐటియు మండల కన్వీనర్ కొర్సా చిలకమ్మ డిమాండ్ చేశారు. సోమవారం సిఐటియు అనుబంధ మధ్యాహ్న భోజన పథకం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల విద్యావనరుల కేంద్రం వద్ద ధర్నా నిర్వహించి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కార్యాలయ సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశాన్ని ఉద్దేశించి చిలకమ్మ మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.2 వేలు పెంచుతున్నట్లు ప్రకటించి 18 నెలలు గడుస్తున్నప్పటికీ పెంచిన వేతనాలు నేటికీ అందజేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు చిన్నక్క, సీతమ్మ, చెల్లెమ్మ సుభద్ర, ముత్యాలక్క, తదితరులు పాల్గొన్నారు.

మణుగూరు పెండింగ్ బిల్లులు, వేతనాలు వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గద్దల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎంఈఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, మాట్లాడారు. నేటికి 18 నెలలు అయినప్పటికీ ఇప్పటికీ వేతనాల జీఓ అమలు కావడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఉప్పుతల నరసింహారావు, మధ్యాహ్న భోజన కార్మికులు శైలజ సారమ్మ, నాగయ్య, పద్మ సరోజన, అరుణ, మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ చేయాలి



నవతెలంగాణ-దమ్మపేట

రాష్ట్ర ప్రభుత్వం లక్ష లోపు రైతు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారని, ఇంతవరకు మాఫీ చేయాలేదని రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ లక్ష్మీనారాయణ మాట్లాడారు. రాష్ట్ర గవర్నమెంటు 2018 ఎన్నికల్లో రైతులందరికీ ఒక లక్ష రుణాలు మాఫీ చేస్తామని హామీ ఇచ్చి, ఇంతవరకు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మండల కార్యదర్శి మొహరంపూడి కేశవరావు, మోరంపూడి శ్రీనివాసరావు, పర్వత దీని కాంతారావు, కొలిగిపోగు శ్రీనివాసరావు, చెనుబోయిన బ్రహ్మయ్య, వెంకటేశ్వరరావు, పుల్లారావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సమ్మె చేపట్టిన మధ్యాహ్న భోజన కార్మికులు

- వంట చేసిన ఉపాధ్యాయులు



నవతెలంగాణ-అశ్వారావుపేట

మధ్యాహ్నం భోజనం కార్మికులకు పెండింగ్ బిల్లులు, వేతనాలు, గుడ్లు బిల్లులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండల వ్యాప్తంగా మధ్యాహ్నం భోజనం పథకం కార్మికుల యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో ఒక రోజు సమ్మెకు దిగారు. మండలంలో కార్మికులు సోమవారం విద్యాశాఖ మండల వనరుల కార్యాలయం వద్ద పెండింగ్ బిల్లులు విడుదల చేసేంతవరకు వంట చేయమని ఆ శాఖ మండల అధికారి కృష్ణయ్యకు తేల్చి చెప్పారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ మాట్లాడుతూ విద్యార్థులకు ఇస్తున్న మెనూకు బయట మార్కెట్లో ధరలతో పోల్చితే ఏ మాత్రం సరిపోవడం లేదన్నారు. పెరుగుతున్న ధరలకు తగ్గట్లుగా విద్యార్థులు మెనూ చార్జీలు పెంచాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వంట కార్మికులు యామిని, వెంకమ్మ, నాగ దుర్గ, చిలకమ్మ, ఈశ్వరమ్మ గోపమ్మ మురళీ తదితరులు పాల్గొన్నారు.

వంటలో నిమగ్నం అయిన ఉపాధ్యాయులు

పెండింగ్ బిల్లులు కై వంట కార్మికులు సమ్మెకు దిగడంతో చేసేదేమీ లేక కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులే వంట కార్మికులు పాత్ర పోషించారు. బోధన పక్కన పెట్టి వంట చేసి విద్యార్థులకు వడ్డించారు.

కామ్రేడ్ కనితి బుల్లయ్య వర్ధంతి



నవతెలంగాణ-దమ్మపేట

సీపీఐ(ఎం) నాయకులు, అమరజీవి కామ్రేడ్ కనితి బుల్లయ్య 27వ వర్ధంతి పార్టీ మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు అధ్యక్షతన ఎర్రన్నపేటలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వయంగాంగులు అనుచరుడుగా ఆనాడు జమీందారులు, జాకీర్దారులకు వాళ్ళ నియంతృత్వానికి వ్యతిరేకంగా పేద ప్రజలు, గిరిజనుల తరఫున మిలిటెంట్ పోరాటాలు బుల్లియ నిర్వహించారన్నారు. ఈ సందర్భంగా బుల్లయ్య స్మారక స్థూపం వద్ద పార్టీ జెండాను జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ లక్ష్మీనారాయణ ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కొలికిపోగు శ్రీనివాసరావు, నరసింహారావు, రాజిని, స్వామి, బ్రహ్మయ్య, నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలతో పచ్చలహారంలా పల్లెలు : ఎంపీపీ

దుమ్ముగూడెం : హరితహారం మొక్కలతో పల్లెలు పచ్చలహారం మారిపోయాయని ఎంపీపీ రేసు లక్ష్మీ అన్నారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో హరిత మొక్కలు నాటారు. అంజుబాక బృహత్ పల్లె ప్రకృతి వనంలో మాస్ ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా ఆమె మొక్కలు నాటారు. ఎంపిడిఓ ముత్యాలరావు, సిఐ దోమల రమేష్, ఈజీఎస్ అడిషనల్ పిఓ సుకన్య, ఈసి హరినాథ్, సర్పంచ్ మడకం నాగేంద్రబాబుతో పాటు ఆయా గ్రామ పంచాయితీలకు చెందిన సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

లక్ష్మీదేవి పల్లి దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హరితోత్సవం కార్యక్రమంలో కొత్తగూడెం మండల విద్యాశాఖ అధికారి బి.ఝాంకిలాల్ శ్రీనగర్ కాలనీ పంచాయతీలోని ఇందిరా నగర్ కాలనీ, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఆయన హరితోత్సవంలో పాల్గొని మొక్కలు నాటారు. పాఠశాల హెచ్ఎం జ్యోతిరాణి, సర్పంచ్ పూనెం నాగేశ్వరరావు, ఎస్ఎంసీ చైర్మన్ చాంద్ పాషా, టీచర్ ఇన్నయ్య సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపులకు రూ.లక్ష ఇవ్వాలి

పినపాక : మున్నూరు కాపులకు బీసీలకు ప్రభుత్వం ప్రకటించిన మాదిరిగా రూ.లక్ష ఇవ్వాలని మున్నూరు కాపు సంఘం నేతలు డిమాండ్ చేశారు. సోమవారం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య ఆదేశాల మేరకు తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ రాజారావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం ప్రధాన కార్యదర్శి తోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మున్నూరు కాపు కార్పొరేషన్‌కి రూ.500 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో బండి రమణయ్య, గీదా శీను, తదితరులు పాల్గొన్నారు.

సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా శ్రీనివాస్



జూలూరుపాడు : సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా శ్రీనివాస్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో అవాంఛనీయ సంఘటనలకు, శాంతి భద్రతలకు ఆటంకం కలిగించిన, కఠిన చర్యలు తీసుకుంటామాని, కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ముఖ్యంగా పేకాట, కోడిపందాలు, బెట్టింగులకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. శాంతి భద్రతల విషయంలో ప్రజలు సహకరించాలని కోరారు.

రైతులకు పాత రుణాలు మాఫీ చేసి కొత్త రుణాలివ్వాలి

జూలూరుపాడు : ప్రగతిశీల అఖిలభారతం రైతు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహసీల్దార్‌కి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భానొత్ ధర్మ పాల్గొని మాట్లాడుతూ రైతులకు ఖరీఫ్ సీజన్లో పాత అప్పులను రద్దుచేసి కొత్త రుణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రైతుల డిమాండ్లను నెరవేర్చాలని, లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని అన్నారు. ప్రజాపంథా అనుబంధ రైతు సంఘం జిల్లా నాయకులు లింగాల వీరభద్రం, నరేష్, మండల నాయకులు కంగాల వెంకటమ్మ, ధనవంతురావ్, శేఖర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

హరిత తెలంగాణనే ధ్యేయంగా హరితోత్సవం



నవతెలంగాణ-భద్రాచలం రూరల్

తెలంగాణ దశాబ్ది ఉత్సవలలో భాగంగా తెలంగాణ హరితోత్సవం కార్యక్రమం కూనవరం రోడ్‌లో గల పల్లె ప్రకృతి వనంలో గ్రామ పంచాయతీ వారి ఆధ్వర్యంలో సుమారు వెయ్యి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి మండల పరిషత్ స్పెషల్ ఆఫీసర్ నాగలక్ష్మి హాజరై మాట్లాడుతూ హరిత తెలంగాణనే లక్ష్యంగా ఈ హరితోత్సవం చేపట్టడం వలన పర్యావరణ పరిరక్షణ సాధ్యపడుతుందన్నారు. గత పదమూడు సంవత్సరాల నుండి మొక్కలు నాటటం వాటి పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తున్న గ్రీన్ భద్రాద్రి వారు అభినందనీయులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు బెల్లంకొండ రాంబాబు, ప్రధాన కార్యదర్శి శ్రీరంగం సంపత్, కోశాధికారి విష్ణుమొలకల సుబ్రహ్మణ్యం, గౌరవాధ్యక్షులు బోగాల శ్రీనివాస రెడ్డి, కామిశెట్టి కృష్ణార్జునరావు, లీగల్ అడ్వైజర్ పామరాజు తిరుమల రావు, ఆర్ఐ నర్సింహరావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా ఇండ్ల స్థలాల పోరాటం ఉధృతం చేస్తాం

బెదిరింపులకు పాల్పడితే బస్సు యాత్ర ఆగదు

- పేదలకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలి
- 27న రంగారెడ్డిలో బస్సు జాతా ముగింపు
- విలేకరుల సమావేశంలో ప్రజా సంఘాల పోరాట వేదిక, బస్సు జాత కన్వీనర్ ఎస్.వీరయ్య



నవతెలంగాణ-కొత్తగూడెం

పేదలకు రాజ్యాంగ బద్దంగా ఇవ్వాల్సిన ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా ఖాళీ స్థలాలలో గుడిసెలు వేసుకున్న పేదలపై పోలీసులను ఉసిగొలిపి దాడులకు పాల్పడటం సరైంది కాదని ప్రజా సంఘాల పోరాట వేదిక, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు, బస్సు జాత కన్వీనర్ ఎస్.వీరయ్య అన్నారు. ఇండ్ల సాధనకై ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో మహబూబాబాద్‌లో ప్రారంభించిన బస్ జాతా సోమవారం కొత్తగూడెం చేరుకుంది. ఈ సందర్భంగా ఈ సందర్భంగా సీపీఐ(ఎం) కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎస్.వీరయ్య మాట్లాడారు. పేదలపై పోలీసులు చేసిన దాడులను ఖండించకుండా ప్రజా ప్రతినిధులు తిరిగి పేదల మీదే దుర్భషలతో దాడులు చేయడం రాజ్యాంగ విరుద్దమని, ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న పేదలపై దాడి చేసి, వారిపై పెట్టిన కేసులు ఎత్తివేయాలన్నారు. పేదలందరికీ ఇంటి స్థలం పట్టాలు, డబల్ బెడ్ రూమ్ ఇవ్వాలన్నారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఇళ్ల స్థలాల పోరాటం ఉధృతం చేస్తామని, బస్సు యాత్ర బృందపై బెదిరింపులకు పాల్పడితే బస్సు యాత్ర ఆగదన్నారు. పేదలకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్ ఇవ్వాలని ఈనెల 18 నుండి నిర్వహిస్తున్న బస్సుయాత్ర ఈనెల 27న రంగారెడ్డి జిల్లాలో ముగుస్తుందన్నారు. పేదలపై, ప్రజా సంఘాల నాయకులపై మహబూబాబాద్ హయత్‌నగర్‌లో జరిగిన పోలీసుల దాడులను, చర్యలను తీవ్రంగా ఖండించారు. మహబూబాబాద్‌లో పేదలు వేసుకున్న గుడిసెలను సందర్శించడవానికి వెళ్లిన బస్సు యాత్ర బృందపై పోలీసుల దాడులను తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కొమ్ముకాస్తుందని, రెవిన్యూ, పోలీసు, మున్సిపల్ అధికారులు రియల్ ఎస్టేట్ వ్యాపారుల వద్ద లంచాలకు మరిగి, పేదలపై దాడులకు పాల్పడుతున్న తీరు దుర్మార్గమన్నారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే జరిగిన సంఘటను ఖండించకుండా గుడిసెలు వేసుకున్నపేదలపై దుర్భాషలాడటం సరికాదన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు పేదలవైపు ఉంటారా....? రియల్ ఎస్టేట్ కబ్జాదారుల వైపు ఉంటారో తెల్చుకోవాలన్నారు. మహబూబాబాద్ కలెక్టర్ ఉన్నఫలంగా పేదల గుడిసేలు వేసుకున్న ప్రాంతంలో ప్రభుత్వ నిర్మాణాలు చేస్తామని చెప్పడం సరికాదని హెచ్చరించారు. పేదలకు న్యాయం జరిగే వరకూ పోరాటాలను కొనసాగిస్తామన్నారు. బస్సు యాత్రను అడ్డుకునే ప్రయత్నాలు చేయడం సరికాదన్నారు. రియల్ దందా చేస్తున్న వారిని కాపాడుతున్నారని, 5 వేల ఏకరాల కబ్జాదారులను కాపాడు తున్నారని ఆరోపించారు. మీరు ఎన్ని ప్రయత్నాలు చేసిన బస్సుయాత్ర ఆగదని హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల్లో, 61 పేదల గుడిసెల ప్రాంతాలను పర్యటిస్తామని, 50 వేల మంది గుడిసే వాసులను కలుసుకుంటామన్నారు. ఈనెల 18న ప్రారంభమైన యాత్ర 27వ తారీఖున రంగారెడ్డి జిల్లాలో బస్ జాత ముగింపు, భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. పేదలకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇల్లు కట్టుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ.10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా హయత్ నగర్‌లో గుడిసే వాసులపై పోలీసులు అతి ఉత్సాహం ప్రదర్శించి మహిళలని చూడకుండా దాడులు చేసి, అర్ధరాత్రి మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచి 7 మహిళలతో సహా 19 మందిని జైలుకు పంపించిన తీరును తీవ్రంగ ఖండించారు.

వారేమైన దారిదోపిడి దారులా, గుండాలా అని ప్రశ్నించారు. గుడిసే వాసులను చైతన్య పరిచేందుకు చేపట్టిన యాత్ర ఆగదని, రాష్ట్ర వ్యాప్తంగా ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మీ, వ్యకాస రాష్ట్ర కార్యదర్శి ఆర్.వెంకటరాములు, కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్, వృత్తి సంఘాల రాష్ట్ర నాయకులు పి.ఆశయ్య, డివైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కోట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

హరితహారంతోనే పర్యావరణ పరిరక్షణ : మెచ్చా



నవతెలంగాణ-అశ్వారావుపేట

పర్యావరణం సమతుల్యత, పరిరక్షణ, కాలుష్యం నివారణ హరిత హారంతోనే సాధ్యం అని, అందుకోసమే తెలంగాణ ప్రభుత్వం ఈ మొక్కలు పెంపకం పై ప్రత్యేక దృష్టి సారించిందని ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని అచ్యుతాపురం బీట్‌లో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 18 హెక్టార్‌ల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. దమ్మపేట, అశ్వారావుపేట మండలాల్లోని పలు పాఠశాలల్లో అటవీశాఖ నిర్వహించిన డ్రాయింగ్, ఎస్సె రైటింగ్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 273.33కోట్ల మొక్కలు నాటడం చాలా సంతోషంగా భావించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ డ్రైవర్లకు స్కిల్డ్ వేతనాలు చెల్లింపుకు సింగరేణి యాజమాన్యం అంగీకారం

- ఏఎల్‌సి (సెంట్రల్) వద్ద ఒప్పందం
- సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.మధు



నవతెలంగాణ-కొత్తగూడెం

సింగరేణిలో వివిధ ఏరియాలలో సివిల్ డిపార్ట్మెంట్‌లలో పనిచేస్తున్న ట్రాక్టర్ డ్రైవర్లకు స్కిల్డ్ వేతనాలు చెల్లించేందుకు సింగరేణి యాజమాన్యం అంగీకరించిందని, ఈ మేరకు యాజమాన్యం సర్క్యులర్ విడుదల చేసిందని, ఏఎల్సి (సెంట్రల్) వద్ద ఒప్పందం జరిగిందని సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.మధు ప్రకటించారు. టాక్టర్ డ్రైవర్లకు స్కిల్డ్ వేతనాలు చెల్లించాలని సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘం (సిఐటియు) సింగరేణి యాజమాన్యానికి, సెంట్రల్ లేబర్ అధికారులకు విజ్ఞప్తి చేసింది. దీనిపై గత రెండు నెలలుగా ఏఎల్సి (సెంటల్) వద్ద చర్చలు జరిగుతున్నాయి. ట్రాక్టర్ డ్రైవర్లకు ప్రస్తుతం సెమీస్కిల్లు వేతనాలు చెల్లిస్తున్నారు. వీరికి స్కిల్డ్ వేతనాలను చెల్లించేందుకు కోసం సింగరేణి యాజమాన్యం అంగీకరించింది. ఈ మేరకు ఈరోజు ఏఎల్సీ (సెంట్రల్) వద్ద జరిగిన చర్చల్లో అంగీకారం కుదిరింది. స్కిల్డ్ వేతనాలను 1అక్టోబర్2022 నుండి అమలు చేయాలని సింగరేణి యాజమాన్యం అన్ని ఏరియాలకు సర్క్యులర్‌ని విడుదల చేసిందని చెప్పారు. ప్రస్తుతం టాక్టర్ డ్రైవర్లకు రోజుకు రూ.577లు చెల్లిస్తుండగా ఈ ఒప్పందం ప్రకారం 1అక్టోబర్2022 నుండి రోజుకు రూ.695లకు వేతనాలు పెరగనున్నాయి. ప్రతి ట్రాక్టర్ డ్రైవర్ నెలకు రూ.3068లు అదనంగా పొందనున్నారు. టాక్టర్ డ్రైర్లకు స్కిల్డ్ వేతనాలు చెల్లించేందుకు అంగీకరించిన సింగరేణి డైరెక్టర్ (పా) ఎన్.బలరాంకి జనరల్ మేనేజర్ (పర్సనల్) కుమార్ రెడ్డికి ఏజీఎం పర్సనల్ కవితా నాయుడు, సింగరేణి పర్సనల్ అధికారులు అశోక్, తిరుపతి, దీనికి సహకరించిన డిప్యూటీ చీఫ్ లేబర్ కమీషనర్ (సెంట్రల్) డి.శ్రీనివాసులు, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ మహేష్ ఎం.సట్టి కార్ ఇతర సింగరేణి, లేబర్ అధికారులకు సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘం (సిఐటియు) ధన్యవాదాలు తెలియజేసింది. లేబర్ ఆఫ్ వద్ద సోమవారం జరిగిన చర్చల్లో టాక్టర్ డ్రైవర్లు జి.రంజిత్, పి.రాజు, కె.వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఆకుపచ్చని తెలంగాణాగా తీర్చిదిద్దడమే కేసీఆర్ లక్ష్యం

- మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత
- హరితోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే హరిప్రియ



నవతెలంగాణ-ఇల్లందు

స్వరాష్ట్ర ఏర్పడిన తర్వాత రాష్ట్రాన్ని ఆకుపచ్చగా మార్చేందుకు సిఎం కేసీఆర్ తెలంగాణకు హరితహారం చేపట్టి ఆకుపచ్చ తెలంగాణగా మార్చారని ఎమ్మెల్యే హరిప్రియ అన్నారు. మున్సిపాలిటీ, మండలంలో రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మున్సిపాలిటీ 10, 16 వార్డులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ వైద్యశాలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో పలు రకాల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడారు. పర్యావరణాన్ని కాపాడితేనే మానవాళికి మనుగడ సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రజల భాగ్య సామ్యంతో పల్లెలు పచ్చగా పరిశుభ్రంగా మారాలని ప్రతి ఒక్కరు కనీసం ఆరు మొక్కలైన నాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, కమిషనర్ అంకుశవాలి, జిల్లా అధికార ప్రతినిధి మాధవరావు, సిహెచ్‌స్ సూపర్డెంట్ డాక్టర్ శిరీష్ కుమార్, కౌన్సిలర్ లు పాల్గొన్నారు.

సింగరేణి ఆధ్వర్యంలో హరితోత్సవం

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే దశాబ్ది ఉత్సవాల సందర్భంగా సింగరేణి సంస్థ వ్యాప్తంగా సోమవారం హరితోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో రోజురోజుకు కాలుష్యం అధికమవుతుందని, ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణహిత రాష్ట్రంగా ఉండడానికి పాటుపడాలని, సింగరేణి వ్యాప్తంగా ప్రతి ఏటా కోట్ల మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడడంలో ఎంతో కృషి చేస్తుందని, మొక్కలు మానవాళి మనుగడకు దోహదపడతాయని అన్నారు.

ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో

దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో సోమవారం రాజీవ్ నగర్ లో భూ పోరాట కేంద్రాల వద్ద మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సభలో అబ్దుల్ నబి పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం మాట్లాడారు. రాష్ట్ర వ్యాపితంగా ఇండ్లు లేని పేదలు ప్రభుత్వ భూముల్లో మూడేళ్ల గా గుడిసెలు వేసుకుని నివసిస్తున్న పేద ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన డబుల్ బెడ్ రూం ఇండ్లు, లేదా జీఓ 58, 59 ప్రకారం ఇళ్ళ స్థలాల కు పట్టాలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం ఆవాస్ యోజన పథకం క్రింద 10, రాష్ట్ర ప్రభుత్వం గృహ లక్ష్మి పథకం క్రింద 5లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి కృష్ణ, మోహన్ రావు రాందాస్ విజయ, లక్ష్మీవెంకన్న, శ్రీను రవి, నాగమ్మ, కుమారి రాణి, ఉమ, సంతోష, సుజాత తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో....

దశాబ్ద ఉత్సవాల్లో భాగంగా 9వ విడత హరితహారం కార్యక్రమాన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ఆవరణములో ఇన్చార్జి ప్రిన్సిపల్ భాను ప్రసాద్,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ తొర్తి జాన్, మరో పిఓ విలియం ప్రసాద్, లైబ్రేరియన్ శ్రీ కాసిం తదితరులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గారు మరియు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది , ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

399కే 10 లక్షల ప్రమాద బీమా

నవ తెలంగాణ-పినపాక

తపాలా శాఖ ఆధ్వర్యంలో కేవలం 399 రూపాయలకే 10 బీమా సౌకర్యంతో పాటు పలు సేవలు అందుబాటులో ఉన్నాయని మణుగూరు సబ్ డివిజన్ పోస్టల్ మెయిల్ ఓవర్సీల్ సుధీర్, సత్యనారాయణ అన్నారు. సోమవారం ఈ బయ్యారం బ్రాంచ్ పోస్ట్ కార్యాలయంలో వారు మాట్లాడారు. బుధవారం ఉదయం 9 గంటల నుండి బయ్యారం పంచాయతీ ఆఫీస్ దగ్గర పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో మెగా మేళా నిర్వహిస్తున్నామని తెలిపారు.

కేవలం 399 రూపాయలకే 10 లక్షల బీమా సౌకర్యం అందిస్తున్నామని ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోగలరని కోరారు. ప్రమాదశాత్తు మరణం సంభవిస్తే కుటుంబానికి 10 లక్షల కవరేజ్ ఉంటుందని చెప్పారు. దాడితోపాటు ప్రమాదం జరిగితే వైద్య ఖర్చుల నిమిత్తం గరిష్ఠంగా 60వేలు, శాశ్వత పాక్షిక వైకల్యం సంభవిస్తే పది లక్షల వరకు కవరేజ్ ఉంటుందన్నారు. ప్రమాదం జరిగినాక కుటుంబ రవాణా ఖర్చుల నిమిత్తం 25 వేల నగదు, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉంటే రోజుకి 1 వేయి రూపాయలు చొప్పున పోస్టల్ డిపార్ట్మెంట్ చెల్లిస్తుందన్నారు. ఈ సమావేశంలో దీక్షితులు, శ్రీరామ్ శ్రీనివాసరావు, పెద్దాచారి, బలరామ రావు, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

పుట్టినరోజు సందర్భంగా పాఠశాలకు వితరణ

నవతెలంగాణ-లక్ష్మీదేవి పల్లి

తన పుట్టినరోజు సందర్భంగా కొత్తగూడెం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కొదమూరు శ్రీనివాసరావు సోమవారం లక్ష్మీదేవి పల్లి మండలం ఇందిరానగర్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు, గ్లాసులను ఎంఈవో ఝాంకిలాల్ చేతుల మీదుగా అందజేసి తన దాతత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో స్కూలు హెచ్ఎం ఎం. జ్యోతిరాణి, సర్పంచ్ పూనెం నాగేశ్వరరావు, ఉపసర్పంచ్ లగడపాటి రమేష్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, ఐకి సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కంభంపాటి రమేష్,వాసవి క్లబ్ రాష్ట్ర ప్రతినిధులు పల్లపోతు శ్రీనివాస్, సాయి, ఫారెస్ట్ వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి మూజాహిద్ పాషా, విద్యా కమిటీ చైర్మన్ ఎస్. డి. చాంద్ పాషా పాల్గొన్నారు.

నేటి నుండి రాగి జావ పంపిణీ

- జిల్లాలో 17 పాఠశాలలు ఎంపిక
- 5033 మంది విద్యార్థులకు లబ్ది

నవతెలంగాణ-అశ్వారావుపేట

తెలంగాణ ప్రభుత్వం నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారాన్ని అందించాలనే యోచనతో పైలెట్ ప్రాజెక్ట్ విభాగంలో మంగళవారం నుండి ఎంపిక చేసిన పాఠశాలల్లో విద్యార్థులకు రాగి జావ పంపిణీ చేయనుంది. ఇందులో ఒక్కో విద్యార్థికి 10 గ్రాములు చొప్పున రాగిపిండి, బెల్లం పొడి ప్యాకెట్లులో సరఫరా చేస్తారు. ప్రార్థన సమయం కంటే ముందుగా ఈ రాగి జావను సరఫరా చేస్తారు. జిల్లాలో మొత్తం 17 పాఠశాలలు ఎంపిక చేసారు. ఈ పథకంలో 2989 బాలురు, 2044 బాలికలు మొత్తం 5033 మందికి లబ్ది చేకూరుతుంది.ఈ 17 పాఠశాలల్లో 10 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు కాగా 07 ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి.

మండలం	ఊరు	పాఠశాల
అన్నపురెడ్డిపల్లి	-	జెడ్.పి.హెచ్.ఎస్
అశ్వాపురం	-	-
అశ్వారావుపేట	-	-
భూర్గంపాడ్	సారపాక	-
చంద్రుగొండ	-	-
చుంచుపల్లి	-	-
జూలూర్ పాడ్	పాపకొల్లు	-
పాల్వంచ	-	-
పినపాక	ఏడూళ్ళ బయ్యారం	-
టేకులపల్లి	-	-
భద్రాచలం	కొర్రాజులగుట్ట	ఎంపీపీఎస్
దమ్మపేట	మల్కారం	-
కొత్తగూడెం	హనుమాన్ బస్తీ	-
లక్ష్మీదేవిపల్లి	ఇందిరానగర్	-
మణుగూరు	అశోక్ నగర్	-
ములకలపల్లి	గుట్టగూడెం	-
ఇల్లందు	సుభాష్ నగర్	-

పోరాట యోధుడు రాహుల్ గాంధీ

- టీపీసీసీ జనరల్ సెక్రెటరీ ఎడవల్లి
- ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-పాల్వంచ

భావి భారత ప్రధాని, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ 54వ జన్మదినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ శుభాకాంక్షలు తెలుపుతూ పుట్టిన రోజు వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించి పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లను పంచారు. ఈ సందర్భంగా ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ భారత దేశానికి సేవ చేసిన గొప్ప కుటుంబం నుండి వచ్చిన నిగర్వి, పోరాట యోధుడు, భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ అని, విష రాజకీయాలతో నిండిన ప్రస్తుత దేశ, రాష్ట్ర ప్రభుత్వాల పరిపాలనను ఎండకడుతూ దేశాన్ని ఏకం చేసే ప్రయత్నం చేస్తూ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు సుదీర్ఘ పాదయాత్రను చేసి ప్రజల కష్టాలను నేరుగా తెలుసుకున్న గొప్ప వ్యక్తి అని, ఎన్నో త్యాగాలను చేసిన కుటుంబం నుండి వచ్చిన వ్యక్తి పదవులకు ఆశపడని గొప్ప మనసు కలిగిన వ్యక్తి అని, కేంద్ర ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన,తనని అన్యాయంగా ఎంపీ పదవి నుండి తప్పించిన చెక్కుచెదరని ఆత్మ విశ్వాసంతో పార్టీనీ ముందుకు తీసుకెళ్తున్న సాహసి అని అన్నారు. ఐఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి ఎస్‌ఏ జలీల్, పాల్వంచ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల రంగారావు, మండల అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, మైనారిటీ పట్టణ అధ్యక్షుడు చాంద్ పాష, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మనోహర్, ఓబిసి మండల అధ్యక్షుడు కట్టా సోమయ్య, బత్తుల వెంకటేశ్వరరావు,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

అన్నపురెడ్డిపల్లి : మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భీముడు రాము చల్లా రమేష్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

నాటు తుపాకులు ఉపయోగించొద్దు

- ఇల్లందు డీఎస్పీ రమణమూర్తి



నవతెలంగాణ-ఆళ్ళపల్లి

నాటు తుపాకులను, వేట సామగ్రిని ఉపయోగించొద్దని, అలా చేస్తే చట్టరీత్యా నేరమని ఇల్లందు డీఎస్పీ రమణమూర్తి తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆళ్ళపల్లి పోలీస్ స్టేషన్ లో మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్‌లతో డీఎస్పీ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో ప్రజల దగ్గర నాటు తుపాకులు, బాణాలు, విల్లులు ఏమైనా ఉన్నట్లయితే వెంటనే పోలీస్ వారికి అప్పజెప్పాలన్నారు. తనిఖీలు నిర్వహించినప్పుడు అవి దొరికితే పీడీ, ఉపా కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే రైతులు డీలర్ల దగ్గర పత్తి ప్యాకెట్లు తీసుకునే క్రమంలో డీలర్ల దగ్గర బిల్ రశీదు తప్పనిసరిగా తీసుకొని, జాగ్రత్తగా ఇంట్లో దాచాలని సూచించారు.

అనంతరం డీఎస్పీ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా హరితోత్సవాన్ని పురస్కరించుకుని స్టేషన్ ఆవరణలో పలు మొక్కలు నాటారు. ఈ సమావేశంలో టేకులపల్లి సీఐ ఇంద్ర సేనారెడ్డి, ఎస్సై రతీష్, వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య, సర్పంచ్‌లు కొమరం శంకర్ బాబు, గొగ్గెల ప్రేమ కళ, కొమరం నర్సింహారావు, పాయం వెంకట్ నారాయణ, ఊకె ఈశ్వరి, గొగ్గెల నందిని, పోలీస్ సిబ్బంది వెంకట్ రెడ్డి, కృష్ణమూర్తి, వెంకటేశ్వర్లు, వై.శ్రీనివాస్, ఎం.శ్రీనివాస్, కె.ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

9 ఖమ్మం
నవతెలంగాణ మానవి
మంగళవారం 20 జూన్ 2023
www.navatelangana.com



చీకట్లోనూ వెలిగిపోతోంది

జూలై 2016లో హిజ్బుల్ ముజాహిదీన్ కమాండర్ బుర్హాన్‌వనీ హత్య తర్వాత కాశ్మీర్‌లో నిరసనలు వెల్లువెత్తాయి. ఆ సమయంలో ఇన్షా ముస్తాక్ 9వ తరగతి చదువుతుంది. దక్షిణ కాశ్మీర్‌లోని షోపియాన్‌లోని సెడో గ్రామంలోని తన ఇంటి కిటికీలోంచి చూసింది. భద్రతా బలగాలు ప్రయోగించిన లోహపు గుళికల వడగళ్లు ఆమె కంటి నుంచి దూసుకొని తల నుండి బయటకు వచ్చాయి. ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. మెలకువ వచ్చే సరికి చుట్టూ చిమ్మచీకటి. శాశ్వతంగా చూపు కోల్పోయింది. ఇలా ఆమె ఒక్కతే కాదు, కాశ్మీర్‌లో నిత్యం జరిగే ఇలాంటి సంఘటనలకు ఎంతో మంది అమాయకులు బలవుతున్నారు. అయితే ఈమె మాత్రం కంటి చూపు లేకున్నా లక్ష్యాన్ని విడిచిపెట్టలేదు. పట్టుదలతో చదువుకుంది. ఇటీవల 12వ తరగతి ఫలితాల్లో ఓ మెరుపులా ప్రపంచం ముందుకు వచ్చిన ఆమె పరిచయం నేటి మానవిలో...

అప్పటి వరకు హాయిగా సాగిన ఇన్షా జీవితంలో ఒక్కసారిగా చీకటి మబ్బులు ప్రవేశించాయి. ఎన్నో సవాళ్ళు ఎదుర్కొంది. కొత్త జీవితాన్ని ప్రారంభించడానికి తనని తాను సిద్ధం చేసుకుంది. ప్రపంచాన్ని చూడలేక పోయినా పట్టుదలతో చదువు కొనసాగించింది. 12వ తరగతి బోర్డు పరీక్షల్లో 73శాతంతో ఉత్తీర్ణత సాధించి తిరిగి వెలుగులోకి వచ్చింది. ప్రస్తుతం 22 ఏండ్ల ఇన్షా సివిల్ సర్వీసెస్ పరీక్షపై తన దృష్టిని కేంద్రీకరించాలని నిర్ణయించుకుంది "మన జీవితంలో చాలా సవాళ్లు ఉండవచ్చు. కానీ మన లక్ష్యాన్ని మనం ఎప్పటికీ వదులుకోకూడదు" అని ఇన్షా తన ఫలితాల తర్వాత చెప్పింది.

ఆసుపత్రుల చుట్టూ తిరిగింది

సంఘటన తర్వాత ఇన్షా నెలల తరబడి ఆసుపత్రుల్లో గడిపింది. అలాగే ట్రామా సెంటర్లలో కూడా తల దాచుకుంది. "ప్రారంభంలో నేను శ్రీ మహారాజా హరి సింగ్ హాస్పిటల్‌లో చికిత్స పొందాను. ఆ తర్వాత నాలుగు నెలల పాటు ఢిల్లీలోని ట్రామా సెంటర్‌కి వెళ్లాను. ముంబైలో కూడా ఒక నెల గడిపాను" అని ఆమె చెప్పింది. ఇప్పుడు ఇన్షా సాధించిన ఫలితాలతో ఆమెకు సోషల్ మీడియాలో ప్రశంసల వర్షం కురుస్తున్నది. తనలాంటి బాధితులకు స్ఫూర్తిదాయకంగా నిలిచిందంటూ ఎందరో ఆమెను కొనియాడుతున్నారు.



ఏడుస్తూ ఇంటికి వచ్చేదాన్ని

మందు గుండు కంటిని చీల్చుకు పోయినా ఆమె మాత్రం అన్నింటిలో స్థిరంగా ఉంది. తన విద్యను కొనసాగించాలనే ఆసక్తితో DPSలో బ్రెయిలీ, కంప్యూటర్, ఇంగ్లీష్ నేర్చుకోవడం ప్రారంభించింది. "అప్పుడు బ్రెయిలీ నాకు పూర్తిగా కొత్తది. నేర్చుకోవడం చాలా కష్టంగా ఉండేది. దాంతో ఏడుస్తూ ఇంటికి వచ్చేదాన్ని. కానీ ఉపాధ్యాయులు నన్ను ప్రోత్సహించారు. నేర్చుకోవడంలో సహాయం చేసారు" అంటూ ఆమె అప్పటి విషయాలను గుర్తు చేసుకుంది.

ఆత్మ విశ్వాసం నింపింది

సంఘటన తర్వాత తన ఆశలు సన్నగిల్లిన క్షణాలను గుర్తు చేసుకుంటూ "ప్రారంభంలో నేను నిస్సహాయంగా, ఎలాంటి అధారం లేనిదానిలా ఉన్నాను. అలాంటి సమయంలోనే కంటి చూపు కోల్పోయిన ఓ ఐఏఎస్ అధికారిని కలవడం నాలో ఆత్మ విశ్వాసాన్ని నింపింది. ప్రస్తుతం నేను బ్యాచిలర్స్ చేస్తున్నాను. తర్వాత ఐఏఎస్ కోచింగ్ కోసం వెళ్తాను" చెప్పింది.

వారిని మించిపోయానన్నారు

చూపు కోల్పోయిన తర్వాత కొత్త జీవితాన్ని అలవాటు చేసుకోవడానికి ఇన్షా పోరాటం కొనసాగింది. 2017లో 10వ తరగతి బోర్డు పరీక్షలకు వేరొకరి సహాయంతో హాజరయ్యింది. పదో తరగతి తర్వాత DPSలో చేరింది. 12వ తరగతిలో సోషియాలజీ, ఎడ్యుకేషన్, హిస్టరీ, ఫిజికల్ ఎడ్యుకేషన్, ఇంగ్లీషు సబ్జెక్టులు ఎంపిక చేసుకుని 500కి 367 మార్కులు సాధించింది. "ఫలితాలు ప్రకటించినప్పుడు ఇంకా ఎక్కువ మార్కులు వస్తాయని భావించాను. తక్కువ మార్కులు వచ్చాయని మొదట్లో ఏడ్చాను. కాని కంటి చూపు ఉన్న చాలా మంది విద్యార్థులను నేను మించిపోయానని నా తల్లిదండ్రులు నన్ను ఓదార్చు" అని ఆమె చెప్పింది.

నాలో ధైర్యం నింపారు

కుటుంబం ఇన్షాకు పూర్తి మద్దతునిచ్చింది. అన్ని విధాలుగా సహకరించింది. "ఎప్పుడూ ఆశ కోల్పోవద్దని, నేను ఏదైనా చేయగలనని నా వాళ్ళు నాలో ధైర్యం నింపారు. నేనూ అలాగే చేసాను. నా ప్రయాణంలో చాలా సవాళ్లను, సమస్యలను ఎదుర్కొన్నాను. వాటిని జయించాను' అంటూ ఆమె చెప్పింది. 12వ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్నప్పుడు బ్రెయిలీని మాత్రమే కాకుండా, రికార్డ్ చేసిన ఉపన్యాసాలు కూడా ఉపయోగించింది. 'నేను ఉపన్యాసాలను రికార్డ్ చేస్తాను. ల్యాప్‌టాప్‌లో వింటూ వాటిని తయారు చేసుకుంటాను" అన్నది.

చదువులో సాయం చేస్తున్నారు

ఇన్షా 'జమ్మూ కాశ్మీర్ సెంటర్ ఫర్ పీస్ అండ్ జస్టిస్' నుండి ప్రశంసలు అందుకుంది. ఈ సంస్థ 2018 నుండి విద్యను కొనసాగించడంలో ఆమెకు సహాయం చేస్తున్న ప్రభుత్వేతర సంస్థ. "వారు నాకు పునరావాసం కల్పించారు. నాకు మద్దతు ఇచ్చారు. ముఖ్యంగా నాదిర్ అలీ. వారు నాకు చదువులో ఎల్లప్పుడూ సహాయం చేస్తారు" అంటూ ఆమె ఆ సంస్థ గురించి చెప్పింది. ఒకప్పుడు సహాయకులు లేకుండా కనీసం బయటకు వెళ్ళడమే ఇన్షాకు పెద్ద సవాలు. అలాంటి ఆమె తన లక్ష్యాన్ని సాధించడంలో ఎదురయ్యే సవాళ్లన్నింటినీ ఎదుర్కొంటూ అనుకున్న గమ్యాన్ని చేరతానని ఆత్మ విశ్వాసంతో చెబుతుంది.

అనువాదం : సలీమ





గర్భం సమయంలో ఉద్యోగం చేయాల్సి వస్తే...

తల్లిగా మారడం ప్రతి స్త్రీ జీవితంలో అత్యంత అందమైన క్షణాలే కాదు, సవాలుతో కూడున్నవి కూడా. గర్భం దాల్చిన తర్వాత స్త్రీ మానసికంగా, శారీరకంగా చాలా మార్పులకు లోనవుతుంది. అందువల్ల పని చేయడం అంత సులభం కాదు. అయినప్పటికీ భయపడాల్సిన అవసరం లేదు. కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే ఎటువంటి సమస్యలు లేకుండా ఉండొచ్చు. అవేంటంటే...

పౌష్టికాహారం : తల్లి తన బిడ్డకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందివ్వడం చాలా ముఖ్యం. అందుకే గర్భిణులు తీసుకునే ఆహారంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. సమతుల్యమైన, పోషక విలువలున్నదిగా చూసుకోవడం చాలా ముఖ్యం. అందుకు ఆకు కూరలు, తృణధాన్యాలు తప్పనిసరిగా తీసుకోవాలి. ఫోలిక్ యాసిడ్ ఎక్కువగా తీసుకోవడం కూడా ముఖ్యమే. ఇది శిశువు పెరుగుదలకు తోడ్పడుతుంది. అవకాడో, కాలీఫ్లవర్, నారింజ వంటి ఫోలిక్ యాసిడ్ ఆహారాలను తీసుకోవాలి. జంక్ ఫుడ్, స్ట్రీట్ ఫుడ్, ఉప్పు, పంచదార వంటివి తక్కువ తీసుకోవాలి. మజ్జిగ, తాజా జ్యూస్‌లు మేలు చేస్తాయి.

స్నాక్స్ : ఎక్కువ శాతం మొదటి మూడు నెలలు ఉదయం పూట తలనొప్పి, వికారం సాధారణంగా ఉంటుంది. వికారం తగ్గించడానికి రోజంతా కొద్దికొద్దిగా స్నాక్స్ తీసుకుంటూ ఉండాలి. లంచ్ బాక్స్‌లో సలాడ్, పండ్లు, బిస్కెట్లు ఉండేలా చూసుకోవాలి.

నడక తప్పనిసరి : పనిలో ఉన్నప్పుడు ఎక్కువసేపు అలాగే కూర్చుని ఉండిపోతుంటారు. ఇది మంచిది కాదు. వెన్ను, కాళ్ళ నొప్పికి కారణమవుతుంది. పిండానికి రక్తప్రసరణ తగ్గి శిశువు ఎదుగుదల మందగిస్తుంది.

ప్రయాణాలకు దూరంగా.. : అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయవద్దు. ఉద్యోగం నిమిత్తం ఎక్కువదూరం ప్రయాణం చేయాల్సి వస్తే వాయిదా వేసుకోవడమో, మరొకరికి బాధ్యత అప్పగించడమో ఉత్తమం. ఒకవేళ ప్రయాణించవలసి వస్తే, కాళ్ళను చాచడానికి వీలుగా ఉండేలా చూసుకోవాలి.

బరువులు ఎత్తవద్దు : గర్భస్థ సమయంలో శారీరక శ్రమని ఎంత తగ్గిస్తే అంత ఉపయోగం. లాగడం, నెట్టడం, ఎత్తడం వంటివి అసలు చేయవద్దు. ఇది ప్రమాదకరం.

విరామం తప్పనిసరి : పనిలో ఉన్నప్పుడు చిన్న విరామం తీసుకోవడం చాలా ముఖ్యం. ప్రతి గంటకు లేచి కొన్ని నిమిషాలు నడవండి. ఇది మీ శరీరంలో రక్త ప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. దీని వల్ల కాళ్ళ వాపు కూడా తగ్గుతుంది.

ఉద్యోగం చేసే వారు ఈ విధంగా చిన్న చిన్న చిట్కాలు పాటిస్తూ ఉంటే గర్భస్థ శిశువు కూడా ఆరోగ్యంగా ఉంటుంది.

ఇట్లు చేద్దాం

ఇడ్లీ, దోశలకు వాడే బియ్యాన్ని ముందుగా కొంచెం వేయించి నానబెడితే ఇడ్లీ మెత్తగా, దోశ కరకరలాడుతూ వస్తాయి.





కేంద్రం ఒక్కరికీ ఇల్లివ్వలే...

- రాష్ట్రంలో గుడిసెలు వేసుకున్న వారికి ఇంటి స్థలం ఇవ్వాలి
- పోలీసులతో దాడి చేయడాన్ని మానండి : కొత్తగూడెం సభలో వీరయ్య, సుదర్శన్, లక్ష్మి

నవతెలంగాణ - కొత్తగూడెం

"భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న పేదలకు ఇంటి స్థలం పట్టాలు, ఇండ్లు మంజూరు చేయాలి.. పేదలపై పెట్టిన కేసులు ఎత్తేయాలి" అని తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్.వీరయ్య, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్, ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇండ్ల సాధనకై ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో మహబూబాబాద్‌లో ప్రారంభించిన బస్‌యాత్ర సోమవారం కొత్తగూడెం చేరుకుంది. కొత్తగూడెం రైల్వేస్టేషన్ వద్ద ఏజె.రమేష్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో వారు మాట్లాడుతూ.. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఒక్క పేదవాడికి కూడా ఇల్లు ఇవ్వలేదని విమర్శించారు. లక్షల కోట్ల రూపాయలు కార్పొరేట్లకు కట్టబెడుతున్న మోడీ ప్రభుత్వం పేదలను మాత్రం మోసం చేస్తున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అక్కడక్కడ డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించి ఇచ్చిందని, కానీ పేదలందరికీ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేదల ఇంటి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.10 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షల చొప్పున మొత్తం రూ.15 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకొన్న పేదలపై పెట్టిన కేసులు ఎత్తేయాలని డిమాండ్ చేశారు. కొత్తగూడెంలో గుడిసెలు వేసుకున్న పేదలందరికీ ఇంటి పట్టాలు, ఇండ్లు ఇచ్చిన తరువాతే ఇక్కడి అధికార పార్టీ నాయకులు రానున్న ఎన్నికల్లో పోటీలో ఉండాలని సూచించారు. రాష్ట్రంలో గుడిసెలు వేసుకున్న ప్రాంతాల్లో పేదలపై గూండాలు, పోలీసులతో దాడులు చేస్తున్న ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలు మానుకోవాలని, లేనిపక్షంలో సరైన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద కొత్తగూడెం జిల్లాలో ఒక్క ఇల్లు అయినా కట్టారేమో చూపించాలన్నారు. పేదలకు ఇల్లు ఇవ్వకపోతే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పతనం ఖాయం అన్నారు. పేదలందరికీ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక రాష్ట్ర నాయకులు పి.ఆశయ్య, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు, కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్ బాబు, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్, సోషల్ మీడియా నాయకులు జగదీష్, ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు వేముల ఆనంద్, జీఎంపీఎస్ రాష్ట్ర నాయకులు కాసాని అయిలయ్య సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, నాయకులు మచ్చ వెంకటేశ్వర్లు, ఏజె రమేష్, కె.బ్రహ్మాచారి, రేపాకుల శ్రీనివాస్, అన్నవరపు సత్యనారాయణ, లిక్కి బాలరాజు, కొండపల్లి శ్రీధర్, భూక్యా రమేశ్, కాలంగి హరికృష్ణ, ఎస్.లక్ష్మి వాణి, బుర్ర వీరభద్రం పాల్గొన్నారు.

ముస్లింల చరిత్రను చెరిపేయడమే

- పాఠ్య పుస్తకాలలో మార్పులపై చరిత్రకారుడు తనికా సర్కార్

న్యూఢిల్లీ : అక్బర్, ఔరంగజేబులపై రూపొందించిన చాప్టర్లను ఎన్సీఈఆర్టీ పాఠ్య పుస్తకాల నుండి తొలగించడం ముస్లింలను సమాజం నుండి తెరమరుగు చేసే ప్రయత్నమేనని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్శిటీ మాజీ ప్రొఫెసర్, చరిత్రకారుడు తనికా సర్కార్ అభిప్రాయపడ్డారు. ముస్లిం పేరు ఎక్కడ ఉన్నా దానిని తొలగిస్తున్నారని, ఆ సమాజాన్ని లక్ష్యంగా చేసుకొని హత్యాకాండకు పాల్పడుతున్నారని విమర్శించారు. భారతీయ రాజకీయ, సాంస్కృతిక జీవనం నుండి ముస్లింల భాగస్వామ్యాన్ని పాఠ్య పుస్తకాల నుండి తొలగించడం ఆశ్చర్యమేమీ కాదని టెలిగ్రాఫ్ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన చెప్పారు. మధ్యయుగం నాటి ఇస్లామిక్ చరిత్ర పాఠ్య పుస్తకాల నుండి అదృశ్యమైపోయిందని సర్కార్ వ్యాఖ్యానించారు. అక్బర్, జహంగీర్‌లు ఇతర మతాల విశ్వాసాలను గౌరవించారని గుర్తు చేశారు. అయితే భారతీయ చరిత్రలో హిందూ విజయాలు మాత్రమే కన్పించాలని హిందూత్వవాదులు కోరుకుంటున్నారని చెప్పారు. ఆర్ఎస్ఎస్‌కు 38 అనుబంధ సంస్థలు ఉన్నాయని, అందులో బీజేపీ ఒకటని తెలిపారు. ఆ సంస్థలు చరిత్రల్ని సృష్టించి, వాటిని తమ అనుబంధ విభాగాల ద్వారా ప్రచారం చేస్తుంటాయని అన్నారు. ఎన్సీఈఆర్టీ పాఠ్యపుస్తకాలలో మార్పులు ఇప్పుడే ప్రారంభమయ్యాయని, మున్ముందు మరెన్నో చరిత్రలను తిరగరాస్తారని చెప్పారు. ఇదంతా వారి అజెండాలో భాగమేనని అన్నారు. ఎన్సీఈఆర్టీ పుస్తకాలలోని భారతీయేతర చారిత్రక సమాచారాన్ని కూడా తొలగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యేకాదు... కామపిశాచి...

- బెల్లంపల్లి ఎమ్మెల్యే లైంగికంగా వేధించారు.. అతనిపై కేసు నమోదు చేయాలి
- ఢిల్లీ తెలంగాణ భవన్ లో బాధితురాలి దీక్ష



న్యూఢిల్లీ: తనను లైంగికంగా వేధించిన కామ పిశాచి బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మీద తక్షణమే కేసు నమోదు చేయాలని బాధితురాలు షేజల్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం నాడిక్కడ తెలంగాణ భవన్ లో షేజల్ నిరవధిక దీక్షకు దిగారు. న్యాయ దీక్ష జరుగుతుందని షేజల్ అన్నారు. ఆరిజిన్ డైరీ ప్లాంటు నిర్మాణం కోసం ప్రభుత్వ భూమిని చూపించి తమ వద్ద రూ. 30 లక్షలు తీసుకుని మమ్మల్ని కుట్ర పూరితంగా మోసం చేసిన చిన్నయ్యను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. జనవరి 11 నుంచి 13 వరకు తమను కిడ్నాప్ చేసిన ఎమ్మెల్యే, ఆయన అనుయాయులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే దగ్గరికి రాత్రి సమయంలో వెళ్లాలని తనను బలవంతం చేశారని, అందుకు నిరాకరించడంతో తన మీద, తన తమ్ముడు మీద తప్పుడు కేసులు నమోదు చేసిన సీఐ బాబురావు, ఎస్ఐ ఆంజనేయులు, ఎస్ఐ రాజశేఖర్ లను తక్షణమే విధుల నుండి సస్పెండ్ చేయాలని, వారిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

హైదర్ గూడ ఎమ్మెల్యే క్వార్టర్స్ 404లో జరిగిన లైంగిక దాడితో పాటు ఎంతో మంది ఆడపిల్లల జీవితాలతో కామ క్రీడలు సాగించిన ఎమ్మెల్యేపై ప్రభుత్వం తక్షణమే విచారణ జరపాలని కోరారు. సీసీటీవీ ఫుటేజ్ ను బయట పెట్టాలని, తెలంగాణ ప్రజలకు ఎమ్మెల్యే చిన్నయ్య నిజ స్వరూపం తెలియజేయాలని అన్నారు. ఎమ్మెల్యే అండతో బెల్లంపల్లి రూరల్ పోలీస్ స్టేషన్‌లోనే తమ కారు టైర్లు గాలి తీసి తమను చంపేందుకు ప్రయత్నించారని, సోషల్ మీడియాలో, వాట్సాప్ కాల్స్ లో తనను యాసిడ్ పోసి చంపుతానని బెదిరించిన ఎమ్మెల్యే అనుచరులు సీపతి రమణ, చిల్లరపు సంతోష్, కుమ్మరి పోచన్నా, కోనాంకి కార్తీక్, భీమా గౌడ్, గోలి శివ, సున్నం రాజుల మీద చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తమ సంస్థ మీద తప్పుడు కేసులు నమోదు చేయడం వల్ల నష్టపోయిన బాధితుల్ని తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఆదుకోవాలని, తమ జీవితాలు రోడ్డుపైకి రావడానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

ప్రజాసంఘాల గొంతు నొక్కుతున్నారు

- రాజ్యాంగ నిబంధనలు దుర్వినియోగం
- అక్రమ అరెస్టులను సీఎం కేసీఆర్ ఆపాలి
- తెలంగాణ నిర్బంధ వ్యతిరేక వేదిక కన్వీనర్ ప్రొ. డా. హరగోపాల్



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఉద్యమకారులపై ఉపా చట్టాలు ప్రయోగించడం, ప్రజా సంఘాల గొంతు నొక్కడం, రాజ్యాంగ నిబంధనలు దుర్వినియోగం చేయడమే పనిగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని తెలంగాణ నిర్బంధ వ్యతిరేక వేదిక కన్వీనర్ ప్రొఫెసర్ డాక్టర్ హరగోపాల్ అన్నారు. హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కోకన్వీనర్ గడ్డం లక్ష్మణ్, రాఘవచారి, కె.రవీందర్, పద్మజాషాతో కలిసి హరగోపాల్ మాట్లాడారు. ఉద్యమకారులు, కవులు, రచయితలు, కళాకారులు, ప్రజాసంఘా ల నాయకులు తెలంగాణ ఉద్యమంలో మమేకమై కలిసి పని చేశారని ముఖ్యమంత్రికి గుర్తు చేశారు. వారి స్వభావం, వారి జీవనశైలి ఎటువంటిదో మీకు తెలియనిది కాదన్నారు. ఉపా చట్టం కింద నమోదైన కేసులు 90 శాతం ఉత్తివేనని తేలినా ఇంతవరకు ఎందుకు దాన్ని ఉపసంహరించడం లేదని ప్రశ్నించారు. అక్రమంగా అరెస్టులు చేసి వారి జీవితాలను చిన్నాభిన్నం చేయొద్దని కోరారు. ఈనెల 26 నుంచి జులై 30 వరకు తెలంగాణలోని అన్ని జిల్లాల్లో, మండల కేంద్రాల్లో సమావేశాలు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఉపా చట్టం కింద కేసులు నమోదైన వారిలో ఆరుగురి పేర్లను తొలగించినట్టే.. మిగతా వారందరిని కూడా తప్పించి వారికి న్యాయం చేయాలన్నారు. ఓ న్యాయవాది భర్త దేవేందర్‌ను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. ఉపా లాంటి చట్టాల ద్వారా ప్రజాసంఘాల గొంతు నొక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

తమిళనాడును ముంచెత్తిన భారీ వర్షాలు

- ఆరు జిల్లాల్లో స్కూళ్లకు సెలవు ప్రకటించిన ప్రభుత్వం
- చెన్నైలోని పలు ప్రాంతాలు జలమయం
- పలు విమానాలు దారి మళ్లింపు.. సర్వీసులకు అంతరాయం

చెన్నై : తమిళనాడును భారీ వర్షాలు ముంచెత్తాయి. చెన్నై, పొరుగు జిల్లాల్లో రాత్రిపూట భారీ వర్షాలు కురుస్తుండటంతో తమిళనాడు ప్రభుత్వం చెన్నై, తిరువళ్లూరు, కాంచీపురం, చెంగల్పట్టు, వెల్లూరు, రాణిపేట.. ఇలా ఆరు జిల్లాల్లోని పాఠశాలలకు సోమవారం సెలవు ప్రకటించింది. సోమవారం ఉదయమూ ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం చెన్నైలో నమోదైంది. ఆదివారం రాత్రి చెన్నై అంతటా విస్తారంగా భారీ వర్షాలు కురిశాయి. మీనంబాక్కం ప్రాంతంలో ఆదివారం ఉదయం 8.30 గంటల నుంచి సోమవారం ఉదయం 5.30 గంటల వరకు 137.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. భారీ వర్షాలకు చెన్నైలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. దోహా, దుబాయ్‌తో సహా దాదాపు 10 విమానాలను బెంగళూరుకు మళ్లించారు. దీంతో ఎయిర్‌పోర్టులో అంతర్జాతీయ విమానాల కార్యకలాపాలు దెబ్బతిన్నాయి. ఇక భారీ వర్షాలతో చెన్నై మహానగరానికి నీటినందించే చెంబరంబాక్కమ్ రిజర్వాయర్ ఇన్‌ఫ్లో గణనీయంగా పెరిగింది. 921 క్యూసెక్కుల నీరు వచ్చి చేరింది. మంగళవారం వరకు ఉరుములతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. కాంచీపురం, చెంగల్‌పట్టు, కడలూరు, తిరుచ్చి, పెరంబలూరు సహా 13 జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది.

మణిపూర్ హింసపై ప్రధాని మౌనం వీడాలి

నవతెలంగాణ -న్యూఢిల్లీ బ్యూరో

మణిపూర్ పరిణామాలపై ప్రధాని మోడీ మౌనం వీడాలని సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి హితవు పలికారు. ఈ అంశంపై స్పందించేందుకు మోడీ సిద్ధంగా ఉండాలని సూచించారు. మణిపూర్‌కు చెందిన పది ప్రతిపక్ష పార్టీల ప్రతినిధి బృందం పాటు ప్రధాని మోడీతో పాటు వివిధ పార్టీల నేతలను కలిసేందుకు ఢిల్లీకి చేరుకుంది. అయితే పది రోజులకుపైగా ఎదురు చూస్తున్నారు. కాని ప్రధాని మోడీ ఇంకా సమయం (అపాయింట్ మెంట్) కేటాయించలేదు. అమెరికా పర్యటనకు వెళ్లే ముందు ఆయన తప్పనిసరిగా ప్రతిపక్ష పార్టీ ప్రతినిధులను కలవాలని, దాదాపు యాభై రోజులుగా అల్లర్లు జరుగుతున్నప్పుడు ముఖ్యమంత్రి ఎన్ బిరాన్ సింగ్‌కు అధికారంలో కొనసాగే నైతిక హక్కు లేదని ఆయా పార్టీల నేతలు విమర్శించారు. బిరాన్ సింగ్‌ను ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు. సోమవారం నాడిక్కడ సీపీఐ(ఎం) కేంద్ర కార్యాలయం (ఏకేజీ భవన్)లో సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, పొలిట్ బ్యూరో సభ్యులు ప్రకాశ్ కరత్, నిలోత్పల్ బసులతో మణిపూర్ ప్రతిపక్ష పార్టీ నేతల బృందం సమావేశం అయింది. అనంతరం సీతారాం ఏచూరి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మణిపూర్‌లో పరిస్థితి అత్యంత క్లిష్టంగా కొనసాగుతోందని, అక్కడ శాంతి పునరుద్ధరణే ప్రధాన ప్రాధాన్యతని అన్నారు. సాధారణ పరిస్థితులను నెలకొల్పాలని పేర్కొన్నారు. ఇది మణిపూర్ సమస్య కాదని, దేశ సమస్య అని, అందుకే దీన్ని వెంటనే పరిష్కరించాలని అన్నారు. దేశ ఐక్యత, సమగ్రతలను కాపాడాలని సూచించారు. మే 3న ప్రారంభమైన ఈ హింసా ఘటనలపై ప్రధాని మోడీ స్పందించలేదని విమర్శించారు. దాదాపు 60,000 మంది శరణార్థి శిబిరాల్లో ఉన్నారన్నారు. మణిపూర్‌లో బీజేపీ డబుల్ ఇంజిన్ ప్రభుత్వం వ్యతిరేక దిశలో పయనిస్తోందని విమర్శించారు. ముఖ్యమంత్రిని తొలగిస్తేనే శాంతి చర్చలు అర్థవంతంగా ప్రారంభమవుతాయని ఏచూరి అన్నారు. పది రోజులుగా ప్రధాని మోడీ మణిపూర్ రాజకీయ నేతలకు సమయం కేటాయించలేదని, 20 రోజుల తరువాత కేంద్ర హోం మంత్రి అమిత్ షా మణిపూర్ లో పర్యటించారని, అయితే ఫలితం శూన్యమని అన్నారు. మణిపూర్ ప్రతినిధి బృందాన్ని ప్రధాని మోడీ కలవకపోవడం దురదృష్టకరమని విమర్శించారు.

వారి అభిప్రాయాలను వినకపోవడం, పరిస్థితి చక్కదిద్దేందుకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై సీపీఐ(ఎం) తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. సీపీఐ(ఎం) నేతలను కలిసిన వారిలో మణిపూర్ మాజీ ముఖ్యమంత్రి ఇబోబీ సింగ్, పీసీసీ అధ్యక్షుడు కైషామ్ మేఘచంద్ర, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి క్షేత్రమయుమ్ శాంత, సీపీఐ కార్యదర్శి ఎల్ తోయిరన్ సింగ్, జేడీయూ అధ్యక్షుడు కెఎస్‌హెచ్ బిరాన్ సింగ్, ఎన్సీపీ అధ్యక్షుడు సోరం ఇకోయామా సింగ్, టీఎంసీ, శివసేన (ఉద్ధవ్ ఠాక్రే), ఆప్, ఫార్వర్డ్ బ్లాక్, ఆర్ఎస్పీ తదితర పార్టీల నేతలు ఉన్నారు. ప్రధానమంత్రి సమావేశానికి సమయం ఇవ్వకపోతే, తన కార్యాలయానికి వినతిపత్రాన్ని పంపుతానని, ఆపై మీడియాను కలుస్తానని ఇబోబీ సింగ్ చెప్పారు.

26 నుంచి రైతుబంధు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని రైతాంగానికి ప్రభుత్వం శుభవార్త అందించింది. వానాకాలం పంట పెట్టుబడి రైతుబంధు నిధులను ఈనెల 26 నుంచి విడుదల చేయాలని ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావు నిర్ణయించారు. రాష్ట్ర రైతాంగానికి ఎప్పటిలాగే నేరుగా వారి వారి బ్యాంక్ ఖాతాల్లో నగదును జమ చేయాలనీ అందుకు చర్యలు తీసుకోవాలంటూ ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును సోమవారం సీఎం ఆదేశించారు. కాగా... పోడు భూములకు పట్టాలు పంపిణీ చేసిన అనంతరం, వాటిని పొందిన రైతులకూ రైతు బంధు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కేసీఆర్ ఆదేశించారు.

కేంద్రంలో అధికారంలో ఉండి చర్యలెందుకు తీసుకోలేదు?

- బండి సంజయ్ కు కోదండరెడ్డి సూటి ప్రశ్న

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్న బీజేపీ నేతలు కేంద్రంలో అధికారంలో ఉండి చర్యలెందుకు తీసుకోలేదని కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షులు ఎం.కోదండరెడ్డి ప్రశ్నించారు. సోమవారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ టికెట్లను కేసీఆర్ నిర్ణయిస్తారంటూ బండి సంజయ్ వ్యాఖ్యానించడం దుర్మార్గమంటూ విమర్శించారు. పంట నష్టపోతే... ఆదుకునే బాధ్యత కేంద్రానికి లేదా..? . భువనగిరిలో రైతులకు బేడీలు వేసినప్పుడు....బీజేపీ ఏం చేసింది ? అక్కడ రైతుల భూములు లాక్కుంటుంటే ఏం చేశారు..? అంటూ ప్రశ్నించారు.



యూనిక్ హర్రర్ సినిమా

అవికా గోర్

మహేష్ భట్ సమర్పణతోపాటు ఆయన స్వీయ రచనలో రూపొందిన హర్రర్ చిత్రం '1920: హర్రర్స్ ఆఫ్ ది హార్ట్'. అవికా గోర్ ప్రధాన పాత్ర పోషించిన ఈ చిత్రానికి కృష్ణ భట్ దర్శకత్వం వహించారు. విక్రమ్ భట్ ప్రొడక్షన్ పై రాకేష్ జునేజా, శ్వేతాంబరీ భట్ డా.రాజ్‌కిషోర్ ఖవ్రే నిర్మించారు. ఈనెల 23న ఈ చిత్రం తెలుగులో విడుదల కానున్న నేపథ్యంలో నాయిక అవికా గోర్ మీడియాతో పలు విశేషాలను షేర్ చేసుకున్నారు. 'మహేష్ భట్, విక్రమ్ భట్ లాంటి లెజెండరీ ఫిల్మ్ మేకర్స్‌తో పని చేయడం అనేది నా కల. ఇదొక యూనిక్ హర్రర్ సినిమా ఇది. నాకు హర్రర్ సినిమాలు చూడటం ఇష్టమే. భయ పడుతూ చూస్తాను (నవ్వుతూ). 'రాజుగారి గది 3' హర్రర్ కామెడీ. కానీ ఈ సినిమా మాత్రం సీరియస్ హర్రర్ ఫిల్మ్. ఇలాంటి హర్రర్ సినిమా చేయడం నాకు ఇదే తొలిసారి. ఈ సినిమా కథ, కాన్సెప్ట్ కొత్తగా ఉంటాయి. ఇందులో కేవలం హర్రర్ కాకుండా ఫ్యామిలీ డ్రామా, ఎమోషన్ కూడా ఉంది. తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకునే అన్ని అంశాలు ఇందులో ఉన్నాయి. ప్రేక్షకులు ఖచ్చితంగా ఎంజాయ్ చేస్తారు. హీరో నాగార్జున నా మొదటి సినిమా నుంచి ఎంతో ప్రోత్సహిస్తున్నారు. ఇటీవల ఆయన నన్ను పాన్ వరల్డ్ స్టార్ అని అన్నారు. ఇది నాకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ప్రస్తుతం 'ఇందు' అనే వెబ్ సిరీస్, అలాగే ఆది సాయికుమార్‌తో 'అమరన్' చేస్తున్నాను' అని అవికాగోర్ చెప్పారు.

నవచిత్రం

కోటి మంది చూశారు



ప్రభాస్ శ్రీరాముడి పాత్రలో నటించిన చిత్రం 'ఆదిపురుష్'. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై నిర్మాత టీజీ విశ్వప్రసాద్ తెలుగులో విడుదల చేశారు. గత శుక్రవారం విడుదలైన ఈ చిత్రం విశేష ప్రేక్షకాదరణతో అద్భుత విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో రామ జయం, రఘురామ జయం పేరుతో సక్సెస్ మీట్ నిర్వహించారు.

ఈ సందర్భంగా మాటల రచయిత భీమ్ శ్రీనివాస్ మాట్లాడుతూ,'తెలుగు ప్రజలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులు ఈ చిత్రాన్ని ఎంతో ఆదరిస్తున్నారు' అని తెలిపారు. మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, 'నైజాంలో దాదాపు 500 స్క్రీన్స్‌కి పైగా సినిమాను రిలీజ్ చేశాం. తొలి రోజు నైజాంలో 13.65 కోట్ల రూపాయలు వసూళ్లు వచ్చాయి. ఇది ఒక స్టార్ హీరోకు రికార్డ్ స్థాయి కలెక్షన్. రెండో రోజు దాదాపు 8 కోట్ల రూపాయలు వచ్చాయి. థియేటర్ల దగ్గర ప్రేక్షకుల స్పందన బాగుంది. కలెక్షన్స్ స్థిరంగా కొనసాగుతున్నాయి' అని తెలిపారు. 'నిన్నటి వరకు ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా కోటి మంది ప్రేక్షకులు చూశారు. అందుకే ఈ సభను రామకోటి ఉత్సవంగా పిలవాలని అనుకున్నాం. ఈ చిత్రంలో భాగమైన ప్రతి ఒక్కరూ అనుకున్నది ఏంటంటే..రామనామాన్ని ప్రతి గడపకు చేర్చాలని. ఆ ప్రయత్నంలో మేము సఫలీకృతం అయ్యాం. ట్రోల్ చేసేవారు కూడా పరోక్షంగా రాముడిని తలుచుకుంటున్నారు. ఎన్ని కాంట్రవర్సీలు వస్తున్నాయో అంతకంటే ఎక్కువ కలెక్షన్స్ వస్తున్నాయి. ఈ మూడు రోజుల్లో వచ్చిన వసూళ్లన్నీ సరికొత్త రికార్డులు సృష్టించాయి.



కాజల్

నవతరం సత్యభామ

కాజల్ అగర్వాల్ లీడ్ రోల్‌లో నటిస్తున్న కొత్త చిత్రానికి 'సత్యభామ' టైటిల్ అనౌన్స్ చేశారు. ఈ చిత్రాన్ని ఆరమ్ ఆర్ట్స్ పతాకంపై బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు. 'మేజర్' చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పకులుగా వ్యవహరిస్తూ, స్క్రీన్ ప్లే అందించారు. అఖిల్ డేగల దర్శకత్వం వహిస్తున్నారు. సోమవారం కాజల్ అగర్వాల్ పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్ర టైటిల్, ఫస్ట్ గ్లింప్స్ విడుదల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నిర్మాత శ్రీనివాసరావు తక్కలపల్లి మాట్లాడుతూ, "సత్యభామ' గ్లింప్స్‌కు ఇప్పటికే మంచి రెస్పాన్స్ వస్తోంది. సినిమా తప్పకుండా మంచి విజయం సాధిస్తుంది' అని తెలిపారు. 'ఫీమేల్ ఒరియెంటెడ్ సబ్జెక్ట్ కాజల్‌కి నచ్చి, సినిమా చేసేందుకు అంగీకరించారు. ఫిల్మ్ స్కూల్‌లో గ్రాడ్యుయేట్ చేసిన అఖిల్‌ను దర్శకుడిగా ఎంచుకున్నాం. తన వర్క్ మాకు అందరికీ బాగా నచ్చింది. ఈ సినిమా ఒక యూనిక్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుందని ఆశిస్తున్నాం' అని శశికిరణ్ తిక్క అన్నారు.దర్శకుడు అఖిల్ డేగల మాట్లాడుతూ, 'ఆరమ్ ఆర్ట్స్ సంస్థలో మొదటి సినిమాకు దర్శకత్వం వహించే అవకాశం నాకు దక్కడం సంతోషంగా ఉంది' అని తెలిపారు. 'పెళ్లైన నాయికలు తమ కెరీర్ కొనసాగించాలి అనేందుకు కాజల్ నిదర్శనం. ఈ చిత్ర గ్లింప్స్ చూశాను. కాజల్ క్యారెక్టరైజేషన్, డైలాగ్స్ ఆకట్టుకున్నాయి' అని దర్శకుడు శేఖర్ కమ్ముల చెప్పారు. 'శేఖర్ కమ్ముల గారి సినిమాల్లో హీరోయిన్స్‌ను ఎంతో పవర్ ఫుల్‌గా చూపిస్తారు. నా పుట్టిన రోజున ఫస్ట్ గ్లింప్స్‌తో మా టీమ్ సర్‌ప్రైజ్ చేయడం సంతోషంగా ఉంది' అని నాయిక కాజల్ అగర్వాల్ అన్నారు.

ఆ ఘనత ఎన్టీఆర్‌దే..

రాజకీయాల్లో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టిన ఘనత ఎన్టీఆర్ సొంతమని, ప్రస్తుతం దేశవ్యాప్తంగా పలు రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలకు బీజం వేసిన ప్రజా నాయకుడిగా ఆయన పేరు చరిత్రలో చిర స్థాయిగా నిలిచిపోతుందని నటుడు రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. ఎన్టీఆర్ శత జయంతిని పురస్కరించుకుని, 'కలయిక ఫౌండేషన్' అంతర్జాతీయ స్థాయిలో ఎన్టీఆర్ క్యారికేచర్, కవితల పోటీలు నిర్వహించింది. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచినవారికి రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా నగదు బహుమతులు ప్రదానం జరిగింది. రెండు విభాగాల్లో ప్రథములుగా నిలిచిన వారికి లక్ష రూపాయల చొప్పున, మిగతా విజేతలకు సుమారు అయిదు లక్షల రూపాయల నగదు బహుమతులు అందించారు. మాజీ ఐ.ఎ.ఎస్. అధికారి, విశ్రాంత హోమ్ సెక్రటరీ కె.పద్మనాభయ్య, ఆదాయపన్ను కమిషనర్ జీవన్ లాల్ లవాడియ, గజల్ శ్రీనివాస్, బృహస్పతి టెక్నాలజీస్ ఎమ్.డి రాజశేఖర్, సిఎస్.బి. ఐ.ఎ.ఎస్ అకాడమి డైరెక్టర్ బాల లత అతిథులుగా పాల్గొని, 'కలయిక ఫౌండేషన్' అధినేత చేరాల నారాయణ నిర్వహిస్తున్న కార్యక్రమాల తీరును అభినందించారు.






నాగశౌర్య, యుక్తి తరేజా

కల కంటూ ఉంటే..

హీరో నాగశౌర్య నటిస్తున్న తాజా సినిమా 'రంగబలి'. ఈ చిత్రం ద్వారా పవన్ బాసంశెట్టి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఎస్ఎల్‌వి సినిమాస్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న చిత్రం విడుదలకు సిద్ధమవుతోంది.

యుక్తి తరేజా కథానాయికగా నటిస్తోంది. ఇటీవలే విడుదలైన ఈ సినిమా టీజర్‌కు భారీ స్పందన వచ్చింది. మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా మేకర్స్ సోమవారం 'లవ్ స్టోరీ' ఫేమ్ పవన్ సిహెచ్ స్కోర్ చేసిన సెకండ్ సింగిల్ 'కల కంటూ ఉంటే' పాటని విడుదల చేశారు. మొదటి పాట మాస్ నంబర్ అయితే, రెండవది మంత్రముగ్ధులను చేసే మెలోడీ. శౌర్య, యుక్తి మధ్య ఉన్న అందమైన బంధాన్ని ఈ పాట అద్భుతంగా చూపిస్తుంది. సార్థక్ కళ్యాణి, వైష్ వోకల్స్ అద్భుతంగా ఉన్నాయి. కృష్ణకాంత్ సాహిత్యం ఆకట్టుకుంటుంది. నాగ శౌర్య, యుక్తి కెమిస్ట్రీ, విజువల్స్ అలరిస్తున్నాయి అని చిత్ర బృందం తెలిపింది. ఈ చిత్రాన్ని జూలై 7న విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

సెన్సార్ తీరు మారాలి



శంకర్ నాయుడు

భారతదేశ సార్వభౌమత్వానికి భంగం కలిగించేందుకు విఫల యత్నాలు చేస్తూ, అనునిత్యం హేయమైన కవ్వింపు చర్యలకు పాల్పడుతున్న చైనా దురహంకారానికి వ్యతిరేకంగా తెరకెక్కిన చిత్రం 'భారతీయన్స్'. ఈ చిత్రానికి సెన్సార్ పరంగా కలుగుతున్న అసౌకర్యం పట్ల చిత్ర నిర్మాత డా.శంకర్ నాయుడు అడుసుమిల్లి విస్మయం వ్యక్తం చేశారు. మాతృదేశంపై తనకు గల అవ్యాజ్యమైన అభిమానం, మమకారంతో, లాభాపేక్ష లేకుండా ఎన్నో వ్యయ ప్రయాసలతో నిర్మించిన బహు భాషా చిత్రానికి సెన్సార్ సర్టిఫికెట్ జారీ చేయడంలో జరుగుతున్న జాప్యాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. మాజీ ఉప రాష్ట్రపతి ఎమ్.వెంకయ్య నాయుడు, 'కశ్మీర్ ఫైల్స్' దర్శకుడు వివేక్ అగ్నిహోత్రి వంటి ప్రముఖులతోపాటు మాజీ సైనికాధికారుల ప్రశంసలు పొందిన ఈ చిత్రంలోని చైనా పేరును, గల్వాన్ వ్యాలీ పేరును తొలగించాలని సెన్సార్ బోర్డ్ చేసిన సూచనతో తాను విభేదిస్తున్నానని, ఈ విషయంలో తాను ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడబోనని శంకర్ నాయుడు అన్నారు. ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులను కచ్చితంగా అలరిస్తుందని ఆయన తెలిపారు.

నీరోజ్ పుచ్చా, సోనమ్ టెండప్, సుభా రంజన్, హీరోలుగా, సమైరా సందు, రాజేశ్వరి చక్రవర్తి, పెడెన్ నాంగ్యాల్ హీరోయిన్లుగా నటించిన చిత్రమిది.భారత్ అమెరికన్ క్రియేషన్స్ పతాకంపై ప్రవాస భారతీయుడు డాక్టర్ శంకర్ నాయుడు అడుసుమిల్లి భారీ బడ్జెట్‌తో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. రచయిత దీన్ రాజ్ ('ప్రేమించుకుందాం రా, కలిసుందాం రా' ఫేమ్) ఈ దేశభక్తి చిత్రంతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. త్వరలో విడుదలకు సిద్ధమవుతున్న ఈ సినిమాకు ఫైట్స్: జూడో రాము, ఎడిటర్: శివ సర్వాణి, సినిమాటోగ్రఫీ: జయపాల్ రెడ్డి నిమ్మల, మ్యూజిక్:సత్య కశ్యప్, కపిల్ కుమార్.

వైభవంగా ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు



ఎన్.టి.ఆర్ శత జయంతి వేడుకల్లో భాగంగా కలయిక ఫౌండేషన్ చైర్మన్ చేరాల నారాయణ, ఎన్.టి.ఆర్ ఇంటర్నేషనల్ క్యారికేచర్, పోయెట్రీ అవార్డులు, సేవ పురస్కారాల ప్రదానోత్సవం హైదరాబాద్ లోని జింఖానా క్లబ్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కేంద్ర హోం మంత్రిత్వ శాఖ మాజీ కార్యదర్శి కె.పద్మనాభయ్య, రాజేంద్ర ప్రసాద్, నిర్మాత అట్లూరి నారాయణరావు, భగీరథ, ఇన్ కంటాక్స్ కమీషనర్ జీవన్ లాల్ తదితరులు పాల్గొన్నారు గజల్ శ్రీనివాస్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఎన్.టి.ఆర్ సెంటినరీ సెలెబ్రేషన్స్ కమిటీ కన్వీనర్ అట్లూరి నారాయణ రావు, భగీరథ అతిథులకు తమ కమిటీ ప్రచురించిన 'శకపురుషుడు', 'ఎన్.టి.ఆర్ శాసన సభ ప్రసంగాలు', 'ఎన్.టి.ఆర్ .చారిత్రిక ప్రసంగాలు' పుస్తకాలను బహూకరించారు ఈ సందర్భంగా కె.పద్మనాభయ్య మాట్లాడుతూ, 'ఎన్టీఆర్ తెర మీద పోషించిన శ్రీరాముడు, శ్రీకృష్ణుడు, వెంకటేశ్వర స్వామి, శివుడు, మహా విష్ణువు పాత్రలతో ప్రజలకు ఆరాధ్య దైవం అయ్యారు. నేను కూడా ఆయన్ని అదే దృష్టితో చూస్తాను' అని తెలిపారు. నిర్మాత అట్లూరి నారాయణ రావు మాట్లాడుతూ, 'రాజకీయాల్లో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టిన ఘనత ఎన్టీఆర్ సొంతం. ఇప్పుడు దేశవ్యాప్తంగా పలు రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలకు బీజం వేసిన ప్రజా నాయకుడిగా ఆయన పేరు చరిత్రలో చిర స్థాయిగా నిలిచిపోతుంది' అని అన్నారు.

ఆటలు

సాత్విక్ జోడీ వరల్డ్ నం.3

కెరీర్ అత్యుత్తమ ర్యాంక్ ముంగిట భారత జోడీ



హైదరాబాద్ : భారత బ్యాడ్మింటన్ డబుల్స్ స్టార్స్ సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టి జోడీ కెరీర్ అత్యుత్తమ ర్యాంక్ సాధించనున్నారు. ఆదివారం జకర్తాలో జరిగిన మెన్స్ డబుల్స్ ఫైనల్లో వరల్డ్ చాంపియన్స్‌ను చిత్తు చేసిన సాత్విక్, చిరాగ్ ఇండోనేషియా ఓపెన్ సూపర్ సిరీస్ చాంపియన్స్‌గా అవతరించిన సంగతి తెలిసిందే. కెరీర్ తొలి సూపర్ 1000 టైటిల్ సొంతం చేసుకున్న సాత్విక్, చిరాగ్.. అదే ఊపులో కెరీర్ అత్యుత్తమ ర్యాంక్ నం.3కి చేరుకోనున్నారు. గత వారం ర్యాంకుల్లో ఆరో స్థానంలో నిలిచిన మనోళ్లు.. తాజా విజయంతో వరల్డ్ నం.3 జోడీ కానున్నారు. డబుల్స్‌లో అత్యుత్తమ ర్యాంక్ సాధించిన భారత జోడీగా సాత్విక్, చిరాగ్ మరో రికార్డు సాధించనున్నారు. మంగళవారం ప్రపంచ బ్యాడ్మింటన్ అధికారికంగా ర్యాంకింగ్స్ విడుదల చేయనుంది!.

ధనాధన్ ద్వయం : గత ఏడాదిన్నరగా సాత్విక్, చిరాగ్ జోడీ అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తుంది. వరుసగా సూపర్ విజయాలు సాధిస్తుంది. 2022 చారిత్రక థామస్ కప్ పసిడి సాధించిన సాత్విక్, చిరాగ్.. అదే ఏడాది కామన్‌వెల్త్ క్రీడల్లో మెన్స్ డబుల్స్ చాంపియన్స్‌గా నిలిచారు. టోక్యోలో జరిగిన ప్రపంచ చాంపియన్‌షిప్స్‌లో కాంస్య పతకం అందుకున్నారు. ఫ్రెంచ్ ఓపెన్ విజయంతో సూపర్ 750 టైటిల్‌ను ఖాతాలో వేసుకున్నారు. 2023 సైతం సాత్విక్, చిరాగ్‌ల విజయాలకు నెలవైంది. మార్చిలో స్విస్ ఓపెన్ నెగ్గిన సాత్విక్, చిరాగ్.. ఆసియా చాంపియన్‌షిప్స్‌లో పసిడి సాధించిన భారత తొలి డబుల్స్ జోడీగా చరిత్ర సృష్టించారు. కానీ జూన్ తర్వాత మనోళ్లు కాస్త తడబడ్డారు. తక్కువ ర్యాంక్ షట్లర్లతో మూడు గేముల మ్యాచుల్లో పరాజయాలు చవిచూశారు. థాయ్‌లాండ్ ఓపెన్‌లో వరల్డ్ నం.13 జోడీ ముందు తలొంచారు. సింగపూర్ ఓపెన్‌లో తొలి రౌండ్లోనే అనూహ్య పరాజయం పాలయ్యారు. సాత్విక్, చిరాగ్ జోడీకి పతక దాహం తగ్గిందనే విమర్శ వినపడగానే.. ఇండోనేషియా ఓపెన్‌లో చారిత్రక విజయంతో దూసుకొచ్చారు. ' పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత దిశగా ఈ విజయం చాలా పెద్దది. టాప్ షట్లర్లు అందరూ పోటీపడిన సూపర్ సిరీస్‌లో మనోళ్లు విజేతలుగా నిలిచారు. ఇండోనేషియా ఓపెన్ టైటిల్ కొట్టడమే చూడవద్దు.. సాత్విక్, చిరాగ్ ఆ టైటిల్ సాధించిన తీరు అద్వితీయం. సాత్విక్, చిరాగ్‌లు పొరపాటుకు తావులేని ఆట ఆడారు' అని జాతీయ కోచ్ పుల్లెల గోపీచంద్ అన్నారు.

భవాని దేవికి కాంస్యం

ఆసియా ఫెన్సింగ్ చాంపియన్‌షిప్స్



న్యూఢిల్లీ : భారత ఫెన్సింగ్‌లో సరికొత్త చరిత్ర. భారత ఫెన్సింగ్ ముఖచిత్రం సి.ఏ భవాని దేవి చరిత్ర సృష్టించింది. ఆసియా ఫెన్సింగ్ చాంపియన్‌షిప్స్‌లో పతకం సాధించిన భారత తొలి ఫెన్సర్‌గా రికార్డు సాధించింది. వరల్డ్ నం.1, ప్రపంచ చాంపియన్ మిసాకి ఎమురా (జపాన్)పై క్వార్టర్‌ఫైనల్లో 15-10తో చారిత్రక విజయం సాధించిన చేసిన భవాని దేవి.. భారత ఫెన్సింగ్ చరిత్రలో అతిపెద్ద విజయాన్ని నమోదు చేసింది. కెరీర్‌లో అగ్రశ్రేణి ఫెన్సర్లపై విజయం సాధించటమే లక్ష్యంగా పెట్టుకున్న భవాని దేవి.. జపాన్ సూపర్‌స్టార్ మిసాకి ఎమురాకు షాకిస్తూ ఆసియా ఫెన్సింగ్ చాంపియన్‌షిప్ కాంస్య పతకం సొంతం చేసుకుంది. క్వార్టర్‌ఫైనల్లో ఎమురాపై మెరిసిన భవాని దేవి.. సెమీఫైనల్లో ఉజ్బెకిస్థాన్ ఫెన్సర్ జేనాబ్ చేతిలో 14-15తో పరాజయం పాలైంది. 14-14తో సమవుజ్జీలుగా నిలిచిన తరుణంలో 'ఎర్లీ స్టార్ట్' కారణంగా భవానికి దేవికి రిఫరీ రెడ్ కార్డ్ చూపించాడు. భవాని దేవి వీడియో రిఫరల్ కోరినా.. రిఫరీ తిరస్కరించాడు. ఉత్కంఠగా సాగిన సెమీస్‌లో ఓడిన భవాని దేవి కాంస్య పతకం దక్కించుకుంది. 'ఇది నాకు గొప్ప సందర్భం. ఆసియా చాంపియన్‌షిప్స్ పతకం సాధించిన తొలి ఫెన్సర్‌గా నిలిచినందుకు గర్వంగా ఉంది. క్వార్టర్స్‌లో మిసాకి ఎమురాపై విజయం సాధించటం మరచిపోలేనిది. ఎమురాకు గత మూడు మ్యాచుల్లో తలొంచాను. గత ఆసియా చాంపియన్‌షిప్స్ ప్రీ క్వార్టర్స్‌లో వెనక్కి తగ్గాను. ఇప్పుడు ఆమె కోసం ప్రత్యేక ప్రణాళికతో సిద్ధమయ్యాను. ఆ దిశగా విజయం సాధించాను' అని సి.ఏ భవాని దేవి తెలిపింది. ఆసియా చాంపియన్‌షిప్స్‌లో చారిత్రక పతకం సాధించిన భవాని దేవికి భారత ఫెన్సింగ్ సంఘం ప్రధాన కార్యదర్శి రాజీవ్ మెహతా అభినందనలు తెలిపారు. జులై 22-30న ఇటలీలోని మిలాన్‌లో జరుగనున్న ప్రపంచ ఫెన్సింగ్ చాంపియన్‌షిప్స్ కోసం భవాని దేవి సన్నద్ధం కానుంది.

ప్రణయ్ మెరిసేనా?

- బరిలో కశ్యప్, జార్జ్
- నేటి నుంచి తైపీ ఓపెన్



తైపీ (చైనీస్ తైపీ) : భారత స్టార్ షట్లర్ హెచ్.ఎస్ ప్రణయ్ సూపర్ ఫామ్ కొనసాగించాలని చూస్తున్నాడు. ఇటీవల మలేషియా ఓపెన్ విజేతగా అవతరించిన ప్రణయ్.. తాజాగా ఇండోనేషియా ఓపెన్‌లో సెమీఫైనల్స్‌కు చేరాడు. వరల్డ్ నం.9 ప్రణయ్ తైపీ ఓపెన్‌లో మూడో సీడ్‌గా బరిలోకి దిగుతున్నాడు. టాప్ సీడ్ షట్లర్ కొడాయ్ పోటీ నుంచి తప్పుకోవటంతో హెచ్.ఎస్ ప్రణయ్ టైటిల్ వేట మరింత సులభతరం కానుంది. బిడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ సూపర్ 300 టోర్నీ తైపీ ఓపెన్ నేటి నుంచి ఆరంభం. పురుషుల సింగిల్స్‌లో హెచ్.ఎస్ ప్రణయ్‌కి సులువైన డ్రా లభించింది. తొలి రౌండ్లో క్వాలిఫయర్‌తో తలపడనున్న ప్రణయ్.. ప్రీ క్వార్టర్స్‌లో ఇండోనేషియా, చైనీస్ తైపీ షట్లర్లలో ఒకరితో ఢీకొట్టనున్నాడు. సెమీఫైనల్స్ వరకు ప్రణయ్‌కు పెద్దగా పోటీ లేదు. ప్రణయ్ అంచనాల మేరకు రాణిస్తే రెండో సీడ్ చో థిన్ చెన్‌తో టైటిల్ పోరులో తలపడటం లాంఛనమే!. ఇక మెన్స్ సింగిల్స్‌లో వెటరన్ షట్లర్ పారుపల్లి కశ్యప్ సైతం బరిలోకి దిగుతున్నాడు. శంకర్ ముతుస్వామి, లువాంగ్, కిరణ్ జార్జ్, సతీశ్ కుమార్, మిథున్ మంజునాథ్‌లు రేసులో నిలిచారు. మహిళల సింగిల్స్‌లో ఆకర్షి కశ్యప్, గద్దె శివాని రుత్విక, తాన్య హేమంత్‌లు అదృష్టం పరీక్షించుకోనున్నారు. మెన్స్ డబుల్స్‌లో కృష్ణప్రసాద్, విష్ణువర్ధన్ జోడీ.. మహిళల డబుల్స్‌లో రుతుపర్ణ, స్వేతపర్ణ ద్వయం పోటీపడుతున్నారు.

వాళ్లకు విశ్రాంతి ఇవ్వండి!

సెలక్టర్లకు గవాస్కర్ సూచన

ముంబయి : ఐసీసీ 2023 వన్డే వరల్డ్‌కప్ నేపథ్యంలో బీసీసీఐ సీనియర్ సెలక్షన్ కమిటీకి క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ ఓ సూచన చేశారు. 'భారత క్రికెటర్లు గత కొన్ని నెలలుగా విరామం లేని క్రికెట్ ఆడుతున్నారు. వెస్టిండీస్ పర్యటన నుంచి విశ్రాంతి లభిస్తే విలువైన నెలన్నర రోజుల విరామం దొరుకుతుంది. వరల్డ్‌కప్ వేట దిశగా కొత్త సీజన్‌ను తాజాగా ఆరంభించేందుకు అవకాశం ఉంటుంది. ప్రపంచకప్ ప్రణాళికల్లో ఉన్న కీలక ఆటగాళ్లకు కనీసం వెస్టిండీస్‌తో టెస్టు సిరీస్ నుంచి విశ్రాంతి కల్పించాలని' గవాస్కర్ అన్నారు.

గోరంత ఇస్తూ... కొండంత దోచేస్తూ..

అన్నదాతలపై మోడీ ప్రభుత్వ కపట ప్రేమ

- ఎంఎస్‌పీలపై ఇచ్చిన హామీ ఏమైంది?
- స్వామినాథన్ నివేదిక బుట్టదాఖలు
- పరోక్షంగా బడా వ్యాపారులకే ప్రయోజనం



అన్నదాతలకు తామేదో గొప్ప మేలు చేస్తున్నామంటూ ప్రగల్భాలు పలుకుతున్న మోడీ ప్రభుత్వం ఇటీవల వారి కోసం రెండు ప్రకటనలు చేసింది. ఒకటి ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధరల (ఎంఎస్‌పీ) ప్రకటన. రెండోది పీఎం కిసాన్ పథకం కింద 11 కోట్ల మంది రైతులకు రూ.2.42 లక్షల కోట్లు ఖాతాలలో జమ చేశామన్న ప్రకటన. మామూలుగా చూస్తే ఈ రెండు ప్రకటనలు రైతన్నల ఆదాయాన్ని పెంచేందుకు ఉద్దేశించినవిగా కన్పిస్తాయి. లోతుగా పరిశీలిస్తే మాత్రం ఇవి రైతులకు ఒక చేత్తో ఎంతో కొంత విదిలిస్తూ మరో చేత్తో పెద్ద మొత్తంలో లాగేసుకుంటున్నారన్న వాస్తవాన్ని, వారిపై చూపుతున్న కపట ప్రేమను బయటపెడతాయి.

న్యూఢిల్లీ : మోడీ ప్రభుత్వం నిర్ధారించిన కనీస మద్దతు ధరలు(ఎంఎస్పీ) 2014లో హామీ ఇచ్చిన దాని కంటే చాలా తక్కువగా ఉన్నాయి. ఎంఎస్‌పీలను తక్కువగా ఇవ్వడమంటే రైతులకు కోట్లాది రూపాయల ఆర్థిక ప్రయోజనాన్ని నిరాకరించడం అన్న మాట. అదే సమయంలో పీఎం కిసాన్ పథకం పేరిట ప్రభుత్వం రైతులకు కేవలం ఆరు వేల రూపాయలు మాత్రమే విదిలిస్తోంది. సంవత్సరాల తరబడి రైతులు చవిచూస్తున్న పంట నష్టాన్ని ఈ చిన్న మొత్తం ఏ మాత్రం పూడ్చలేకపోతోంది. 2015-16 నుండి 2022-23 మధ్యకాలంలో రైతులు ధాన్యానికి సరైన కనీస మద్దతు ధర లభించక మొత్తంగా రూ.2,95,887 కోట్లు నష్టపోయారు. సుమారు మూడు లక్షల కోట్లు కోల్పోయారన్న మాట. ఇవి కేవలం రెండు పంటలకు సంబంధించిన వివరాలు మాత్రమే. మరో 12 వ్యవసాయ ఉత్పత్తులను కూడా కలుపుకుంటే అన్నదాతలకు ఆర్థికంగా కలిగిన నష్టం మరింత అధికంగానే ఉంటుంది. పీఎం కిసాన్ పథకం కింద ఇచ్చిన మొత్తంతో పోలిస్తే ఈ నష్టం చాలా చాలా ఎక్కువ.

ఎంత నష్టపోతున్నారు?

ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ నేతృత్వంలోని జాతీయ రైతు కమిషన్ చేసిన సిఫార్సులు అమలు చేస్తామని 2014లో మోడీ ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఉత్పత్తి వ్యయం కంటే ఎంఎస్‌పీ యాభై శాతం అధికంగా ఉండాలని కమిషన్ సిఫార్సు చేసింది. ఉత్పత్తి వ్యయానికి సంబంధించి మోడీ ప్రభుత్వం వేస్తున్న లెక్కలలో మూలధనపు పెట్టుబడి, అద్దెలు వంటి అనేక ముఖ్యమైన అంశాలను చేర్చలేదు. 2022-23లో బియ్యం, గోధుమల సేకరణకు సంబంధించి ప్రభుత్వం ఎంఎస్‌పీలను ప్రకటించింది. బియ్యం ధర క్వింటాలుకు (110 కిలోలు) రూ.2,040గా నిర్ణయించారు. ఈ ధరకు ప్రభుత్వం 534 లక్షల టన్నుల బియ్యాన్ని సేకరించింది. అంటే రైతులకు అందింది రూ.1.09 లక్షల కోట్లు. స్వామినాథన్ కమిషన్ నివేదిక ప్రకారమైతే క్వింటాలుకు ఎంఎస్‌పీగా రూ.2,708లను నిర్ణయించాలి. ఇదే ధరకు ప్రభుత్వం 534 లక్షల టన్నుల బియ్యాన్ని కొని ఉంటే రైతులకు 1.5 లక్షల కోట్ల రూపాయలు అందేవి. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయకపోవడంతో ధాన్యం రైతులు నష్టపోయింది రూ.41 కోట్లు. ఇది కేవలం 2022-23 సంవత్సరానికి సంబంధించిన సమాచారం మాత్రమే. 2015-16 నుండి 2022-23 వరకూ ప్రతి ఏటా ఇలాగే జరిగిందని అనుకుంటే ధాన్యం రైతులు నష్టపోయిన మొత్తం అక్షరాలా రూ.2.37 లక్షల కోట్లు. గోధుమ రైతులు కూడా ఎంఎస్‌పీ తక్కువ ఇవ్వడం వల్ల 2015-16 నుండి 2023-24 మధ్యకాలంలో రూ.58,460 కోట్లు నష్టపోయారు.

బహిరంగ మార్కెట్‌లో మరింత నష్టం

కనీస మద్దతు ధరలు తక్కువగా ఉండడంతో ప్రభుత్వానికి అమ్మడం ఇష్టంలేని రైతులు బహిరంగ మార్కెట్‌లో తమ ఉత్పత్తులను విక్రయిస్తున్నారు. ఇలాంటి రైతులు ఎంత నష్టపోతున్నారో అంచనా వేయడం కష్టంగా ఉంటోంది. వాస్తవానికి ప్రభుత్వం సేకరించే వ్యవసాయ ఉత్పత్తుల పరిమాణం చాలా తక్కువ. 2022-23లో 1,355.4 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఉత్పత్తి అయితే అందులో ప్రభుత్వం కొనుగోలు చేసింది కేవలం 534 లక్షల మెట్రిక్ టన్నులే. మొత్తం ఉత్పత్తిలో ఇది 40% మాత్రమే. మిగిలిన నిల్వలలో రైతులు కొంతమేర సొంత అవసరాల కోసం తమ వద్దే ఉంచుకొని మిగిలినది బహిరంగ మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. కానీ బహిరంగ మార్కెట్‌లో ఎంఎస్‌పీ కంటే తక్కువకే రైతులు తమ ఉత్పత్తులను అమ్ముకోవాల్సి వస్తోంది.

ప్రభుత్వానికే లాభం

ఎంఎస్‌పీని తక్కువగా నిర్ణయించడం వల్ల ప్రభుత్వం లాభపడుతోంది. తన ఆర్థిక వనరులను ఆదా చేసుకుంటోంది. పరోక్షంగా మాత్రం బడా వ్యాపారులకు ప్రయోజనం కలిగిస్తోంది. అదే సమయంలో రైతుల కోసమంటూ పథకాలు ప్రవేశపెట్టి ఎన్నికల ప్రయోజనాలు పొందుతోంది. రైతులకు ప్రభుత్వం నుండి, అలాగే బడా వ్యాపారుల నుండి మెరుగైన ధర లభించేలా చూడాల్సిన బాధ్యత నుండి తప్పుకుంటూ వారిని ఆర్థిక నష్టాల సుడిగుండంలోకి నెడుతోంది.

వ్యాపారుల దోపిడీ



డబ్బులు వెంటనే కావాల్సిన రైతులు విధిలేని పరిస్థితులలో బహిరంగ మార్కెట్‌లో వ్యాపారులకు ఉత్పత్తులను అమ్ముకుంటున్నారు. దీంతో వారికి అధిక ధరల కోసం బేరమాడే శక్తి ఉండడం లేదు. వీరి అవసరాన్ని ఆసరాగా చేసుకొని వ్యాపారులు తక్కువ ధరకే కొనుగోళ్లు చేస్తూ అన్నదాతలను దోచుకుంటున్నారు. ప్రభుత్వం ఎంఎస్‌పీని పెంచితే ఆ మేరకు రైతులకు బహిరంగ మార్కెట్‌లో సైతం ఎంతో కొంత ఎక్కువ ధర లభించే అవకాశం ఉంటుంది. పైగా బహిరంగ మార్కెట్‌లో ధరలు ఒకేలా ఉండవు. ప్రాంతాలను బట్టి వేర్వేరుగా ఉంటాయి. ఎంఎస్‌పీ తక్కువగా ఉంటే మాత్రం ధరలు ఎక్కడైనా తక్కువగానే ఉంటాయన్నది వాస్తవం.

Printed and Published by Nandayla Narsimha Reddy on behalf of Navatelangana Printers Private Limited, Printed at Navatelangana Printers Private Limited Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Telangana State, Published at Navatelangana Printers Private Limited, Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60886